ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
హైదరాబాద్ fb.com/vaartha
Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
25-7-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 176 పేజీలు: 10+4 వెల: 6.50

ఎమ్మెస్పీని చట్టబద్ధం చేయాలి: రైతుల డిమాండ్

కమలాహ్యారిస్‌కు పెరుగుతున్న మద్దతు

5లో

# నేడే బడ్జెట్



## రూ.2.96 లక్షల కోట్లతో పూర్తి స్థాయి పద్దు

## ప్రతిపాదనల ఆమోదానికి నేడు కేబినెట్ భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జులై24:** తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ ప్రతిపాదనలను అసెంబ్లీలో ప్రవేశపెట్టేందుకు సర్వం సిద్ధమైంది. గురువారం మధ్యాహ్నం సరిగ్గా 12 గంటలకు అసెంబ్లీ సభలో ప్రవేశపెట్టేందుకు ముహూర్తం కూడా ఫిక్స్ అయింది. ఆర్థిక శాఖ మంత్రి,డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. బడ్జెట్ ప్రతిపాదనలపై చర్చించి అసెంబ్లీలో ప్రవేశపెట్టేందుకు అనుమతి ఇవ్వడం కోసం రాష్ట్ర మంత్రివర్గం గురువారం ఉదయం 9 గంటలకు అసెంబ్లీలోని కమిటీ హాల్1లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరగనుంది. కేబినెట్ సమావేశం ముగిసిన తర్వాత అసెంబ్లీలో భట్టి విక్రమార్క అసెంబ్లీలో పూర్తి స్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెడతారు. సిఎం రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2024-25) బడ్జెట్ ప్రతిపాదనల కోసం తాజాగా ఆర్థిక శాఖ అంచనాలను వేసినట్లు సమాచారం. ఆదాయ,వ్యయాలపై భారీ అంచనాలతో కాకుండా, ఎంత మేరకు ఆదాయం వస్తుందనేది పక్కాగా లెక్కలు వేసి అంత మేరకే కేటాయింపులతో రూపొందించాలని సిఎం రేవంత్ నిర్దేశించారు. రాష్ట్రం ఏర్పడిన

>>7

## నేడు అసెంబ్లీకి మాజీ సిఎం కెసిఆర్

2లో

కక్షతోనే తెలంగాణకు బడ్జెట్‌లో అన్యాయం

27న నీతి ఆయోగ్‌ను బహిష్కరిస్తున్నాం

అసెంబ్లీలో సిఎం రేవంత్ ఆగ్రహం

కేంద్ర బడ్జెట్‌కు సవరణలు చేయాలని డిమాండ్

తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదించిన అసెంబ్లీ

బిఆర్ఎస్ ఆమోదం, బిజెపి వాకౌట్

# కెసిఆర్ వస్తే.. ఢిల్లీలో దీక్ష చేస్తా



## నిధులు తెచ్చుడో, సచ్చుడో తేల్చుకుందాం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జులై24:** తెలంగాణ అభివృద్ధి జరగాలని ఏపీ విభజన చట్టంలో పొందుపరచిన అంశాన్ని కేంద్ర ప్రభుత్వం తుంగలో తొక్కిందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం తెలంగాణపై వివక్ష చూపించిందనీ, రాజ్యాంగం ప్రకారం దేశంలోని అన్ని రాష్ట్రాలు ఒకటే అన్న ఫెడరల్ స్ఫూర్తిని దెబ్బతీసిందని ఆరోపించారు. తెలంగాణ ఏర్పడినప్పటి నుంచి ప్రధాని మోదీ నిధుల కేటాయింపు విషయంలో పక్షపాత ధోరణితో వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. తెలంగాణపై కేంద్రం వివక్ష వైఖరికి తొలి నిరసనగా ఈనెల 27న ప్రధాని మోదీ నేతృత్వంలో జరుగనున్న నీతి ఆయోగ్ సమావేశాన్ని బహిష్కరిస్తున్నట్లు ప్రకటించారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం అంశంపై సీఎం రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన తీర్మానాన్ని శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించింది. బుధవారం శాసనసభ స్పీకర్ ప్రసాద్ కుమార్ అనుమతితో సీఎం రేవంత్ తీర్మానాన్ని ప్రవేశపెట్టగా సభ్యులంతా ఏకగ్రీవంగా ఆమోదించారు.సభలో తీర్మానాన్ని ప్రవేశపెట్టిన సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూన్నారు. తెలంగాణకు అన్యాయం జరుగకుండా చట్టం చేశారనీ, పదేళ్ల ఆ చట్టాలను కేంద్రం అమలు చేయలేదన్నారు. అయినప్పటికీ గత ప్రభుత్వం కేంద్రాన్ని నిలదీయలేదనీ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మరుక్షణమే ఢిల్లీ వెళ్లామన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ప్రధాని మోదీని మూడు సార్లు కలిశానని, 18 సార్లు కేంద్ర మంత్రులను కలిసి రాష్ట్రానికి రావాల్సిన నిధులను విడుదల చేయాలని విజ్ఞప్తి చేశామని తెలిపారు. ప్రధాని మోడీని పెద్దన్న పాత్ర పోషించాలని

>>2

పేరు చెప్పకపోతే వివక్ష చూపినట్లా?

ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్



**న్యూఢిల్లీ,జులై 24:** విపక్ష పార్టీలు పాలించే రాష్ట్రాలపై కేంద్రం వివక్షచూపించిందన్న ఇండియా కూటమి తీవ్ర విమర్శలపైఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పందించారు. ఎన్డీయే ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా పార్లమెంటు లోపలా వెలుపల కూడా ఇండియా కూటమి వ్యక్తంచేసిననిరసనలపై ఆమె స్పందిస్తూ బడ్జెట్‌ప్రసంగంలోనే అన్ని రాష్ట్రాలపేర్లను చెప్పలేమన్నారు. కేంద్రం ప్రవేశపెట్టే ప్రతి బడ్జెట్‌లో దేశంలోనిఅన్ని రాష్ట్రాల పేర్లనుప్రస్తావించే అవకాశం రాదని, మహారాష్ట్రలోని వందవన్‌లో పోర్టు ఏర్పాటుచేయాలని కేబినెట్ నిర్ణయించిందని కానీ నిన్నటి బడ్జెట్‌లో మహారాష్ట్ర పేరు చెప్పలేదని, అలాగని తమను విస్మరించారని ఆరాష్ట్రం భావిస్తోందా అని ప్రశ్నించారు. బడ్జెట్ ప్రసంగంలో ఒకరాష్ట్రం పేరు ప్రస్తావించనంతమాత్రాన కేంద్రం నుంచి వారికి నిధులు వెళ్లవన్నది

>>2



బుధవారం కఠ్మాండు విమానాశ్రయంలో కుప్పకూలిన విమానం

# కూలిన విమానం

టేకాఫ్ అవుతుండగా ప్రమాదం

## 18 మంది దుర్మరణం..

పైలట్‌కు తీవ్రగాయాలు

నేపాల్ ఎయిర్ పోర్టులో ఘటన

**కఠ్మాండు, జులై24:** నేపాల్‌లో ఓ విమానం టేకాఫ్ అవుతున్న సమయంలో నేపాల్‌లో ఘోర విమాన ప్రమాదం జరిగింది.శౌర్య ఎయిర్‌లైన్స్‌కుచెందిన విమానం టేకాఫ్ అవుతున్న సమయంలో ప్రమాద వశాత్తు కూలిపోయింది. రాజధాని నగరం కాట్మాండులోని త్రిభువన్ అంతర్జాతీయ విమానాశ్రయంలో బుధవారం ఈ దుర్ఘటన చోటు చేసుకుంది.

>>2

# విపక్షాలు పలకవా!

**హైదరాబాద్, జులై 24, ప్రభాతవార్త :** కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయంపై అసెంబ్లీలో జరిగిన చర్చలో ప్రతిపక్ష సభ్యుల నుంచి ఆశించిన స్థాయిలో మద్దతు లభించకపోవడం దురదృష్టకరమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం రాజకీయాలను పక్కనబెట్టి అందరం కలసి కేంద్రంపై పోరాటం చేద్దామని సూచించారు. బుధవారం అసెంబ్లీలో భట్టి మాట్లాడుతూ రాష్ట్రానికి అన్యాయం జరిగినందుకే తమకు బాధగా ఉందని చెప్పారు. కేంద్ర బడ్జెట్‌లో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వమని అడిగామనీ, విభజన చట్టం ప్రకారం ఐటీఐఆర్ మంజూరు, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, నవోదయ స్కూళ్ల ఏర్పాటుకు నిధులు మంజూరు, మూసీ అభివృద్ధికి నిధులు వంటి అంశాలపై సీఎం రేవంత్ రెడ్డి, తాను స్వయంగా వెళ్లి ప్రధాన మంత్రి మోదీతో పాటు ఇతర కేంద్ర మంత్రులను కలిసి విజ్ఞప్తి చేసినప్పటికీ స్పందించకపోవడం బాధ కలిగించిందన్నారు. కేంద్ర బడ్జెట్‌లో పక్క రాష్ట్రమైన ఏపీకి భారీగా నిధులు కేటాయించి తెలంగాణకు అన్యాయం చేశారనీ, అసలు విభజన చట్టం వచ్చిందే వెనుకబడ్డ తెలంగాణను అభివృద్ధి చేయడానికి అని గుర్తు చేశారు. సభలో బీఆర్ఎస్ సభ్యులు బీజేపీతో కుమ్మక్కయ్యారనీ, ఇది చాలా అన్యాయమన్నారు. బీఆర్ఎస్ హయాంలో సీతారామ ప్రాజెక్టుకు రూ.1400 కోట్లు కేటాయించి



పూర్తి చేయాల్సి ఉండగా, రీ డిజైన్ పేరుతో రూ.26 వేల కోట్లకు అంచనాలను పెంచారన్నారు. తెలంగాణ కోసం పుట్టిన పార్టీ, తెలంగాణ ప్రయోజనాల కోసం పోరాడే పార్టీ అని చెప్పుకునే బీఆర్ఎస్ కేంద్రంపై పోరాటంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వానికి మద్దతు ఇస్తుందని ఆశించామనీ, అయితే, అందుకు విరుద్ధంగా ఆ పార్టీ సభ్యులు వ్యవహరించడం నిరాశ కలిగించిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి గతంలో మండలిలో ఫ్లోర్ లీడర్‌గా, శాసనసభలో ప్రతిపక్ష నేతగా, ఎంపీగా, జెడ్పీటీసీగా పనిచేశాడనీ, అలాంటి సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న ఆయనపై మాజీ మంత్రి కేటీఆర్ మాట్లాడిన తీరు బాగాలేదని ఆక్షేపించారు. సభానాయకుడైన సీఎంను అవహేళన చేసే విధంగా కేటీఆర్ మాట్లాడిన తీరు ఉద్దేశ్యపూర్వకంగా అవమానించడమేనన్నారు. దేశంలోని రాష్ట్రాలన్నీ కలిపి పన్నులు కడితే వాటినే తిరిగి ఆయా రాష్ట్రాలకు కేంద్రం ఇస్తుందనీ, కానీ ప్రధాని మోదీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం అందుకు విరుద్ధంగా నిధుల కేటాయింపులో వివక్ష ప్రదర్శించడం ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధమని స్పష్టం చేశారు. ఇప్పటికైనా రాష్ట్రానికి కేంద్రం చేసిన అన్యాయంపై ప్రభుత్వం చేసే పోరాటంలో బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు కలిసి రావాలని ఈ సందర్భంగా భట్టి విక్రమార్క విజ్ఞప్తి చేశారు.

తెలంగాణకు జరిగిన అన్యాయంపై ఏదీ స్పందన?

ప్రతిపక్షాల నుంచి ఆశించిన స్థాయిలో మద్దతు లేదు

అసెంబ్లీలో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క



## మరో 5 రోజులు భారీ వర్షాలు

వరద ముంపులో ఉత్తరాది

**న్యూఢిల్లీ,జులై 24:** తూర్పుమధ్యప్రదేశ్, ఛత్తీస్‌ఘర్ సరిహద్దుల్లో అల్పపీడన ప్రాంతం పెరుగుతుండటంతో వాతావరణంలో శరవేగంగా మార్పులు నెలకొంటున్నాయి. దక్షిణ గుజరాత్; కేరళ కోస్తా ప్రాంతాల్లో కూడా వతావరణంలో మార్పుల కారణంగా ఒకమోస్తరునుంచి భారీ వర్షాలు కురుస్తాయని అంచనాలున్నాయి. ఉరుములు మెరుపుల తోకూడిన వర్షాలు పశ్చిమ, మధ్య, దక్షిణ భారత్‌ప్రాంతంలో వచ్చే ఐదురోజులపాటు కురుస్తాయని వాతావరణశాఖప్రకటించింది. ఇక గుజరాత్‌తోపాటు కొంకణ్‌గోవా, మధ్య ప్రదేశ్‌లలో 24వ తేదీ వర్షాలు విస్తారంగా కురిసాయని తెలిపింది. జులై 25,26 తేదీల్లో మధ్యప్రదేశ్, గుజరాత్‌రాష్ట్రాల్లో భారీ వర్షాలుంటాయి. 25నుంచి 28 తేదీ వరకూ ఎంపి,ఛత్తీస్‌ఘర్‌లలో, కేరళ మాహే ప్రాంతాల్లో భారీవర్షాలు ఉంటాయని వెల్లడించింది. ఇక హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్, తూర్పురాజస్థాన్, హర్యానా ఛండీఘర్, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్‌రాష్ట్రాల్లో ఒకమోస్తరు వర్షాలు కురుస్తాయని అంచనావేసింది. అలాగే జమ్ముకాశ్మీర్, లడక్, గిల్గిట్ బాల్టిస్తాన్, ముజఫరాబాద్, పశ్చిమ రాజస్థాన్‌లలో వచ్చే ఐదురోజులపాటు భారీ వర్షాలుంటాయని వెల్లడించింది.

# తెలంగాణ 'రైల్వే'కి రూ.5,336 కోట్లు



రాష్ట్రంలో 40 స్టేషన్ల అభివృద్ధికి చర్యలు

విద్యుదీకరణ 100 శాతం పూర్తి

రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడి

**హైదరాబాద్ (తార్నాక), జులై 24 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో రైల్వే ప్రాజెక్టుల అభివృద్ధి కోసం 2024..25 సంవత్సరానికి గాను రూ.5,336 కోట్ల బడ్జెట్ కెటాయింపులు జరిగినట్లు రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ బడ్జెట్ వివరాలను బుధవారం వెల్లడించారు. ఈ సదర్భంగా రైల్వే శాఖ, సమాచార..ప్రచార, ఎలక్ట్రానిక్స్, ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రి అశ్విని వైష్ణవ్ న్యూఢిల్లీ నుంచి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు సంబంధించిన బడ్జెట్ కెటాయింపుల ముఖ్యాంశాలపై వర్చువల్‌గా మీడియా సమావేశాన్ని నిర్వహించారు. సికింద్రాబాద్ రైల్ నిలయంలో జరిగిన సమావేశంలో దక్షిణ మధ్యరైల్వే జీఎం అరుణ్‌కుమార్ జైన్‌తో పాటు ఇతర సీనియర్ రైల్వే అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ 2024..25 సంవత్సరానికి గాను భారతీయ రైల్వేలకు రూ. 2,62,000 కోట్లను కేటాయించారని వెల్లడించారు. రైల్వేలను ప్రపంచస్థాయికి చేర్చడంపై ప్రత్యేక దృష్టి సారిమన్నారు. రైల్వేలో భద్రతకు సంబంధిత కార్యకలాపాలకు అధిక మొత్తంలో రూ. 1.9ల కోట్లు కేటాయించారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి బడ్జెట్‌లో కెటాయించిన ముఖ్యమైన అంశాలపై మంత్రి వివరిస్తూ తెలంగాణ రాష్ట్రానికి భారీ మొత్తంలో రూ. 5,336 కోట్లను కెటాయించడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం కొనసాగుతున్న రైల్వే ప్రాజెక్టుల (కొత్త

>>2

## తుమ్మిడిహట్టి కట్టి తీరుతాం

మంత్రి ఉత్తమ్



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జులై24:** తెలంగాణ రాష్ట్ర శాసనమండలి సమావేశాలు బుధవారం ప్రారంభమయ్యాయి. మండలిలో తుమ్మిడిహట్టి,గంధమల్ల రిజర్వాయర్‌లపై సభ్యులు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, తీన్మార్ మల్లన్న అడిగిన ప్రశ్నలకు రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమాధానం ఇచ్చారు. తుమ్మిడిహట్టి వద్దే ప్రాజెక్టు కట్టే అంశంపై స్పందించాలని జీవన్‌రెడ్డి కోరారు. అక్కడ కడితే పుష్కలంగా నీళ్లు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ప్రాజెక్టు నిర్మాణం కోసం ఆ బడ్జెట్‌లో రూ.5వేల కోట్లు కేటాయించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం తుమ్మిడిహట్టి బ్యారేజ్ నిర్మాణానికి

>>2

## కాంగ్రెస్, బిఆర్ఎస్ అసత్య ప్రచారం

అసెంబ్లీలో బ్లాక్‌మెయిల్ చర్చ

బడ్జెట్‌పై ప్రజలు సంతోషంగానే ఉన్నారు: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



**హైదరాబాద్,నజులై 24 ప్రభాతవార్త:** కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో దేశ భవిష్యత్తుకు సంబంధించిన అనేక రకాల కార్యక్రమాలు పొందుపరచడం జరిగిందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. బుధవారం న్యూఢిల్లీలో మీడియా సమావేశంలో మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఆర్థిక సహాయం చేయాలని గతంలో బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు గతంలో కోరాయన్నారు. ఈ బడ్జెట్ పట్ల అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. కానీ బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు కేంద్ర తెలంగాణ ఏమిచ్చిందని అడుగుతున్నారు. అసెంబ్లీలో చర్చ పెట్టి తీర్మానాలు చేయడం బ్లాక్‌మెయిల్ చేయడమే అన్నారు. ఢిల్లీలో దీక్ష చేద్దాం, ఆమరణ దీక్షలు చేద్దామనడం వాళ్ల ఆలోచనను స్పష్టం చేస్తోందన్నారు. మోడి సర్కారు తెలంగాణ సంక్షేమం, అభివృద్ధికితో పనిచేశామన్నారు. అందుకే 35శాతం ఓట్లు బిజెపికి వచ్చాయన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ అనేక అబద్దాలు ప్రచారం చేస్తున్నాయన్నారు.
గతంలో కెసిఆర్ ఎలాగైతే వ్యవహరించాడో అదే తరహాలో రేవంత్ వ్యవహరిస్తున్నాడన్నారు. నాటి ముఖ్యమంత్రి కెసిఆర్ బాటలోనే నేటి ముఖ్యమంత్రి రేవంత్ నడుస్తుండటం తెలంగాణ ప్రజలు దురదృష్టం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని నడపడంలో తమ ప్రభుత్వ అసమర్థత నుంచి తప్పించుకునేందుకు, ప్రజల దృష్టిని మరల్చేందుకు కేంద్రంపై బురద జల్లుతున్నారన్నారు. ఈ రోజు కాంగ్రెస్ కూడా డ్రామాలు ఆడుతోందన్నారు. కేంద్రం ఇప్పటి వరకు పదేళ్లలో 10లక్షల కోట్లు తెలంగాణ అభివృద్ధి ఇచ్చిందన్నారు. నేను ప్రజెంటేషన్ చేశానని, దీనికి సమాధానం ఉండదన్నారు. కేంద్ర ప్రభుత్వం పన్నుల వాటా రూపంలో రూ.2లక్షల కోట్లు తెలంగాణాకు బదిలీ చేసిందన్నారు. కేంద్ర ప్రభుత్వం నిధులను దారి మళ్లించింది వాస్తవం కాదా అంటూ ప్రశ్నించారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఇచ్చే నిధులను దారి మళ్లించారన్నారు. ఉపాధి హామీకి నిధులిస్తే, ఎమ్మెల్యేలకు పంపిణీ చేసి

>>2

# మేనేజ్‌మెంట్ కోటాలో వచ్చినవ్ X మీది పేమెంట్ కోటా సిఎం..

కెటిఆర్‌ను ఎద్దేవా చేసిన సిఎం రేవంత్ | తిరుగుబాణం వేసిన కెటిఆర్

## కేంద్ర బడ్జెట్‌పై చర్చ సందర్భంగా శాసనసభలో అధికార, విపక్షాల వాగ్యుద్ధం

**హైదరాబాద్, జూలై 24,ప్రభాతవార్త:** తెలంగాణ అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్,సిరిసిల్ల ఎమ్మెల్యే కె.తారకరామరావు అసెంబ్లీలో వాగ్వాదం నడిచింది. రేవంత్‌రెడ్డి కెటిఆర్‌ను ఉద్దేశించి మేనేజ్‌మెంట్ కోటా తాతలు,తండ్రులు అడ్డంపెట్టుకొని రాజకీయ పదవులు పొందారని వ్యాఖ్యానిస్తే కెటిఆర్ స్పందిస్తూ పేమెంట్ కోటాలో ముఖ్యమంత్రివి నువ్వు మీ రాహుల్‌గాంధీ, రాజీవ్‌గాంధీలు కూడా మేనేజ్‌మెంట్ కోటానేనా అంటూ విరుచకపడ్డారు. బుధవారం కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు నిధులు ఇవ్వకపోవడంపై శాసనసభలో చర్చ జరిగింది. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి తీర్మానం ప్రవేశపెట్టామని చెప్పారు,ఆయన బడ్జెట్‌లో జరిగిన అన్యాయాలపై మాట్లాడకుండా శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబుతో చర్చ ప్రారంభించారు.సభానాయకుడికి భడే బాయ్‌పై మాట్లాడటానికి జంకు ఉన్నట్లుంది. సిఎం ప్రవేశపెట్టిన తీర్మానం ఏదీ అంటూ శ్రీధర్‌బాబును కెటిఆర్ ప్రశ్నించారు. తీర్మానం లేకుండా చర్చ ఎక్కడున్నది ఇది స్వల్పకాలిక చర్చ తీర్మానమా ఏం పెడుతున్నారో కూడా తెలియకుండా సభ నడుపుతున్నారని కెటిఆర్ విమర్శించారు. దీనికి శ్రీధర్‌బాబు





>>2



బుధవారం కఠ్మాండు విమాన ప్రమాదంలో తీవ్రగాయాలైన పైలట్‌ను ఆసుపత్రికి తరలిస్తున్న పోలీసులు

# కూలిన విమానం

>> కాట్మాండు నుంచి బల్దేరిబాంబార్డియార్ సీఆర్ జే 200 విమానం టేకాఫ్అయిన క్షణాల్లోనే కూలిపోయింది. దీంతో మంటలు చెలరేగి విమానం దగ్ధమైంది. ప్రమాద సమయంలో విమానం సిబ్బందితో సహా 10 మంది ఉన్నారు. ఈ ఘటనలో 18 మంది మృతి చెందగా పైలట్ తీవ్రంగా గాయపడినట్లు తెలుస్తోంది. ప్రమాదంపై సమాచారం అందిన వెంటనే సహాయక సిబ్బంది రంగంలోకి దిగారు. గాయపడిన పైటల్‌ను విమానంనుంచి బయటకి తీసి ఆసుపత్రికి తరలించారు. రన్‌వే నుంచి విమానం కూలుతున్న దృశ్యాలు ప్రస్తుతం సామజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి.హిమాలయ పర్వతాల మధ్య ప్రకృతి అందాల్లో ఉండే నేపాల్‌లో తరచూ విమాన ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. తాజాగా కాట్మాండు లోని త్రిభువన్ అంతర్జాతీయ విమానాశ్రయంలో టేకాఫ్ అయిన కొద్ది నిమిషాలకు విమాన కుప్పకూలి, 18 మంది మృతిచెందారు. గత ఏడాది యతి ఎయిర్‌లైన్స్ విమానం పొఖారా విమానాశ్రయం వద్ద కుప్పకూలీ 72 మంది మరణించిన సంగతి తెలిసిందే. ఈ ప్రమాదం నేపాల్ చరిత్రలోనే మూడో అతి పెద్ద దుర్ఘటన. ఇక్కడ విమాన ప్రమాదాలకు భౌగోళిక, ఆర్థిక కారణాలు ఉన్నాయి. ప్రపంచంలోనే అత్యంత కఠినమైన రన్‌వేలు నేపాల్‌లో ఉన్నాయి. ప్రమాదకరమైన రన్‌వేలపై విమానాల దింపడం నిపుణులైన పైలట్లకు కూడా చాలా కష్టం. మౌంట్ ఎవరెస్ట్‌కు వెళ్లేవారికి ఈ ఎయిర్‌పోర్టే చాలా కీలకం. సముద్రమట్టానికి చాలా ఎత్తులో పర్వతాల మధ్యలో ఈ ఎయిర్‌పోర్టు వుంటుంది. ఇక్కడ రన్‌వే చాలా చిన్నది. దీని పొడవు కేవలం 527 మీటర్లు మాత్రమే. ప్రపంచంలోనే 14 అత్యంత కఠిన పర్వతాల్లో 8 నేపాల్ లోనే ఉన్నాయి. వీటిల్లో ఎవరెస్ట్ కూడా ఒకటి. నేపాల్ పర్వత ప్రాంతం కావడంతో ఇక్కడ వాతావరణం చాలా వేగవతంగా మారిపోతుంది. దీనికి తోడు ఎయిర్‌పోర్టులు పర్వతాలపై సముద్రమట్టానికి ఎత్తుగా ఉంటాయి. ఇక్కడ గాలి సాంద్రత తక్కువ వుంటుంది. దీంతో విమానాల ఇంజిన్ల సామర్థ్యం తగ్గిపోతుంది. హఠాత్తుగా వాతావరణం మారితే మార్గం కనిపించడం కష్టమైపోతుంది.

## అసత్య ప్రచారం

>> ఆ నిధులను దుర్వినియోగం చేశారన్నారు. పంచాయతీరాజ్ సంస్థలకు నిధులు ఇచ్చే వాటిని దారిమళ్లించారన్నారు. కనీస అవసరాలు, మౌలిక వసతుల కల్పన విషయంలో ఈ నిధులు వెచ్చించకుండా పక్క దారి పట్టించారన్నారు. కేంద్ర ప్రభుత్వం వడ్డీరాయితీల రూపంలో రూ.7000కోట్లు ఇచ్చిందన్నారు.రైతులకుసంబంధించిన సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. రాష్ట్ర విభజన చట్టం ప్రకారం తెలంగాణకు ఇవ్వలేదని దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. రామగుండం విద్యుదుత్పత్తి విషయంలో, వరంగల్ కోచ్‌లు, వ్యాగన్స్ రైల్ ఇంజన్ల తయారయ్యే వాటికి ప్రధాని శంకుస్థాపనలు చేశారన్నారు. ఈ కార్యక్రమానికి సిఎం రారు అన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి వ్యవహరించిన తీరు తెలంగాణ ప్రజలందరికి అవమానించే విధంగా ఉందన్నారు కొత్త రేషన్‌కార్డులు లేవు, కొత్త పింఛన్లు లేవు సరికదా పాత, పింఛన్లు కూడా ఇవ్వడం లేదన్నారు. ఎన్ని హామీలిచ్చారు, ఏం చేశారో చెప్పమంటే చేతకాదు కానీ, బడ్జెట్ పేరు చెప్పి అసెంబ్లీలో తీర్మానం పెడతారా అంటూ ప్రశ్నించారు. వాళ్ల దీక్ష చేసినందత మాత్రాన తెలంగాణాకు ఏం మేలు జరగదన్నారు. నేను గత ఐదేళ్ల అనేక కార్యక్ర మాలవిషయంలో పథకాల విషయంలో ముఖ్యమంత్రులతో మాట్లాడి సమన్వయం చేస్తున్నాను అన్నారు. సైనిక స్కూల్ తెలంగాణ రాకపోవటానికి కారణం కేంద్ర ప్రభుత్వమా? రాష్ట్ర ప్రభుత్వమా? రేవంత్‌రెడ్డి సమాధానం చెబుతారా అంటూ ప్రశ్నించారు. బయ్యారం విషయంలో అక్కడ లభించే ఐరన్ ఓర్ నాణ్యత అంత బాగాలేదని నిపుణుల అభిప్రాయాన్ని చెప్పాం,అయినా రాజకీయాలు చేస్తారా అన్నారు. ప్రజల ధనం దుర్వినియోగం అవుతుందని తెలిసినా, డబ్బులు వ్యర్థం చేయడం సరికాదన్నారు. తెలంగాణలోని 33 జిల్లాలకు 33వేర్వేరు ప్రాజెక్టులు తెలంగాణ బడ్జెట్‌లో ఇస్తారా? ఏపికి ప్రత్యేక పరిస్థితి కింద పరిగణించి నిధులు ఇచ్చామన్నారు.

## తుమ్మిడిహట్టి కట్టి తీరుతాం

>> ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. మూడు,నాలుగు నెలల్లో పనులు మొదలు పెడతామని, సాంకేతిక నిపుణులతో మాట్లాడిన తర్వాత పనులు ప్రారంభిస్తామని చెప్పారు. సుందిళ్ల,మేడిగడ్డ ప్రాజెక్టులపై నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ ఇచ్చిన నివేదిక ప్రకారం నిర్ణయం తీసుకుంటామని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడించారు. సుందిళ్ల బ్యారేజ్ వద్ద ఇంకా సీపేజ్ కొనసాగుతోందని తెలిపారు. ఈ వారంలో నేషనల్ డ్యాం సేఫ్టీ నిపుణుల కమిటీ కాళేశ్వరం పరిశీలన ఉందన్నారు. అన్నారం,సుందిళ్ల అందుబాటులోకి వస్తే నీటి నిల్వకు పరిశీలిస్తామని చెప్పారు.మరోవైపు గంధమల్ల రిజర్వాయర్ అంశం సుదర్ఘీకాలంగా పెండింగ్‌లో ఉందని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సభలో ప్రస్తావించారు. ఈ రిజర్వాయర్ పూర్తయితే ఆలేరు ప్రాంతానికి లాభం చేకూరుతుందని ఆ దిశగా ఆలోచించాలని మల్లన్న ప్రభుత్వాన్ని కోరారు. ఆ బడ్జెట్‌లో గంధమల్ల రిజర్వాయర్‌కు నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఇక గంధమల్ల ప్రాజెక్టుపై తీన్మార్ మల్లన్న అడిగిన ప్రశ్నకు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమాధానం చెబుతూ. గంధమల్ల కోసం ఇప్పటి వరకు రూపాయి పని కూడా జరగలేదన్నారు. ప్రాజెక్టు భూసేకరణపై అధ్యయనం చేస్తున్నట్లు తెలిపారు. స్థానికులు భూసేకరణకు సహకరిస్తే పనులు ప్రారంభిస్తామని వెల్లడించారు.1.5 టిఎంసీల నీరు నిలిపేలా గంధమల్లలో పనులు ప్రారంభిస్తామని పేర్కొన్నారు.


THE GOVERNMENT OF BODOLAND
Results of 24/07/2024
M.R.P. ₹.2/-

Bodoland Territorial Council Secretariat KOKRAJHAR

SINGAM SERIES Dr No:4
1st Prize Rs.100000/- 593832
2nd Prize Rs.7000/- 71814
3rd Prize Rs.3500/-
05765 09917 17816 29397 33010
57654 61991 75257 79726 96551
4th Prize Rs.200/-
0877 2414 3873 3976 4706
5061 5097 5464 8522 9136
5th Prize Rs.100/-
0446 4067 4457 4766 5393
7378 8750 9161 9507 9547
6th Prize Rs.50/-
0050 2685 4183 5597 7070 8822
0179 2893 4213 5725 7147 8838
0221 2913 4280 5769 7355 8870
0758 2961 4366 5838 7422 8943
0914 2966 4460 5931 7569 9003
1107 3101 4711 5966 7570 9097
1123 3133 4767 5994 7639 9192
1481 3209 4789 6037 7650 9265
1549 3230 4799 6157 7800 9269
1737 3375 4831 6199 8005 9277
1936 3412 4999 6299 8057 9386
1989 3513 5051 6456 8279 9586
2005 3621 5115 6564 8342 9754
2236 3665 5279 6573 8411 9756
2309 3779 5412 6609 8449 9967
2544 3931 5449 6707 8685
2614 4055 5476 6967 8688

KUIL SERIES Dr No:4
1st Prize Rs.100000/- 005171
2nd Prize Rs.7000/- 66468
3rd Prize Rs.3500/-
17938 22656 26522 29241 39187
52069 66551 84573 88970 92123
4th Prize Rs.200/-
1260 2116 2396 3359 3409
6458 7183 8121 9109 9462
5th Prize Rs.100/-
1968 3160 3644 4070 6471
7609 7726 8155 9213 9936
6th Prize Rs.50/-
0049 1606 2950 4673 5971 7962
0055 1651 3005 4908 6014 8380
0069 1753 3036 4947 6064 8414
0176 1768 3206 4976 6194 8530
0206 1793 3244 4989 6417 8543
0383 1908 3718 4992 6454 8775
0403 1982 3766 5088 6523 8840
0435 2045 3843 5129 6541 9106
0778 2293 3882 5168 6579 9159
0844 2323 3945 5199 6740 9252
0848 2328 3991 5334 6829 9336
0850 2419 4266 5392 7122 9445
0918 2480 4469 5428 7135 9635
1123 2507 4551 5431 7572 9667
1315 2586 4561 5464 7659 9686
1355 2618 4657 5547 7867
1357 2628 4665 5932 7933

ROSA SERIES Dr No:4
1st Prize Rs.100000/- 513541
2nd Prize Rs.7000/- 26299
3rd Prize Rs.3500/-
03549 09560 12980 20851 27958
36577 63971 75896 94294 98209
4th Prize Rs.200/-
3047 3557 4579 4961 6388
7216 7259 8909 8956 9788
5th Prize Rs.100/-
0094 0256 1135 1404 3326
6072 7175 8384 9208 9550
6th Prize Rs.50/-
0088 1280 2376 3887 5714 8355
0280 1415 2559 3900 5895 8366
0291 1504 2699 4201 6121 8439
0311 1608 2724 4202 6158 8623
0354 1631 2852 4256 6227 8907
0509 1723 2885 4390 6457 8925
0526 1766 3033 4419 6546 8928
0589 1793 3142 4552 6724 9148
0627 1867 3170 4863 7105 9521
0765 1886 3196 4914 7334 9569
0900 1897 3223 5038 7515 9585
1012 2105 3264 5097 7558 9714
1042 2181 3538 5312 7714 9870
1089 2264 3603 5476 7742 9886
1099 2266 3682 5499 7764 9914
1244 2345 3732 5588 7918
1255 2352 3744 5659 8009

DEAR SERIES Dr No:4
1st Prize Rs.100000/- 376819
2nd Prize Rs.7000/- 53394
3rd Prize Rs.3500/-
02825 36115 37744 38039 41701
54064 59107 62170 72880 94318
4th Prize Rs.200/-
1043 1735 3523 4707 6872
8389 9225 9246 9407 9777
5th Prize Rs.100/-
0296 1393 4715 4940 5584
6171 6782 6997 9435 9691
6th Prize Rs.50/-
0033 1023 2727 4449 6525 8374
0175 1085 2781 4550 6613 8492
0248 1101 2893 4841 6633 8561
0276 1117 2900 4913 6758 8655
0295 1148 2902 5364 6827 8804
0333 1260 2991 5435 7051 8985
0507 1373 3070 5605 7060 9417
0550 1423 3236 5745 7065 9440
0561 1476 3298 5956 7183 9453
0671 1521 3513 5982 7394 9507
0757 1541 3669 6037 7454 9525
0794 1791 3952 6065 7596 9593
0811 1994 4190 6162 7599 9820
0872 2077 4286 6214 8037 9848
0881 2503 4325 6362 8038 9986
0946 2536 4404 6435 8158
1009 2647 4443 6472 8284

THANGAM SERIES Dr No:4
1st Prize Rs.100000/- 185815
2nd Prize Rs.7000/- 74530
3rd Prize Rs.3500/-
01563 03540 12609 12847 26005
57936 66992 69593 81086 90389
4th Prize Rs.200/-
1456 1916 3441 4668 6275
7586 8104 9283 9558 9803
5th Prize Rs.100/-
0670 3173 3454 5654 5782
7674 8095 8685 9016 9732
6th Prize Rs.50/-
0164 2135 3827 5313 7174 9019
0239 2138 3975 5604 7427 9091
0432 2156 4025 5873 7590 9155
0466 2311 4081 5990 7721 9353
0478 2387 4296 5995 7725 9379
0482 2627 4373 6101 8007 9396
0646 2675 4390 6153 8031 9426
0877 2694 4633 6195 8071 9529
0997 2780 4783 6539 8075 9598
1106 2795 4827 6636 8193 9763
1136 2849 4835 6645 8451 9883
1580 2912 4842 6665 8459 9933
1660 2944 4875 6745 8503 9939
1671 3291 4915 6781 8519 9955
1837 3300 5200 6786 8768 9962
1884 3359 5223 6848 8835
1946 3600 5240 7010 8987

NALLANERAM SERIES Dr No:4
1st Prize Rs.100000/- 588233
2nd Prize Rs.7000/- 58435
3rd Prize Rs.3500/-
03101 22437 23445 43969 67769
72985 78117 78235 79632 85099
4th Prize Rs.200/-
0595 3002 4370 5318 5610
6782 8574 8823 9540 9687
5th Prize Rs.100/-
0676 0825 2013 2487 2497
2835 3414 5874 6655 8980
6th Prize Rs.50/-
0104 1896 3859 5274 6399 8385
0167 1941 3903 5368 6613 8484
0200 1961 3950 5423 6647 8655
0252 2078 3968 5444 6804 8717
0493 2079 3972 5490 6886 8976
0522 2105 3997 5524 6915 9065
0713 2148 3998 5653 7024 9183
0750 2212 4309 5796 7051 9272
0762 2239 4402 5866 7131 9363
0766 2285 4716 5899 7310 9545
1126 2343 4837 6061 7424 9570
1146 2620 4889 6121 7758 9571
1269 2643 4953 6173 7860 9881
1403 2645 5038 6179 8057 9978
1442 3739 5090 6180 8089 9993
1688 3814 5155 6236 8303
1714 3851 5157 6383 8362

THE GOVERNMENT OF BODOLAND
Results of 24/07/2024
M.R.P. ₹.2/-

Bodoland Territorial Council Secretariat KOKRAJHAR

KUMARAN SERIES Dr No:4
1st Prize Rs.100000/- 643912
2nd Prize Rs.7000/- 36659
3rd Prize Rs.3500/-
01066 04685 16708 24789 38573
64103 66676 66996 71046 88525
4th Prize Rs.200/-
0093 2343 4670 5917 6212
6627 7000 7735 8461 9173
5th Prize Rs.100/-
0657 1011 1578 2678 2830
3299 6420 7102 7893 8682
6th Prize Rs.50/-
0448 2134 4323 6110 8090 9209
0643 2194 4374 6247 8141 9271
0716 2206 4427 6253 8199 9272
0932 3264 4454 6271 8205 9295
1147 3344 4482 6291 8217 9297
1293 3427 4495 6554 8327 9333
1341 3482 4586 6878 8373 9343
1372 3773 4846 7045 8427 9353
1388 3802 5063 7053 8646 9378
1728 3825 5262 7347 8888 9456
1733 3905 5321 7430 8949 9561
1765 3918 5580 7467 8968 9686
1776 3938 5590 7505 9000 9755
1804 4029 5634 7559 9019 9831
1905 4118 5641 7599 9040 9962
1930 4163 5975 7756 9189
1931 4252 6014 7868 9204

VISHNU SERIES Dr No:4
1st Prize Rs.100000/- 756429
2nd Prize Rs.7000/- 46718
3rd Prize Rs.3500/-
06688 19826 28240 29420 36078
42602 68947 84822 86956 93355
4th Prize Rs.200/-
0165 2766 5688 6206 6354
7156 7343 8913 9355 9680
5th Prize Rs.100/-
1617 1771 2861 3302 3390
4731 6077 8588 9002 9626
6th Prize Rs.50/-
0309 1443 3083 5102 6645 8392
0343 1629 3106 5299 6704 8473
0389 1698 3168 5472 6744 8546
0410 1740 3512 5483 6912 8667
0481 1935 3516 5536 6955 8678
0572 2018 3580 5561 6980 8750
0666 2290 3638 5669 7200 8852
0756 2362 4157 5709 7285 9086
0769 2708 4194 5713 7591 9143
0891 2735 4209 5892 7607 9294
1006 2768 4238 5929 7718 9506
1071 2827 4343 5995 7722 9583
1137 2842 4356 5998 7819 9707
1168 2847 4364 6014 7829 9711
1271 2862 4531 6147 7849 9894
1286 2904 4705 6528 7863
1442 2946 5034 6640 8153

SWARNALAXMI SERIES Dr No:4
1st Prize Rs.100000/- 187708
2nd Prize Rs.7000/- 32563
3rd Prize Rs.3500/-
19191 19434 21150 21415 43354
43841 54727 65452 76736 98194
4th Prize Rs.200/-
0421 0564 1770 2005 2653
4351 6257 6733 8986 9878
5th Prize Rs.100/-
0871 1912 2584 4169 5242
7512 7633 8222 9266 9793
6th Prize Rs.50/-
0078 1533 3079 4954 6824 8645
0143 1719 3319 5175 6883 8688
0149 1859 3323 5245 6887 8927
0157 1958 3394 5405 7012 8930
0209 2059 3540 5586 7038 9103
0526 2254 3571 5588 7064 9184
0640 2335 3678 5748 7071 9267
0662 2360 3711 5898 7078 9307
0678 2366 3712 5921 7226 9309
0681 2461 3724 5998 7254 9397
0759 2577 4160 6093 7365 9418
0938 2684 4281 6116 7563 9433
0947 2808 4420 6279 7914 9724
1134 2887 4477 6334 8052 9730
1160 2896 4706 6479 8196 9823
1322 2926 4799 6721 8273
1425 2957 4931 6745 8324

LION SERIES Dr No:4
1st Prize Rs.100000/- 929995
2nd Prize Rs.7000/- 53238
3rd Prize Rs.3500/-
18258 18682 29265 31309 42343
53799 75241 75573 86115 97221
4th Prize Rs.200/-
0062 2533 4396 4720 5004
5586 6570 8260 9305 9684
5th Prize Rs.100/-
1636 2666 2800 2968 3332
3900 6760 8138 8989 9588
6th Prize Rs.50/-
0090 1460 2739 3979 6380 8061
0112 1530 2879 4171 6507 8114
0158 1566 3033 4228 6529 8154
0465 1877 3055 4364 6714 8296
0595 1929 3067 4691 6785 8362
0826 2173 3070 4717 6829 8619
0849 2268 3158 4823 6902 8702
1003 2274 3312 4923 6926 8974
1008 2321 3317 5055 6936 9211
1047 2363 3345 5098 7160 9236
1083 2539 3488 5261 7357 9297
1093 2586 3643 5346 7517 9441
1104 2592 3673 5389 7635 9520
1122 2634 3760 5488 7653 9754
1143 2654 3797 5580 7778 9850
1247 2672 3804 5991 7779
1317 2717 3890 6369 7990

THE GOVERNMENT OF BODOLAND
Results of 24/07/2024
M.R.P. ₹.10/-
DrawDate on:24/07/24

NAGARAJA SERIES Dr No:4
1st Prize Rs.5000/- N 558209
2nd Prize Rs.1000000/- 813104
3rd Prize Rs.7000/- 21377
4th Prize Rs.3500/-
01077 15599 25358 26669 41941
44526 46454 91223 91615 98502
5th Prize Rs.200/-
1234 2282 4473 5072 6336
6503 6943 7028 9511 9905
6th Prize Rs.100/-
1072 1099 1677 3800 4659
5084 5928 7936 8166 9014
7th Prize Rs.50/-
049 132 246 380 412
554 667 701 873 942
8st Prize Rs.100000/- 558209
9st Prize Rs. 50000/- 58209
10st Prize Rs. 30000/- 8209
11st Prize Rs. 1000/- 209
12st Prize Rs. 100/- 09
13st Prize Rs. 10/- 9

FUTURE SERIES Dr No:4
1st Prize Rs.5000/- F 912169
2nd Prize Rs.1000000/- 455717
3rd Prize Rs.7000/- 88019
4th Prize Rs.3500/-
17480 18778 25684 26739 32903
52608 54550 56596 56804 65560
5th Prize Rs.200/-
0920 2200 3362 5063 5122
6446 8214 9363 9497 9850
6th Prize Rs.100/-
0112 1686 4671 5171 5246
6565 6877 7601 8040 8946
7th Prize Rs.50/-
042 167 237 350 429
505 603 765 892 961
8st Prize Rs.100000/- 912169
9st Prize Rs. 50000/- 12169
10st Prize Rs. 30000/- 2169
11st Prize Rs. 1000/- 169
12st Prize Rs. 100/- 69
13st Prize Rs. 10/- 9


## నేడు అసెంబ్లీకి మాజీ సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జులై24:** బిఆర్ఎస్ అధినేత,తెలంగాణ ప్రతిపక్ష నేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు గురువారం అసెంబ్లీకి రానున్నారు. గురువారం మధ్యాహ్నం 12 గంటలకు రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌ను ప్రవేశపెట్టనుంది. దీంతో కెసిఆర్ సభకు హాజరై ఇందుకు సంబంధించిన చర్చల్లో ఆయన పాల్గొననున్నారు. గత ఎన్నికల్లో ఓటమి తర్వాత కెసిఆర్ అసెంబ్లీకి ఒక్కసారి కూడా హాజరుకాలేదు. గురువారం ప్రతిపక్షనాయకుడి హోదాలో కెసిఆర్ తొలిసారిగా సభకు హాజరుకానున్నారు. దీంతో కెసిఆర్ ఏం మాట్లాడుతారు? రేవంత్ సర్కార్‌పై ఎలాంటి విమర్శలు చేస్తారు? అన్న అంశంపై తెలంగాణ రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ నెలకొంది.

## కెసిఆర్ వస్తే ఢిల్లీలో దీక్ష చేస్తా

>> కోరామని, తెలంగాణ ప్రయోజనాల కోసమే తాను ఒక్క మెట్టు దిగి ప్రధాని మోదీతో సఖ్యతగా ఉన్నానని, ఆయనను పెద్దన్న అన్నంత మాత్రాన తనకు వచ్చిందేమీ లేదన్నారు. ప్రజాస్వామ్య స్ఫూర్తితోనే కలిశాం తప్ప ఎవరి దగ్గరో వంగిపోవడానికో.. లొంగిపోవడానికో కాదని పేర్కొన్నారు. తెలంగాణపై కేంద్రానిది వివక్ష మాత్రమే కాదు, కక్షపూరిత వైఖరి ఉందన్నారు. పన్నుల రూపంలో కేంద్రానికి తెలంగాణ రూపాయి చెల్లిస్తే తిరిగి 43 పైసలు కూడా ఇవ్వడం లేదనీ, అదే బీహార్ రూపాయి చెల్లిస్తే కేంద్రం తిరిగి రూ.7 ఇస్తోందన్నారు. గుజరాత్‌లో మోడీ ఎస్టేట్‌లు అమ్మి ఏమైనా మనకు ఇచ్చారా ? తెలంగాణ నుంచి కేంద్రానికి రూ.3.67 లక్షల కోట్లు వెళితే కేంద్రం నుంచి వచ్చింది మాత్రం రూ.1.68 కోట్లు మాత్రమేనన్నారు. ఐదు దక్షిణాది రాష్ట్రాలు పన్నుల రూపంలో కేంద్రానికి రూ.22.66 కోట్లు చెల్లంచగా, కేంద్రం ఇచ్చింది కేవలం రూ.6 లక్షల కోట్లు మాత్రమే అని వివరించారు. యూపీ రూ.3.47 లక్షల కోట్లు పన్నుల ద్వారా కేంద్రానికి చెల్లిస్తే ఆ రాష్ట్రానికి కేంద్రం రూ.6.91 లక్షల కోట్లు కేటాయించింది. బిహార్‌కు రూ.7.26 పైసలు కేటాయిస్తున్నారని ఆరోపించారు. పార్లమెంటులో చేసిన విభజన చట్టంలో పొందుపరచిన హామీలు ఇప్పటికీ అమలు కాకపోవడం తెలంగాణ ప్రగతిపై తీవ్ర ప్రభావం చూపిందని పేర్కొన్నారు. ఏపీకి నిధులు ఇవ్వడాన్ని తాము వ్యతిరేకించడం లేదనీ, పునర్విభజన చట్టంలో ఉన్న విధంగా తెలంగాణకు నిధులు కేటాయించి ఆదుకోవాలని మాత్రమే కోరుతున్నామని స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా, రాష్ట్ర ప్రయోజనాల కోసం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఆమరణ దీక్ష చేయడానికి సిద్ధమని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్రానికి నిధుల కోసం ఢిల్లీలో దీక్ష చేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేటీఆర్, హరీష్ రావు చేసిన డిమాండ్‌ను స్వాగతిస్తున్నాననీ, అయితే, ప్రభుత్వాధినేతగా తాను వస్తానని ప్రతిపక్ష నేతగా కేసీఆర్ కూడా రావాలని సవాల్ విసిరారు. మీరే తేదీ నిర్ణయించండి, దీక్షకు మేం సిద్ధం తెలంగాణకు నిధులు తెచ్చుడో...సచ్చుడో ఏదో ఒకటి తేల్చుకుందామన్నారు. చావు నోట్లో తల పెట్టి తెలంగాణ తెచ్చానని తానెప్పుడూ చెప్పలేదనీ, రూ.100 పెట్టి పెట్రోల్ కొన్నారు కానీ, అగ్గిపెట్టి మర్చిపోయినట్లు నటించి అమాయక విద్యార్థులను బలిగొనలేదని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. కాగా, కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయంపై అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రవేశపెట్టిన తీర్మానానికి బీఆర్ఎస్ మద్దతు తెలుపగా, వ్యతిరేకంగా బీజేపీ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు.
డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగ ప్రకారం భారత దేశం అన్ని రాష్ట్రాల సమాఖ్య, అన్ని రాష్ట్రాల సమీకృత సమ్మిళిత అభివృద్ధి అనేది కేంద్ర ప్రభుత్వం బాధ్యత. ఆ ఫెడరల్ స్ఫూర్తిని కేంద్ర ప్రభుత్వం విస్మరించింది. కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరిగింది. రాష్ట్రం ఏర్పడిన నాటి నఉంచి ఇదే ధోరణి కొనసాగించింది. ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ చట్టం ప్రకారం రెండు రాష్ట్రాల సుస్థిర అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలి. కానీ విభజన చట్టంలో పొందుపరిచిన హామీలను అమలు చేయటంలో కేంద్రం విఫలమైంది. పార్లమెంట్‌లో చేసిన విభజన చట్టంలో పొందుపరిచిన హామీలు ఇప్పటికీ అమలు కాకపోవడం తెలంగాణ ప్రగతిపై తీవ్రమైన ప్రభావం చూపింది. తెలంగాణలో ప్రజాప్రభుత్వం ఏర్పడిన తర్వాత సిఎం రాష్ట్ర మంత్రులు పలు దఫాలుగా ప్రధానమంత్రిని.. కేంద్ర మంత్రులను కలిసి వివిధ విజ్ఞప్తులు చేశారు. రాష్ట్రానికి సంబంధించిన వివిధ ప్రాజెక్టులకు ఆర్థిక సాయం కోరటంతో పాటు చట్టం ప్రకారం రావల్సిన నిధులు, అపరిష్కృతంగా ఉన్న అంశాలపై అనేక సార్లు అభ్యర్థనలు అందించారు. కానీ కేంద్ర ప్రభుత్వం వీటిని పట్టించుకోకుండా బడ్జెట్‌లో తెలంగాణ పట్ల పూర్తిగా వివక్ష చూపింది. అందుకే తెలంగాణ రాష్ట్రం పట్ల కేంద్ర అనుసరించిన తీరుపై ఈ సభ తీవ్ర అసంతృప్తిని, నిరసనను తెలియజేస్తుంది' అని పేర్కొన్నారు.



బుధవారం ముంబయిలో కురిసిన భారీ వర్షంతో చెరువును తలపిస్తున్న రహదారులు

## శాసనసభలో అధికార, విపక్షాల వాగ్యుద్ధం

>> మాట్లాడుతూ సభ్యుల అభిప్రాయాలను తెలుసుకొని ప్రవేశపెడుతామని తెలిపారు. తాము పదేళ్ళు ప్రభుత్వాన్ని నడిపామని..తీర్మానం ప్రవేశపెట్టే ముందు సంప్రదాయం ఏంటంటే అసలు ప్రభుత్వం ఏం చెప్పదలచుకున్నది? ఏ అంశంపై చర్చ చేయదలచుకున్నది దానికి సంబందించిన ప్రతులు అందరికి పంచాలి. ముఖ్యమంత్రి గతంలో మంత్రిగా పనిచేయలేదు సభా వ్యవహారాలు అనుభవం లేకపోవచ్చన్నారు. శాసనసభ వ్యవహారాల మంత్రి సీనియర్ గతంలోకూడా మీరు శాసనసభ వ్యవహారాల మంత్రిగా ఉన్నారు, ఇలాంటి చర్చ తప్పుడు సంకేతాలు పోతుందని సీనియర్‌గా చెబుతున్నా అని కెటిఆర్‌అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, శ్రీధర్‌బాబు స్టేట్‌మెంట్ స్వాగతిస్తున్నాం మద్దతు ఇస్తున్నాం. గత పదేళ్ళుగా అక్కడ ఉండి మేం అంటున్నదే ఇప్పుడు మీ వరకు వస్తే తత్వం బోధపడి ఉంటుందని అన్నారు. కెటిఆర్ వ్యాఖ్యలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పందిస్తూ రాష్ట్రానికి అన్యాయం జరుగుతుంటే సభకు ప్రతిపక్షనాయకుడు రాలేదు.సభకు వచ్చేందుకు మాజీ సిఎం కెసిఆర్‌కు భయమేస్తోంది. సభ నుంచి వెళ్ళేందుకు బిఆర్ఎస్ నేతలు ప్రయత్నం చేస్తున్నారు. బిఆర్ఎస్ ఎంత హడావిడి చేసినా సభ నుంచి బయటకు పంపొద్దు. ఢిల్లీలో చీకటి ఒప్పొందాలు బయటపడుతాయని బిఆర్ఎస్ భయపడుతోందని అంటూ ఘాటుగా వ్యాఖ్యలు రేవంత్ చేశారు. ఇదే సమయంలో తండ్రిపేరుతో తాను రాజకీయం చేయడం లేదంటూ కౌంటర్ ఇచ్చారు.నేనేమీ మేనేజ్‌మెంట్ కోటాలో మంత్రి,ముఖ్యమంత్రి కాలేదని రేవంత్ కామెంట్ చేశారు. ఈ నేపథ్యంలో సిఎం రేవంత్ వ్యాఖ్యలపై కెటిఆర్ స్పందిస్తూనే ఎవ్వరితో చీకటి ఒప్పందాలు చేసుకోవాల్సిన దౌర్భాగ్యం మాకు లేదని అన్నారు. మీస్థాయి నాయకులకు కెసిఆర్ అవసరంలేదని మేం చాలు అని ఆయన అన్నారు. మన రాష్ట్రంను మనమే తిట్టుకొంటే బయట దమ్మిడి కూడా పుట్టదని కోపం ఉంటే కెసిఆర్‌ను తిట్టండి కానీ రాష్ట్రాన్ని కాదని ఆయన హితవు చెప్పారు. కేంద్రం గత పదేళ్ళుగా ఏమి ఇవ్వకున్నా అనేక సంక్షేమపథకాలు అభివృద్ధి పనులు చేశామని మీరు బడ్జెట్ మిషాతో కేంద్రం నుంచి డబ్బులు రావడంని ఆరుగ్యారెంటీలు అమలు చేయకుండా తప్పించుకోలేరు మేం అవి అమలు చేసేవరకు మీ వెంటపడుతామని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ కనెక్షన్లకు మీటర్లు పెట్టమని ఒత్తిడి చేసినా మేం పెట్టలేదని,పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీలను ప్రైవేటికరణచేయలేదని మీరు ఆదానికి బిల్లులు వసూలు బాధ్యత ఇచ్చారనివినికిడి ఓల్డ్‌సిటిలో బిల్లుల కోసం వెళ్ళితే గొడవలు అవుతన్నాయో లేదో తెలుసుకోండని అదానికి ఇవ్వమని చెప్పండి ఆయన అన్నారు. బిజెపికి వ్యతిరేకంగా మాట్లాడితే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఇబ్బందిఏంది? సభలో మాట్లాడాలో మాకు తెలుసు మేం ఏం మాట్లాడాలో చెబుతారా ? అంటూ కెటిఆర్ ప్రశ్నించారు. బిజెపికి ఎనిమిది మంది ఎంపిలు ఇచ్చినట్లే ప్రజలు మీకు కూడా ఎనిమిది మంది ఎంపిలు ఇచ్చారని విభజన హామిలు ముఖ్యంగాఐటిఐఆర్ తెస్తారా చస్తాం? మీకుకూడా బాధ్యత ఉంది. మేం ఎక్కడికి వెళ్ళము ఆరుగ్యారెంటీలు అమలు చేసే వరకు నిలదీస్తాం యూనియన్ బడ్జెట్‌లో అన్యాయంపై చర్చ ఎక్కడ జరగాలి? పంజాబ్ ఎంపిలు రోడ్డు ఎక్కితే మన ఎంపిలు ఎక్కడ పోయారని కెటిఆర్ నిలదీశారు. పార్లమెంట్‌లో అక్కడ మొహం చెల్లక చర్చఇక్కడ పెట్టారు అని అన్నారు. బడే భాయ్, చోటే భాయ్ కలిసేనత ఏంజరిగింది? పార్లమెంట్‌లో తెలంగాణ పదం అక్కడ బిఆర్ఎస్ లేకపోవడం వల్లే గతంలో ఇదే అసెంబ్లీలో నిషేధించిన వాళ్లే అక్కడ నిషేధించారుఅని అన్నారు. ఎనిమిది ప్లస్ ఎనిమిది పదహారు కాదు తెలంగాణ పాలిట గుండుసున్న అని అన్నారు. బడ్జెట్ పక్క రాష్ట్రానికి ఇవ్వడం సంతోషమే కానీ మనకు ఇవ్వక పోవడం బాధకరం అని కెటిఆర్ అన్నారు . భట్టి విక్రమార్క లేచి మనకు జరిగిన నష్టంపైన ప్రజలు ఆవేదనతో ఉన్నారు. దానిపై చర్చపెడితే వారేంచేశారో చెబుతున్నారు దాని కోసం కాదు మేం చర్చపెట్టిందని అన్నారు. కెటిఆర్ స్పందిస్తూ తెలంగాణ యాచించే స్థితిలో ఉండొద్దు శాసించే స్దితిలో ఉండాలని సభలో అసలు తీర్మనాం ప్రవేశపెట్టలేదు.ఇదిచర్చ మాత్రమే. కేంద్రం నీతిమాలిన రాజకీయాల్ని ఆనాడు రాజ్‌భవన్ అడ్డుపెట్టుకొని ఆడితే మీరు కూడా మద్దతు ఇచ్చారని మన ప్రాజెక్టులకు జాతీయ హోదా ఇవ్వలేదని కేంద్రంకోసం ఎదురు చూడకుండా మేం పనిచేశామని ఆయన అన్నారు. రైల్వేకోచ్ ఫ్యాక్టరీ కోసం పోరాడినం 156 మెడకల్ కాలేజిలు దేశంలో ఇచ్చినా తెలంగాణకు ఇవ్వలేదు కానీ మేం ప్రతి జిల్లాకు ఒక కాలేజిపెట్టామని గుర్తుచేశారు. సింగరేణిలను ప్రవేట్ చేయడానికి వేలం పాటల కోసం కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పిలవగానే వెళ్ళిన డిప్యూటి సిఎం అసభలో చిరునవ్వులతో పాల్గొన్నారని కానీ మేం ఏనాడు తెలంగాణ ప్రయోజనాలకు భిన్నంగా బిజెపితో వేదిక పంచుకోలేదని కెటిఆర్ గుర్తుచేశారు. భటి విక్రమార్క లేచి కెటిఆర్ సభనుతప్పుదోవపట్టిస్తున్నారని విద్యుత్‌రంగం ప్రైవేట్‌పరంచేయబోమని కేంద్రం ఏం నష్టం చేసిందో గది చెప్పండి గత 10ఏళ్ళ చరిత్ర కాదని అన్నారు. కేంద్రంపై మాట్లాడాలంటే కెటిఆర్ భయపడుతున్నారని తీర్మానంపై మాట్లాడటానికి ఎందుకు ముందుకురావడంలేదని మీ పార్టీని ఆ పార్టీలో విలీనం చేసుకోవడానికి చీకటి ఒప్పందం చేసుకొందని అంటూ స్పీకర్ మరోఒకరికి అవకాశం ఇవ్వాలనికోరారు. కెటిఆర్ స్పందిస్తూ ఎవ్వరితో చీకటి ఒప్పందాలు చేసుకోవాల్సిన దౌర్భాగ్యంలేదని అన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 25-07-2024, గురువారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆషాఢమాసం, దక్షిణాయనం,
గ్రీష్మ ఋతువు, కృష్ణపక్షం,
పంచమి రా.1.59, పూర్వాభాద్ర సా.4.16
వర్జ్యం రా.1.09-2.38
దు.ఉ.10.12-11.04, 2) మ.3.24-4.16
శుభసమయం : ఉ.7.45-8.20
సా.4.30-5.00
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం :** శ్రమ ఫలిస్తుంది. కొత్త మిత్రులు పరిచయమై నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**వృషభం :** విందు, వినోదాలు, శుభ కార్యాలలో చురుకుగా పాల్గొంటారు. కాంట్రాక్టులు లాభిస్తాయి.

**మిథునం:** రుణాలు తీరి ఊరట చెందుతారు. ఎంత శ్రమపడ్డా ఫలితం కష్టమే.

**కర్కాటకం :** కుటుంబ సమస్యల నుండి బయటపడతారు. షేర్లు, భూముల క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు.

**సింహం:** భాగస్వామ్య వ్యాపారాలు విస్తరిస్తారు. కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**కన్య :** వృత్తి, వ్యాపారాలలో ఎదురైన ఆటుపోట్లు తొలుగుతాయి.ఆర్థిక ఇబ్బందులు ఎదురైన అధిగమిస్తారు.

**తుల :** బంధువులతో ఏర్పడిన విరోధాలు పరిష్కరించుకొంటారు. ప్రయాణాలు రద్దు చేసుకొంటారు.

**వృశ్చికం:** కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. గృహ నిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి.

**ధనుస్సు:** నూతన వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగాలలో పదోన్నతులు పొందుతారు.

**మకరం:** రుణ బాధల నుండి బయటపడతారు. గృహనిర్మాణ ఆలోచనలు నిదానంగా సాగుతాయి.

**కుంభం:** ప్రయాణాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు. బంధువుల నుండి వచ్చిన ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి.

**మీనం :** ఆరోగ్య సమస్యల నుండి బయటపడతారు. ఆర్థిక లావాదేవీలు లాభిస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## 'రైల్వే'కి రూ.5,336 కోట్లు

>> (ట్రాక్‌లు) పనులు మొత్తం వ్యయం రూ.32,946 కోట్లు కాగా తెలంగాణలో రైల్వేలో నెట్ వర్క్ వంద శాతం విద్యుదీకరించడం జరిగిందన్నారు.గత పదేళ్లలో రాష్ట్ర వ్యాప్తంగా సగటున సంవత్సరానికి 65 కిలో మీటర్ల మేర నూతన ట్రాక్ వేశామన్నారు. గత పదేళ్లలో 437 ఆర్ఓబిలు, ఆర్‌యూబీలు నిర్మించామని తెలిపారు. రాష్ట్రంలో 40 రైల్వే స్టేషన్లను అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ కింద పునరాభివృద్ధి చేస్తున్నామని మంత్రి వివరించారు. అమృత్ స్టేషన్లుగా అభివృద్ధి చేయనున్న 40 స్టేషన్ల గురించి మంత్రి వివరించారు.
అదిలాబాద్,బాసర, బేగంపేట, భద్రాచలం రోడ్, గద్వాల్, హఫీజ్ పేట, హైటెక్ సిటీ, హుప్పుగూడ, హైదరాబాద్, జడ్చర్ల, జనగాం, కాచిగూడ, కమారెడ్డి, కరీంనగర్, కాజీపేట్ జంక్షన్, ఖమ్మం, లింగంపల్లి, మధిర, బహుబూబాబాద్, బహుబూబ్‌నగర్, మలక్‌పేట్, మల్కాజిగిరి సంక్షన్, మంచిర్యాల, మెదక్, మేడ్చల్, మిర్యాలగూడ, నల్గొండ, నిజామాబాద్, పెద్దపల్లి, రామగుండం, సికింద్రాబాద్, షాద్‌నగర్,శ్రీ బాల బ్రహ్మేశ్వర జోగులాంబ, తాండూరు, ఉందానగర్, జుకురాబాద్, వికారాబాద్, వరంగల్, యాదాద్రితో పాటు యాకుత్‌పూర, జహీరాబాద్ తదితర స్టేషన్లు ఉన్నాయి.

## పేరు చెప్పకపోతే వివక్ష చూపినట్లా?

>> అసత్యమన్నారు. విపక్షాలది దారుణమైన ఆరోపణ అని తమ రాష్ట్రాలకు ఏమీ ఇవ్వలేదన్న అభిప్రాయాన్ని ప్రజల్లో కల్పించాలని ప్రతిపక్షాలు ఉద్దేశ్యపూర్వకంగా ఇలాంటి కుట్రలుచేస్తున్నాయని నిర్మలసీతారామన్ దుయ్యబట్టారు. ఆమె సమాధానంపై విపక్షాలు సభలో అసంతృప్తి వ్యక్తంచేసాయి. ప్రభుత్వ వ్యతిరేక నినాదాలుచేస్తూ సభనుంచి వాకౌట్‌చేసాయి. ఈ సందర్భంగా రాజ్యసభలోప్రతిపక్ష నేత మల్లిఖార్జున్‌ఖర్గే మాట్లాడుతూ బడ్జెట్‌లో రాష్ట్రాల మధ్య సమతుల్యత లేకపోతే అభివృద్ధి ఎలా సాధ్యపడుతుందని దీన్ని మేం తీవ్రగా ఖండిస్తున్నట్లు తెలిపారు. దీనిపై నిరసన తెలియజేస్తామని అన్నారు. ఇక సమావేశాల ప్రారంభానికి ముందు పార్లమెంట్‌ప్రాంగణంలో ఇండియా కూటమి నేతలు బడ్జెట్‌కు వ్యతిరేకంగా ఆందోళన చేపట్టారు. సమాజ్‌వాది పార్టీ అధ్యక్షుడు ఎంపి అఖిలేష్‌యాదవ్ మాట్లాడుతూ రైతులకు కనీస మద్దతుధరపై చట్టబద్ధత కల్పించాలని ఎంతోకాలంగా డిమాండ్‌చేస్తున్నామని కానీ ఈ బడ్జెట్‌లో కేంద్రం తమ మిత్రపక్షాలకు మాత్రమే మద్దతు ధర ఇచ్చిందంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

# తండాలు, గ్రామాలలో మౌలిక సదుపాయాలు కల్పిస్తాం

## పూర్తి స్థాయిలో ప్రణాళికతో ముందుకు వెళ్తాం: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్,నజులై 24 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి చెందినా లేదా చర్చించుకోవాలంటే గిరిజన నివాస ప్రాంతాలకు రవాణ సౌకర్యం, తాగునీటి సమస్య పరిష్కారం, పిల్లలు చదువుకోవడానికి పాఠశాలలు ఏర్పాటు చేసినప్పుడే నిజమైన తెలంగాణ రాష్ట్రం ఉద్దేశ్యం నెరవేరినట్లు అవుతుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. బుధవారం ప్రశ్నోత్తరాల సమయంలో పంచాయతీలు, తండాలకు సంబంధించిన అంశంపై సభ్యులు మాట్లాడిన తరువాత సిఎం మాట్లాడారు. తండాలలో అభివృద్ధి లేదని, మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. తన నియోజకవర్గంలో బొమ్మురాసిపేట అక్కడ 72 తండాలు ఉంటాయి. వాలా తండాలకు రవాణా సౌకర్యం లేదు. కానీ అవి గ్రామపంచాయతీలు మారాయని సిఎం అన్నారు. ఊరి రోడ్లు లేకపోయినా, పాఠశాల లేకపోయినా, కరెంటు లేకపోయినా వాటికి గ్రామపంచాయతీ హోదా ఇచ్చామన్నారు. అందుకే ఈ న ప్రభుత్వం నిశితంగా గమనించి, తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని తండాలలో గ్రామపంచాయతీలుగా రూపాంతరం చెందిన, గతంలో గ్రామపంచాతీలుగా ఉన్నా వాటికి తండాల నుంచి మండలానికి బిటి రోడ్లు వేయాలని మా ప్రభుత్వం సంకల్పించిందన్నారు.అదేవిధంగా అన్ని గ్రామపంచాయతీలకు తాగునీటి సౌకర్యం, విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేస్తామన్నారు. ఆదిలాబాద్ జిల్లాలోని ఐటిడిఏ



ప్రాంతాల లోని గూడాలకు మంత్రి సీతక్క తీసుకుని వెళ్లారన్నారు. నీళ్లు, కరెంటు లేవన్నారు. రాష్ట్రంలో ఏడు లక్షల ఆవాసాలకు నీటి సౌకర్యం లేదన్నారు. గ్రామపంచాయతీలలో తీర్మానం చేసి తెప్పిచామన్నారు. తమకు ప్రాథమికంగా అందించిన సమాచారం ఇది అన్నారు.తెలంగాణ అభివృద్ధి అంటే తండాలలో, గూడాలలో కనీస సౌకర్యాలను ఏర్పాటు చేసినప్పుడే తెలంగాణ అభివృద్ధి అని తమ ప్రభుత్వం భావిస్తు దన్నారు. అందుకే తండాలలో, గూడాలలో విద్యుత్ సమస్య పరిష్కారానికి, విద్య సమస్య పరిష్కారానికి, తండా నుంచి మండల కేంద్రానికి ఒక్కటైనా బిటి రోడ్డు ఏర్పాటు ఏర్పాటు చేస్తామన్నారు. మండల కేంద్రాల నుంచి జిల్లా కేంద్రాలకు మిగిలిన డబుల్ రోడ్డు పూర్తిచేయడానికి, జిల్లా కేంద్రం నుంచి రాజధానికి నాలుగులైన్ల రోడ్డు వేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. మంచి రవాణా సౌకర్యం ఏర్పాటు చేస్తామన్నారు. కష్టపడి వాహనాలు కొనుగోలు చేస్తున్నారని, సొంత ఊరికి పోవడానికి రోడ్డు బాగాలేక గుంతలలో పడి చనిపో తున్నాయని, దీనికి ప్రధాన కారణం మౌలిక వసతులు ఏర్పాటు చేయకపోవడం కారణం అన్నారు. అందువేత రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుని ఇప్పటి వరకు నిర్లక్ష్యానికి గురైన తండాలను, గూడాలను మారుమూల ప్రాంతాలను అభివృద్ధి చేయాలని భావిస్తున్నదన్నారు. రాంచరన్‌నాయక్, వంశీకృష్ణలు లేవనెత్తిన వాటిని పూర్తిగా ఏకభవిస్తున్నదని అన్నారు. పూర్తిస్థాయిలో ప్రణాళికతో ముందుకు వెళ్తుందని తెలంగాణ ప్రజలకు మాట ఇస్తున్నదన్నారు. పంచాయతీ అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటుందని పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క స్పష్టం చేశారు. బుధవారం శాసనసభ సమావేశాల్లో సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానం ఇచ్చారు. కేంద్ర గ్రాంట్స్‌ల సమానంగా రాష్ట్ర ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్లను ఇస్తుందన్నారు. రూ.5,00,000 తక్కువ ఆదాయం ఉన్నటువంటి వాటికి అదనంగా రూ.5లక్షల రూపాయల మ్యాచింగ్ గ్రాంట్‌లను విడుదల చేస్తున్నామన్నారు. ప్రతి గ్రామపంచాయతీకి ప్రత్యేకంగా కార్యదర్శులను నియమించడం జరిగిందని మంత్రి వెల్లడించారు. ప్రతి గ్రామంలో పల్లె ప్రకృతివనం, శ్మశాన వాటికలు, నర్సరీలతో పాటు వాలా ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్రంలో 6176 గ్రామ పంచాయతీలకు సొంత భవనాలు లేవని స్పష్టం చేశారు. మల్లీపర్‌పస్ వర్కర్లకు రూ.370కోట్లు విడుదల చేసామన్నారు. ఈ సందర్భంగా సభ్యులు రాంచందర్ నాయక్ మాట్లాడుతూ తండాలు, ఆదివాసీ గ్రామాలు, గూడెలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. 4000 తండాలను గ్రామపంచాయతీలు మార్చి నిర్లక్ష్యంగా వ్యవహరించింది. గిరిజన ఓట్ల కోసం మోసం చేసిందన్నారు. గిరిజన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వహించిందన్నారు. తండాల అభివృద్ధి మరిచి పోయారు. మరో సభ్యులు వంశీ కృష్ణ మాట్లాడుతూ తండాలలో రోడ్లు, విద్యుత్, రహదారి, అంగన్‌వాడీ స్కూళ్లు లేవన్నారు. సెంబరింగ్ చెప్పుకోవడం కోసం రెండు తండాలు ఉంటే రెండు గ్రామపంచాయతీలు చేశారని ఆరోపించారు. రెండు తండాలను విడగొట్టి గ్రామపంచాయతీలుగా చేశారన్నారు. ఆశ్వారేయింగ గ్రామపంచాయతీలు మార్చారన్నారు. మౌలిక సదు పాయాలు కల్పించాలన్నారు. పోడు పట్టాలు కేవలం ఓట్లకోసం ఇచ్చారన్నారు. ఆ స్థలాలకు వెళ్లాలన్నారు.



# ఆల్మట్టి నుంచి నీరు విడుదల

**బెంగళూరు,జూలై 24,ప్రభాతవార్త ప్రతినిధి :** మహారాష్ట్ర సరిహద్దుల గుండా కర్ణాటకలోని ఆలమట్టికి పెద్ద ఎత్తున వరదనీరు వచ్చిచేరుతుండటంతో ఆలమట్టి డ్యాం నుంచి బుధవారం రాత్రి 2లక్షల 25వేల క్యూసెక్కుల జలాలను నదీ పరివాహక ప్రాంతానికి విడుదలచేసినట్లు డ్యాం ఇంజనీర్లు చెప్పారు. ఇంత మొత్తంలో నీటిని నారాయణపూర్ డ్యాం నుంచి దిగువకు వదులుతామని అధికారులు చెప్పారు.ప్రస్తుతం ఆలమట్టి డ్యాం వద్ద అన్ని గేట్లను ఎత్తివేసి పెద్ద ఎత్తున జలాలను దిగువకు వదులుతున్నారు.ఇవాళ ఆలమట్టి వద్ద 519మీటర్ల మట్టానికిగాను 518మీటర్ల మట్టం కొనసాగుతోంది. నది పరీవాహక ప్రాంతంలోని గ్రామాలవాసులను అధికారులు హెచ్చరించారు.

# ప్రజలు శిక్షించినా బిఆర్ఎస్ మారలేదు

**ఆ నేతలకు మంచి బుద్ధి కలగాలని ప్రార్థిస్తున్నా!**

**అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**

**హైదరాబాద్, జూలై 24, ప్రభాతవార్త :** ప్రజలు శిక్షించినా బిఆర్ఎస్ మాత్రం మార లేదని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ రేవంత్‌రెడ్డి అన్నారు. తప్పులు చేయడం వల్లే వారిని ప్రజలు శిక్షించారని, అయినా వరిలో ఎటువంటి మార్పు రాలేదని చెప్పారు. ఇంకా భ్రమల్లోనే బతుకుతున్నారని విమర్శించారు. బిఆర్ఎస్ నేతలకు మంచి బుద్ధి కలగాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. శాసనసభలో బుధవారం ప్రశ్నోత్తరాల సమయంలో గిరిజన తండాల్లో సౌర్యాలు, ఆర్టీసీ కార్మికుల సమస్యలపై అధికారి, ప్రతిపక్ష పార్టీల సభ్యులు అడిగిన ప్రశ్నలకు సంబంధిత శాఖల మంత్రులు సమాధానాలు చెప్పారు. వీటిపై బిఆర్ఎస్ సభ్యులు హరీష్‌రావు అభ్యంతరం చెప్పారు. ఈ నేపధ్యంలో ముఖ్యమంత్రి జోక్యం చేసుకుని మాట్లాడారు. గత ప్రభుత్వ హాయంలో నిర్లక్ష్యానికి గురైన గిరిజన పంచాయితీలను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికా బద్దంగా వ్యవహరిస్తామన్నారు. బిఆర్ఎస్ హాయంలో గిరిజన తండాలను పంచాయితీలుగా మార్చారని, వీటిలో చాలా పంచాయితీలకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించ లేదని విమర్శించారు. తండాలను పంచాయితీలుగా మార్చిన తదుపరి వాటికి వసతులు కల్పించ లేదన్నారు. ఏడు లక్షల ఇళ్లకు గత ప్రభుత్వం తాగు నీరు ఇవ్వ లేదని పేర్కొన్నారు. చాలా తండాలకు రోడ్డు, విద్యుత్, రవాణా, విద్య తదితర సౌర్యాలు లేకుండా ఉన్నాయని వివరించారు..తండాలకు 100 శాతం రోడ్లు వేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. అన్ని పంచాయితీలకు తాగు నీరు, విద్యుత్ లాంటి మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. ప్రభుత్వ విద్యను మరింత బలోపేతం చేస్తామని వెల్లడించారు. తండాలలో మౌలిక సదుపాయల కల్పన చేపడతామని చెప్పారు. అన్ని తండాలకు మండల కేంద్రం నుండి బీటీ రోడ్లు వేస్తామని, విద్యుత్ సౌకర్యం కల్పిస్తామని స్పష్టం చేశారు. తడాలు, గుడాలు అభివృద్ధి చెందితేనే అసలైన అభివృద్ధి జరిగినట్లు అని తెలిపారు.

**ఆర్టీసీ, కార్మికుల శ్రేయస్సుకై కార్యాచరణ:** ఆర్టీసీ సంస్థను బతికించుకునేందుకు ప్రయత్నం చేస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. కార్మికుల శ్రేయస్సు కోసం నిర్దిష్టమైన కార్యాచరణతో తమ ప్రభుత్వం ముందుకు వెళుతోందని తెలిపారు. కార్మికులు కష్టాల్లో ఉన్నప్పుడు తమ సమస్యలను పరిష్కరించాలని 52 రోజుల పాటు ఆర్టీసీ కార్మికులు దీక్షలు చేసినా అప్పటి ప్రభుత్వం వివక్ష చూపించిందని ఆరోపించారు. ఖమ్మంలో ఒక డ్రైవరు ఆత్మ బలిదానం చేసుకన్నారన్నారు. ఇదే సమయంలో 50 మంది చనిపోయినప్పుడు సైతం పట్టించుకోలేదని తప్పుపట్టారు. ఆర్టీసీ అంశం ప్రాధాన్యతతో కూడుకున్న సమస్య అని స్పష్టం చేశారు. కుటుంబ అంతర్గత వ్యవహారాలతోనే ఆర్టీసీ కార్మిక సంఘాలను అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. కార్మిక సంఘాలను రద్దు చేసిన వారే ఇప్పుడు వాటిని గూర్చి మాట్లాడుతున్నారని, తమ ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే, మంత్రి, శాసనసభా వ్యవహారాల మంత్రిగా సుదీర్ఘ అనుభవం ఉన్న హరీష్‌రావు స్పీకర్ కుర్చీపై ఆరోపణలు చేయడం తగదన్నారు. కార్మికుల కోసం కొట్లాడింది, వాళ్లకు మద్దతు ఇచ్చింది కమ్యూనిస్టులనే ఉద్దేశ్యంతో చైర్ సిపిఐ సభ్యునికి మాట్లాడే అవకాశం ఇచ్చారని తెలిపారు. హరీష్‌రావు మాట్లాడుతుందని చట్టాలకు విరుద్ధమని వ్యాఖ్యానించారు. ఎవరు ప్రశ్న అడిగితే వాళ్లకే అవకాశం ఇవ్వాలనే రూలు లేదని తేల్చిచెప్పారు. ఒక ప్రశ్న సభలోకి వస్తే అది సభ సొంత మవుతుందన్నారు. సభలోకి వచ్చిన ప్రశ్నలు సభ్యులందరి ఆస్తి అని దానిపై అందరికీ అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. ఎవరికి మాట్లాడే అవకాశం ఇవ్వాలనేది చైర్ విచక్షణ మీద ఉంటుందని పేర్కొన్నారు. రూల్ బుక్కు గురించి బిఆర్ఎస్ అసలు విషయం తెలుసుకోవాలని సూచించారు. గతంలో ఎమ్మెల్యే తన సీటును వదిలి పక్కకు వస్తే సభ నుండి సస్పెండ్ చేశారన్నారు. గత ఆనవాయితీలను ఇప్పుడు కూడా కొనసాగించాలని వాళ్లు కోరుకుంటున్నారని తెలియ చేశారు. సభను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయ వద్దని, సభలో కొత్త సభ్యులు ఉన్నారని, వారంతా కన్ఫ్యూజ్ అయ్యే అవకాశం ఉందని సిఎం హరీష్ రావునుద్దేశించి వ్యాఖ్యలు చేశారు.

# రైతు భరోసా అమలుకు సిద్ధం,గైడ్‌లైన్స్‌పై చర్చిస్తాం

**బ్యారేజీలు సక్రమంగా నిర్మించకపోవడం వల్లే నీళ్లు వృధా**

**శాసన మండలిలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జులై24:** గోదావరి నదిలో ఫ్లడ్ లేదని, కానీ ప్రాణహితలో వరద ఎక్కువగా వస్తుందని, దీంతోనే సమస్యలు తలెత్తు ఉన్నాయని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. బుధవారం ఆయన శాసనమండలిలో మాట్లాడారు. గత ప్రభుత్వం బ్యారేజ్‌లు సక్రమంగా నిర్మించలేదని,అందుకే వివిధ ప్రాజెక్టులలో నీరు వృథా అవుతుందన్నారు. ఇష్టారీతిలో ప్రాజెక్టులకు రీడిజైన్‌లు చేసి,అస్తవ్యవస్థంగా మార్చేశారన్నారు. దీంతోనే ఇప్పుడు రైతులకు కష్టాలు వస్తున్నాయన్నారు. లక్షకోట్లు ఖర్చుపెట్టి బిఆర్ఎస్ గొప్పగా ప్రచారం చేసుకున్న కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని బ్యారేజ్‌లూ సక్రమంగా నిర్మించకపోవడం వలన నీళ్లు వృథాగా పోతున్నాయన్నారు. రైతు భరోసా అమలు చేయడం కోసం ప్రభుత్వం సిద్దంగా ఉన్నదన్నారు. రైతు భరోసాపై గైడ్‌లైన్స్ ఎలా ఉండాలనేది రెండు సభలలో చర్చిస్తామన్నారు. మరోవైపు అర్హులందరికీ రుణమాఫీ చేస్తామన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యంతో రూ.26వేల కోట్లు నిధులు వృథా అయ్యాయన్నారు. ఒక్కోవ్యవస్థను చక్కదిద్దుతూ ముందుకు సాగుతున్నామన్నారు. శాసనమండలిలో వివిధ సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానం ఇచ్చారు.



మూడుచింతలపల్లి మండలం పోతారం చౌరస్తాలోని ఓ అద్దె ఇంట్లో డ్రగ్స్‌ను పట్టుకున్న టాస్క్‌ఫోర్స్,డ్రగ్స్ కంట్రోల్ అధికారులు, వాటిని సీజ్ చేసిన దృశ్యం

# సుమారు కోటి విలువైన మెడికల్ డ్రగ్స్ పట్టివేత

**ప్రొహిబిషన్ ఎక్సైజ్,టాస్క్‌ఫోర్స్, డ్రగ్స్ కంట్రోల్ అధికారుల దాడులు**

**శామీర్‌పేట, జూలై 24, ప్రభాతవార్త:**సుమారు కోటి రూపాయల విలువ చేసే మెడికల్ డ్రగ్స్‌ను శామీర్‌పేట జోన్ ప్రొహిబిషన్,ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్, డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ అధికారులు సంయుక్తంగా దాడులు చేసి పట్టుకున్నారు. మంగళవారం రాత్రి మూడుచింతలపల్లి మండలంలోని పోతారం చౌరస్తా వద్ద ఓ అద్దె భవనంలో అస్ఫిన్ బయో ఫార్మా ప్రై.లి.పేరుతో లైసెన్స్ లేకుండ గోదామంలో డ్రగ్స్‌ను (మెడికల్ డ్రగ్స్‌ను) నిల్వ ఉంచారన్న సమాచారంతో టాస్క్‌ఫోర్స్, డ్రగ్స్ కంట్రోల్ అధికారులు దాడులు చేసి పట్టుకున్నారు. వీటి విలువ 96లక్షలు ఉంటుందని అధికారవర్గాల వారు పేర్కొన్నారు. వీటిని ఇతర రాష్ట్రాలకు, ఇతర దేశాలకు కోరియర్ ద్వారా ఓ ముఠా అమ్మకాలు జరుపుతున్నట్లు తెలుసుకుని పథకం ప్రకారం నిఘా పెట్టి పట్టుకున్నారు. వివిధ రకాల మందులను నిల్వ ఉంచి వాటిని లైసెన్స్ అంటూ లేకుండ అక్రమంగ అమ్మకాలు చేస్తున్నందున పట్టుకున్నట్లు అధికారులు పేర్కొన్నారు. అయితే జీనోమ్‌వ్యాలీ ఫార్మా కంపెనీలకు సమీపంలో ఉన్న పోతారం ప్రాంతంలో ఓ ఇంటి భవనాన్ని అద్దెకు తీసుకుని అక్రమ డ్రగ్స్ దందాను నడుపుతున్నట్లుగా సంబంధిత అధికారులు గుర్తించి దాడులు చేసి పట్టుకున్నారు. దాడులు నిర్వహించిన వారిలో డ్రగ్స్ కంట్రోల్ అధికారులు, ప్రొహిబిషన్,ఎక్సైజ్ టాస్క్‌ఫోర్సు అధికారులు ఉన్నారు. అక్రమంగా దందాను నిర్వహిస్తున్న నిందితులపై చట్టరీత్య చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు.

# అసెంబ్లీ తీర్మానం... కాంగ్రెస్, బిఆర్ఎస్‌ల పొలిటికల్ బ్లాక్ పేపర్

**కాంగ్రెస్‌తో బిఆర్ఎస్ పొత్తు, విలీనానికి సంకేతం**

**కాంగ్రెస్‌లో గులాబి గుబాళింపు వెనుక మర్మమిదే**

**కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలపై నిప్పులు చెరిగిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్**



**హైదరాబాద్,నజులై 24 ప్రభాతవార్త:** కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ పట్ల వివక్ష చూపారని నిరసిస్తూ కాంగ్రెస్, బిఆర్ఎస్, ఎంఐఎం పార్టీలు అసెంబ్లీలో తీర్మానం చేయడం దుర్మార్గం అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ మండిపడ్డారు. ఈమేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో కీలక భాగస్వామిగా ఉన్న కేంద్రాన్ని నిరసిస్తూ తీర్మానం చేయడం అంటే తల్లిపాలు తాగి రొమ్ముగుద్దినట్లుగా ఉందన్నారు. ఇది పూర్తిగా ఆత్మహత్య సదృశ్యమే అన్నారు. అసెంబ్లీలో చేసిన తీర్మానం పొలిటికల్ బ్లాక్ పేపర్ తప్ప మరొకటి కాదు. మిగుల రాష్ట్రంగా ఏర్పడిన తెలంగాణను నిండా అప్పుల్లో మంచి జీతాలివ్వడానికి డబ్బుల్లేక ఇబ్బంది పడుతున్న రాష్ట్రంలో గత 10 సంవత్సరాలుగా అంతో ఇంతో అభివృద్ధి జరిగిందంటే అది కేంద్ర ప్రభుత్వం నిధులతోనే అనే వాస్తవాన్ని విస్మరించడం బాధకరం అన్నారు. గత పది సంవత్సరాలలో తెలంగాణ అభివృద్ధికి రూ.10లక్షల కోట్ల నిధులు వెచ్చించిందనే స్పృహ లేకుండా నిందించడం విచారకరం అన్నారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మారతమే కాంగ్రెస్‌లో చేరుతున్నారని భావించాం. కానీ అసెంబ్లీలో ఈ రెండు పార్టీ కలిసి పోరాడతామంటూ ఆడుతున్న డ్రామాలను చూసిన తరువాత కాంగ్రెస్, బిఆర్ఎస్ ఒక్కటేనని అర్ధమవుతుందన్నారు. కాంగ్రెస్‌లో గులాబీ వాసనలు గుభాళిస్తున్నాయన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్‌లో బిఆర్ఎస్ పార్టీ విలీనానికి ఇది సంకేతమా? లేక పొత్తుకు సిద్దమయ్యాయా? అనే చర్చ ప్రజల్లో మొదలవ్వడంతో కేంద్రాన్ని బదనాం చేసేందుకు బిజెపి ఎంపిలు,ఎమ్మెల్యేలు ప్రతిష్టనుదెబ్బతీసేందుకు కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు 8+ 8 = గాడిద గుడ్డు అంటూ విష ప్రచారం చేస్తున్నాయన్నారు. తెలంగాణ ప్రజలు అన్ని గమనిస్తున్నారని సరైన సమయంలో ఆ రెండు పార్టీలకు కర్ర కాల్చి వాతపెట్టడం ఖాయం అన్నారు.

# అసెంబ్లీలో గుట్ట లడ్డు పంపిణీ

**హైదరాబాద్,జూలై 24,ప్రభాతవార్త:** రాష్ట్రప్రభుత్వం రుణ మాఫీ చేసిన నేపథ్యంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య యాదగిరి గుట్ట లక్ష్మీ నరసింహా స్వామి ప్రసాదం లడ్డూలను అసెంబ్లీలో పంపిణీచేశారు. ప్రజాప్రతినిధులకు అసెంబ్లీలోని సిబ్బందికి ఇతరులకు ఆయన అందించారు. లక్ష్మీ నరసింహాస్వామి కృపతో రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ చేసిందనిఅన్నారు. ఈ క్రమంలో అటు వైపు వచ్చిన మాజీ మంత్రి మల్లారెడ్డికి కూడా ఐలయ్య లడ్డు ప్రసాదాన్ని అందించారు.

# ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం ఎప్పుడు?

**ఎరియర్స్‌కు ఇచ్చిన రూ.300 కోట్ల చెక్కు ఎక్కడ?**

**శాసనసభలో బిఆర్ఎస్ నేత హరీష్‌రావు**

**హైదరాబాద్, జూలై 24, ప్రభాతవార్త:** ఆర్టీసీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం గాలికి వదిలేసిందని ప్రతిపక్ష బిఆర్ఎస్ సభ్యులు తన్నీరు హరీష్‌రావు విమర్శించారు. శాసనసభలో బుధవారం ఆర్టీసీపై జరిగిన చర్చలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఎన్నికల మేనిఫేస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చడం లేదన్నారు. ప్రభుత్వం ఏర్పడి 8 నెలలు అయినా ప్రభుత్వంలో ఆర్టీసీ విలీన ప్రక్రియపై ఎందుకు చర్యలు తీసుకోలేదని నిలదీశారు. కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుతో సమానంగా అన్ని వసతులు, సదుపాయాలు కల్పిస్తామని, పిఆర్సీ బకాయిలను వెంటనే చెల్లిస్తామని, కొత్త బస్సులు కొనుగోలు చేస్తామని, యూనియన్లను పునరుద్ధరిస్తామని హామీ



ఇచ్చిన వాటిని ఎక్కడా అమలు చేయలేదన్నారు. ఆర్టీసీలో కారుణ్య నియామకాలను కల్పించాలని డిమాండ్‌చేశారు. కొత్త బస్సుల కొనుగోలు చేయడం లేదన్నారు. పిఆర్సీ బకాయిల కింద 300 కోట్ల రూపాయల చెక్కును చూపించి కార్మికులతో ఫొటో దిగినా, ఇప్పటి వరకూ ఆ చెక్కు బస్ భవన్‌కు చేరలేదని ఎద్దేవా చేశారు. మహాలక్ష్మి పథకం కింద ఉచిత బస్సు ప్రయాణం నిమిత్తం ప్రభుత్వం చెల్లించాలన్సిన సొమ్మును విడుదల చేయడం లేదని తెలిపారు. ప్రభుత్వం బకాయిలు చెల్లించకపోవడంతో పిఎస్, సిసిఎస్ డబ్బులు మళ్లించి కార్మికులకు జీతాలు ఇచ్చిన మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. గతంలో తమ ప్రభుత్వ హయంలో ప్రభుత్వ ఉద్యోగులకు 43 శాతం ఫిట్మెంట్ ఇస్తే, ఆర్టీసీ కార్మికులకు 44 శాతం ఇచ్చామని వివరించారు. గతంలో ఆర్టీసీకి తెలుగుదేశం హయంలో 100 కోట్ల రూపాయల బడ్జెట్ పెట్టగా, కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో 200 కోట్ల రూపాయలు పెట్టారని, కానీ తమ ప్రభుత్వం 1,500 కోట్ల రూపాయలను కేటాయించిందన్నారు. అలాగే మహాలక్ష్మి పథకంతో కండక్టర్లు, డ్రైవర్లపై పని భారం, వత్తిడి పెరిగిందని, దీంతో ప్రాణాలు కోల్పోయే పరిస్థితి కూడా ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. రోజుకు 8 గంటలు పని చేయించాల్సి ఉండగా, 16 నుండి 18 గంటల పని చేయిస్తున్నారని, దీంతో వత్తిడికి లోనే వందలాది మంది కార్మికులు చనిపోతున్నారని సభ దృష్టికి తీసుకొచ్చారు. సంస్థలో డ్రైవర్ల, కండక్టర్ల నియామకం చేపట్టాలని, కొత్త బస్సులను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.

# సమాఖ్య స్ఫూర్తి దెబ్బతీసేలా కేంద్ర బడ్జెట్

**తెలంగాణపై వివక్ష, నిర్లక్ష్యం చూపిన మోడీ సర్కార్**

**దేశంలో తెలంగాణ భాగం కాదా? ఎందుకు సవతి తల్లిప్రేమ**

**అసెంబ్లీలో ఐటీ,పరిశ్రమల మంత్రి శ్రీధర్‌బాబు**

**హైదరాబాద్, జూలై 24,ప్రభాతవార్త:** కేంద్రప్రభుత్వం తెలంగాణకు ఆర్థిక కేటాయింపులు చేయడంలోను మౌళిక వసతుల కల్పనలో వివక్ష ప్రదర్శించి సమాఖ్య స్ఫూర్తిని దెబ్బతీసేలా యూనియన్ బడ్జెట్ రూపొందించిందని ఐటీ,పరిశ్రమలు, శాసనభ వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. బుధవారం కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ పట్ల చూపిన నిర్లక్ష్యంపై చర్చను ఆయన ప్రారంభిస్తూ కేంద్ర ఆర్థిక మంత్రి రెండు గంటల నిడివిలో తెలంగాణ సందర్భం వచ్చినా ఆ పదంను కూడా ఉచ్చరించలేదని శ్రీధర్‌బాబు ఆవేదన చెందారు. కోఆపరేటివ్ ఫెడరలిజం పెదాలపై ఉచ్చరిస్తూ దేశంలోని ప్రతిపక్షపాలిత రాష్ట్రాల అభివృద్ధికి సహకారం అందించడకుండా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారని శ్రీధర్‌బాబు ఆవేదన చెందారు. పునర్విభజన చట్టంలోని 35హామిలను అనేక సందర్భాలలో ప్రస్తావన చేశారు కానీ ఆంధ్రప్రదేశ్‌కు మాత్రమే లబ్ధికలిగించి మరోవైపు ఉన్న మనకు రావాల్సిన అదే చట్టంలోని ప్రయోజనాలు చర్చకు తీసుకొని



కేటాయించకపోవడంతో యావత్ తెలంగాణ సమాజం బాధతో ఉందని ఆయన అన్నారు. తెలంగాణ దేశంలోనే అతి పెద్ద ఎకనామిక్ గ్రోత్‌ఇంజన్ అని దీనిని పక్కనబెట్టి ఆర్థికపరమైన అభివృద్ధి సాధ్యంకాదని ఆయన అన్నారు. దేశంను ఫైవ్ ట్రిపులియన్ ఆర్థిక వ్యవస్థగా రూపొందించాలంటే తెలంగాణ మినహాయించి చేయడం సాధ్యం కాదని ఆయన అన్నారు.హైదరాబాద్ ఓర్వకల్ బెంగుళూర్ ఇండస్ట్రీయల్ కారిడార్ లోను మనకు అన్యాయం జరిగిందని కేవలం కొద్ది కిలోమీటర్లు మాత్రమే ఉంటుందని తెలిపారు. పూర్వోదయ ప్రణాళిక చేసి బిహార్,జార్ఖండ్ ఆంధ్రప్రదేశ్‌లను వికసిత్‌భారత్‌కింద అభివృద్ధిచేయాలనే సంకల్పం ఆహ్వానిస్తున్నామని అయితే ఇతర రాష్ట్రలను కూడా అదే స్ఫూర్తితో తీసుకోవాల్సి ఉండాల్సింది అని ఆయన అన్నారు. హైదరాబాద్‌లో ఒకే ఒక విమానశ్రయం ఉందని తెలంగాణలో మరికొన్ని విమానశ్రయాలను అభివృద్ధిచేయాలని కోరినా పట్టించుకోలేదని అన్నారు.సాగునీటి ప్రాజెక్టులకు నిధులు కేటాయించాలనికోరామని అయినా నిర్లక్ష్యం చూపారని ఆవేదన చెందారు. టూరిజం అభివృద్ధి చేయడానికి తెలంగాణలో రామప్ప, కాళేశ్వరం, యాదగిరి,కొండగట్టు, భద్రాచలం వంటి ఉన్నా బిజెపి పాలిత రాష్ట్రాలు లేదా ఎన్‌డిఏ భాగస్వామ్య రాష్ట్రాలైన బీహార్ వంటి వాటికి మాత్రమే ప్రాధాన్యత ఇచ్చారని శ్రీధర్‌బాబు దుయ్యబట్టారు.14ఫైనాన్స్ నిధులు కేటాయింపులోను,సెంట్రల్ స్కీంలలోని రాజ్యాంగ స్ఫూర్తికి భిన్నంగా వ్యవహరిస్తున్నారని శ్రీధర్‌బాబు అన్నారు. టాక్స్‌ఇన్‌సెంటివ్ ఇవ్వకుండా గత దశాబ్దకాలంగా తెలంగాణను ఇబ్బందిపెడుతున్నారని గుర్తుచేశారు. బొగ్గుగనులు సింగరేణికి కేటాంచకుండా జవహర్ నవోదయ కేంద్రవిద్యాలయాలు యూనివర్సిటులు ఇవ్వకుండా వివక్ష చూపుతున్నారని దుయ్య బట్టారు. పార్మరంగంలో హైదరాబాద్ అభివృద్ధి చెందినదని బల్క్‌డ్రగ్ పార్క్ ఇవ్వలేదని బాబు అన్నారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజనకింద 2,లక్షల 70వేల ఇళ్ళు కోరామని అవికూడా కేటాయించలేదని అవేదన చెందారు. తెలంగాణ నుంచి 8మంది బిజెపి ఎంపిలు గెలిపించినా కూడా సవతితల్లిప్రేమను మోడీ ప్రభుత్వం ప్రదర్శిస్తున్నదని అన్నారు. నీతిఆయోగ్ కూడా ప్రశంసించిన మిషన్ భగీరథకు కూడా నిధులు కోరితే వాటిని కూడా ఇవ్వలేదని ఆయన గుర్తుచేశారు. ఏడు నెలలుగా కేంద్ర మంత్రులను 21సార్లు కలిసి తెలంగాణ అభివృద్ధికోసం వినతులు ఇచ్చిన పట్టించుకోలేదని ఆయన అన్నారు. మెడికల్ డివైజ్ పార్క్, మెగాటెక్స్‌టైల్ పార్క్, వెనుకబడిన జిల్లాలకుపెండింగ్ బిల్లులు, ఇవ్వాలని కోరాం. తెలంగాణఅభివృద్ధికోసం మనం శాసనసభలో తీర్మానం చేసి కేంద్రానికి నివేదించాలని ఆయన చర్చ ఆరంభం ముందు కోరారు.

# బాదవత్ మధులతకు చెక్కు అందజేసిన గిరిజన శాఖ అధికారులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జులై24:** జేఈఈలో ర్యాంకు ద్వారా పాట్నా ఐఐటీలో సీటు సాధించి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలం గోనేనాయక్ తండాకు చెందిన విద్యార్థిని బాదావత్ మధులకు ప్రజా ప్రభుత్వం అండగా నిలిచింది. సిఎం ఆదేశాల మేరకు గిరిజన శాఖ అధికారులు విద్యార్థిని మధులత వివరాలు తెలుసుకొని మాట్లాడి,వారి కుటుంబాన్ని బుధవారం హైదరాబాద్‌కు తీసుకువచ్చారు. సచివాలయంలో గిరిజన శాఖ కార్యదర్శిశరత్ ద్వారా విద్యార్థిని మధులతకు రూ.1,51,831 చెక్కును అందజేశారు. విద్యార్థిని కోరిక మేరకు హైఎండ్ కంప్యూటర్ కొనుగోలు కోసం ఇప్పు డిచ్చిన రూ.70వేలకు అదనంగా మరో రూ.30వేలు కూడా ఇస్తామని అధికారులు హామీ ఇచ్చారు. సిఎం రేవంత్‌రెడ్డి మీడియా ద్వారా సమస్యను తెలుసుకొని మానవత్వంతో స్పందించినందుకు సంతోషంగా ఉందని విద్యార్థిని మధులత అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రీకార్ చైర్మన్ బెల్లయ్యనాయక్,గిరిజన శాఖ అధికారులు పాల్గొన్నారు.



**హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ**
ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కార్యాలయం, డివిజన్-III, బుద్ధ పూర్ణిమ ప్రాజెక్ట్ బిల్డింగ్,
# 6-1-2/1, ట్యాంక్ బండ్ రోడ్, హైదరాబాద్-500063. టెలి/ఫ్యాక్స్: 040-23450305

**సంక్షిప్త టెండరు ప్రకటన**

నిట్ నం. HMDA/DEV/EE/DIV-III/02/2024-25 తేది: 24.07.2024

డివిజన్-IIIలో ఈ క్రింది పనికి టెండర్ కోరబడుతోంది. క్ర.సం.1. ప్రదేశం : TS సెక్రటేరియట్ ఎదుట దాని ప్రాంగణంలో రాజీవ్ గాంధీ విగ్రహం యొక్క సుందరీకరణ LED వీధి దీపాలఏర్పాటుతో, అలంకార ప్రాయమైన CI పోల్స్ మరియు ఇతర విద్యుత్ పనులు. బిడ్ దాఖలుకు చివరి తేది: 30.07.2024 సా.4.00గం. వరకు. తదుపరి వివరాలకు www.tender.telangana.gov.in దర్శించండి.

DIPR.No.2060-PP/CL/Advt/1/2024-25 తేది: 24.07.2024 సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్-III, HMDA.

**హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ**
4వ అంతస్తు, స్వర్ణజయంతి కమర్షియల్ కాంప్లెక్స్,అమీర్‌పేట, హైదరాబాద్.

**HMDA చట్టం 2008 యొక్క విభాగం 15(3) క్రింద బహిరంగ ప్రకటన**

(ప్రభుత్వ మెమో నం. 14463/Plg.I(1)/2023 తేది: 07.10.2023)

G.O.Ms.No.33, MA & UD తేది: 24.01.2013 ప్రకారం ప్రభుత్వంచే ఆమోదింపబడిన నోటిఫైడ్ మాస్టర్ ప్లాన్-2031లో సూచించబడిన భూమి వినియోగానికి ఈ క్రింది డ్రాఫ్ట్ మార్పు చేయదానికి HMDA చట్టం 2008 (2008 యొక్క నెం.8 చట్టం) యొక్క సెక్షన్ 15 యొక్క సబ్-సెక్షన్ (1)చే సంక్రమించబడిన అధికారాలను వినియోగిస్తూ ప్రతిపాదించడమైనది. సంగారెడ్డి జిల్లా మరియు హత్నూర్ మండలం, కాసాల (V) వద్ద వున్న సర్వే నం.లు 319, 320 & 321 లోని స్థలం, ఎక.19-09.75 గుంటల విస్తీర్ణం (FTL/ బఫర్‌లో పడిన ఏరియా మినహాయించి) ఏదైతే ప్రస్తుతం G.O.Ms.No.33, MA & UD తేది: 24.01.2013 ప్రకారం ప్రభుత్వంచే ఆమోదింపబడి నోటిఫైడ్ మాస్టర్ ప్లాన్ MDP-2031 ప్రకారం కన్జర్వేషన్ వినియోగ జోన్‌గా గుర్తింపబడిందో అది నీటి పారుదల రెవిన్యూ డిపార్ట్‌మెంట్‌చే జారీ చేయబడిన NOC యొక్క ప్రాతిపదికన నివాస వినియోగ జోన్‌గా ప్రస్తుతం అధికారయుతంగా గుర్తించబడింది. పై వాటి వివరాలు వెబ్‌సైట్స్ http://gazette.telangana.gov.in// మరియు http://hmda.gov.in// లో అందుబాటులో ఉన్నాయి. సదరు ప్రతిపాదనలకు ఏ వ్యక్తి లేదా సంస్థ నుండి అభ్యంతరాలు/సూచనలు పరిగణించబడతాయి. వారు అభ్యంతరాలు/సూచనలను రాతపూర్వకంగా ఈ నోటీస్ ప్రచురింపబడిన తేదీ నుండి (15) పదిహేను రోజులలోపుగా MC, HMDA కు గానీ లేదా ప్రిన్సిపల్ సెక్రటరీ, MA & UD విభాగం, తెలంగాణ సెక్రటేరియట్, హైదరాబాద్ వారికిగానీ దాఖలు చేయవచ్చును.

సం/-. మెట్రోపాలిటన్ కమిషనర్ తరపున, HMDA.

DIPR No. 2053-PP/CL/Advt/1/2024-25 తేది: 24.07.2024

**ప్రసార భారతి**
(భారత దేశం యొక్క ప్రజాసేవా ప్రసార సాధనం)
ఆకాశవాణి కేంద్రం : హైదరాబాద్

**మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ యొక్క ఆవశ్యకత**

హైదరాబాద్ ఆకాశవాణి కేంద్రానికి కాంట్రాక్చుయల్ ప్రాతిపదికపై మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ అవసరమై ఉన్నారు.

ఆసక్తిగల అభ్యర్థులు ప్రసార భారతి వెబ్‌లింక్ https://applications.prasarbharati.org/ పై ఆన్‌లైన్‌లో వార్తాపత్రికలో ప్రచురణ తేదీ నుండి 15 రోజులలోపుగా, సపోర్టింగ్ డాక్యుమెంట్‌ల స్వయం ధృవీకరణ కాపీలతో సహా దరఖాస్తు చేయవచ్చును. అన్ని వివరాలు పై లింక్‌పై అందుబాటులో ఉన్నాయి.

దరఖాస్తు దాఖలు చేయడంలో ఏవైనా ఇబ్బందులు వస్తే, దాన్ని తప్పిదం యొక్క స్క్రీన్ షాట్‌తో సహా hrcpbs@prasarbharati.gov.in కు ఇ-మెయిల్ చేయవచ్చును.

వార్త

ఓర్పు చేదుగానే ఉంటుంది, దాని ఫలితం మాత్రం మధురంగా ఉంటుంది.

-రూసో

# అప్పల సాగులో అన్నీ తిప్పలే!

'తల్లి గర్భమునుండి ధనముతేడెవ్వడు, వెళ్లిపోయేటప్పుడు వెంటరాదు, లక్షాధికారైన లవణమన్నమే కానీ, మెరుగు బంగారం మింగబోడు, విత్తమార్జన చేసి విర్రవీగుటే కానీకూడబెట్టిన సొమ్ము కుడువబోడు, పొందుగా మరుగైన భూమి లోపల పెట్టి దానధర్మము లేక దాచి దాచి తుదకు దొంగలకిత్తురో, దొరలకవునో తేనె జుంటీగలీయ్యావా తెరువరులకు అని'నరసింహ శతకకారుడు ఏనాడో చెప్పాడు.ఇందులోని అర్థంపరమార్థం పట్టించుకునేవారు రానురాను తగ్గిపోతున్నారు. డబ్బు సంపాదనే ఏకైక లక్ష్యంగా జీవనం సాగించేవారి సంఖ్య రోజురోజుకు పెరిగిపోతున్నది. ఈ సంపాదన ఆరాటంలో మంచి,చెడు, నీతినియమాలుఅన్నీ వదిలేస్తున్నారు. మానవతా విలువలు, నైతిక విలువలు అడుగంటిపోతున్నాయి. అందుకే స్వాతంత్ర్యం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటిపోయినా లక్షలాదికోట్ల రూపాయలు నిరుపేదల అభ్యున్నతికి వెచ్చించినా, వెచ్చిస్తున్నా ఆ ఫలాలు చేరవలసిన వారికి ఇంకా చేరడంలేదనేచెప్పొచ్చు. ప్రభుత్వం వెచ్చిస్తున్న నిధుల్లో నాలుగోవంతు లబ్ధిదారులకు చేరినా దేశం ఎంతో అభివృద్ధిచెంది ఉండేదని, దారిద్ర్యం రూపుమాపేదని కేంద్ర పెద్దలే గతంలో సెలవిచ్చారు. నిన్న మంగళవారం పార్లమెంట్‌లో దేశ ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ నలభైఎనిమిది లక్షల ఇరవైఎనిమిది వేల కోట్ల రూపాయల బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ప్రతి యేడాది ఇంచుమించు అదేస్థాయిలో ప్రవేశపెడుతున్నారు. నిధులన్నీ వెచ్చిస్తున్నారు. అంచనా మేరకు ఆదాయం రాకపోతే అప్పులు తెచ్చిపెడుతున్నారు. అయినాఆశించిన మేరకు ఫలితాలు రావడం లేదన్నది అందరికి తెలుసు. ఆ కోట్లాది ధనం ఏమైపోతున్నదో, లోపం ఎక్కడున్నదో సామాన్యులకు అర్థం కావడం లేదు. అన్నింటికంటే ముఖ్యంగా వ్యవసాయమే ఏకైక జీవనాధారంగా అరకొర వసతులతో గ్రామాల్లోనే ఉంటూ జీవనం సాగిస్తున్న కల్లాకపటం ఎరుగని కోట్లాది మంది రైతుల పరిస్థితిఏమాత్రం ఆశాజనకంగా లేదు. ప్రకృతి కూడా రైతుపై పగబట్టినట్లు వ్యవహరిస్తున్నది. అతివృష్టి,అనావృష్టితో రైతులు అతలాకుతలమవుతున్నారు. అలాని పాలకులు వ్యవసాయంపట్ల ఏమీ చేయడం లేదని చెప్పడంలేదు.అటు కేంద్రప్రభుత్వం కానీ, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు కానీ రైతు సంక్షేమమే తమ ధ్యేయమని చెప్పుకుంటూ ఎన్నోపథకాలు ప్రవేశపెట్టి లక్షలాది కోట్లు వెచ్చించారు. నిన్నటి బడ్జెట్‌లోకూడా 1.52 లక్షల కోట్ల రూపాయలు వ్యవసాయానికి దాని అనుబంధ విభాగాలకు కేటాయించారు. సబ్సిడీతో వ్యవసాయ పరికరాలు అందించే కార్యక్రమం ఏనాటి నుంచో కొనసాగుతున్నది. రుణమాఫీ, రైతుబంధు, రైతుభరోసా లాంటి కార్యక్రమాలు తెలుగు రాష్ట్రాల్లో జరుగుతూనే ఉన్నాయి. ఇంత చేస్తున్నా ఇన్ని ప్రోత్సాహకాలు అందిస్తున్నా రైతుల పరిస్థితి ఏమాత్రం ఆశాజనకంగా లేదు. రోజురోజుకు అన్నదాత కృంగిపోతున్నాడు. ఎందుకు జరుగుతున్నది?మూలాల్లోకి ఎందుకు వెళ్లడంలేదు? అన్నింటి కంటే ముఖ్యంగా సకాలంలో రుణసహాయం అందించడంలో విఫలమవుతున్నారని చెప్పొచ్చు. అధికశాతం రైతులు ఇప్పటికీ ప్రైవేట్ వడ్డీలపైనే ఆధారపడుతున్నారు. రైతులు చేస్తున్న ప్రతి వెయ్యి రూపాయల అప్పులో సగానికిపైగా వడ్డీ వ్యాపారుల నుంచే తెచ్చుకుంటున్నారు. వడ్డీల విషయం చెప్పాల్సిన పనిలేదు.నలభై శాతం మంది రైతులకు పైగా సాధారణ వడ్డీకి అప్పులు లభిస్తుండగా 15శాతం మంది చక్రవడ్డీలకు తెచ్చుకుంటున్నారు. రైతులకు రుణ సహాయం అందించడం కోసమే ఏర్పాటైన సహకారరంగం రాజకీయ జోక్యంతో కుదేలైపోతున్నది. ఇదంతా ఒకఎత్తు అయితే వ్యవసాయరంగాన్ని నకిలీ నాసిరకం విత్తనాలు సంక్షోభంలో నెట్టివేస్తున్నాయి. వ్యవసాయానికి మూలం విత్తనాలు. ఆ విత్తనాలు నకిలీవో నాసిరకమో అయితే పంట దిగుబడి వచ్చేసమయంలో ఈవిషయం బయట పడితే అప్పటికే పెట్టుబడి, శ్రమంతా చేసిన అన్నదాతలు కుప్పకూలిపోతున్నారు. ఈ విత్తనాలే కాదు ఎరువులు, క్రిమిసంహారక మందుల్లో నాసిరకం పెరిగిపోవడంతో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. వీటిని అరికట్టడంలో పాలకులు విఫలమవుతున్నారనే చెప్పొచ్చు. ఆశ అత్యాశగా మారి దురాశగా రూపాంతరం చెందితే సమాజంపై ఎలాంటి ప్రభావం చూపుతుందో వేరే చెప్పక్కర్లేదు.ఈ పరిణామాలు లోకంపోకడ తెలియని అమాయక బక్క రైతులపై పడుతున్నది. ఈ ఆటుపోట్లను తట్టుకొని పంటలు చేతికి వచ్చినతర్వాత అమ్ముకోవడం కూడా ఇటీవల కాలంలో గగనమైపోతున్నది. గిట్టుబాటు ధర పెద్ద సమస్యగా మారింది. రైతుల సంక్షేమం కోసం ఏర్పాటు అయిన మార్కెట్ కమిటీల్లో అధికశాతం దళారుల ప్రయోజనాలను కాపాడుతున్నాయి. ఇవన్నీ ఒక ఎత్తు అయితే గత మూడు, నాలుగు దశాబ్దాలుగా వ్యవసాయరంగాన్ని పాలకులు నిర్లక్ష్యంచేశారనే చెప్పొచ్చు. మనదేశ భూభాగంలో నలభైఆరు శాతానికిపైగా వ్యవసాయోగ్యమైనదనే అంచనా. చైనా వంటి దేశాల్లో పది, పదకొండు శాతం మించిలేవు. పారిశ్రామికంగా సాఫ్ట్‌వేర్ వంటి సేవలపరంగా ఎంత అభివృద్ధిసాధించినా ఇప్పటికీ భారత్‌లోనూటికి అరవై శాతం మందికిపైగా గ్రామాల్లో వ్యవసాయంపైనే ఆధారపడి జీవిస్తున్నారు. కానీ కేంద్ర పెద్దలు అగ్రభాగంలో అధికశాతాన్ని విస్మరించి ముప్పై, నలభైశాతం ప్రజల మీదనే కేంద్రీకరిస్తున్నారనే విషయం బడ్జెట్ కేటాయింపులు పరిశీలిస్తే అర్థమవుతుంది. మొత్తం మీద రైతులకు ఖర్చుపెరిగి రాబడితగ్గి అప్పులపాలవుతున్నారు. ఇప్పటికైనా పాలకులు ఆలోచించాలి. నిజమైన భారతదేశం గ్రామాల్లో ఉన్నదని గ్రామస్వరాజ్యం సాధించిన రోజే నిజమైన స్వాతంత్ర్య ఫలాలు అందినట్లని మహాత్ముడు చేసిన ప్రవచనం నేటికీ ప్రామాణికమైనదే.

కోపం ఒక ఘనత అనుకొని, లాభం అనుకుని దానికి లొంగిపోయిన వారికి అందువల్ల కలిగే కీడు అనుభవించక తప్పదు.



-తిరువళ్లువర్

మీరు విసుగు చెందినట్టు ముఖం వ్రేలాడేస్తేనే మీరు విసుగు చెందుతారు. మీరు శక్తిని చూడగలిగితే మీరు ఉత్సాహంగా ఉండగలరు.



-సిడ్నీస్మిత్

# కౌలు రైతుకు రుణం అందేనా?

**రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా పెట్టుబడి సాయం పథకాన్ని అన్నదాత సుఖీభవ పథకంగా మార్చింది. ఇంతవరకు విధివిధానాలు ప్రకటించలేదు.కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కిసాన్ సమ్మాన్ నిధి పథకంలో రూ.6వేలు పెట్టుబడి సాయం కౌలు రైతులకు ఇవ్వలేదు. కౌలు రైతులు కాడి కిందపడవేస్తే ఆహార సంక్షోభమే. ప్రభు త్వాలు ఈ వాస్తవాన్ని గమనించాలి. అయితే ఆచరణలో అంగీకరిస్తున్న అమలులోమాత్రం అందుకు తగిన విధంగా చర్యలు ఉండడంలేదు. కౌలు రైతులు కూడా ప్రభుత్వాలు తమకు సాయం చేస్తాయని ఎదురుచూస్తే మోసపోవడం తప్ప మిగిలేదేమీ లేదు.పోరాడితేనే చట్టం వచ్చింది. పోరాడితేనే కాస్తరుణం, నష్టపరిహారం సాధించుకున్న అనుభవాలు ఉన్నాయి. కౌలు రైతుల రక్షణకు సంఘటితమే మార్గం.**

కె.శ్రీనివాస్

ఆంధ్రప్రదేశ్‌లో 25 లక్షల మంది కౌలు రైతులు ఉన్నారు. రాష్ట్రంలో సాగు భూమిలో 50 శాతంపైగాసాగు చేస్తున్నది కౌలు రైతులే. ఆహారపంటల సాగులో అత్యధిక వాటా వీరిదే. రాష్ట్రంలో వ్యవసాయాన్ని తమ భుజస్కంధాలపై మోస్తున్న అన్నదాతలైన కౌలు రైతులకు ప్రభుత్వాల నుండి సాయం అందడం లేదు. పంట పండించేది, పెట్టుబడి పెట్టేది, ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయేది, చివరకు వ్యవసాయ నష్టాలతో అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నది కూడా కౌలు రైతులే. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం కూటమి ప్రభుత్వం తమను ఆదుకుంటుందని కౌలు రైతులు ఎదురుచూస్తున్నారు. గత వైసిపి ప్రభుత్వం కాలంలో కౌలు రైతులకు అన్యాయం జరిగింది. పాత కౌలు చట్టాలను రద్దు చేసి 2019 పంట సాగుదారు హక్కు చట్టం తీసుకువచ్చింది. ఈ చట్టంలో పొందుపరిచిన నిబంధనలు కౌలు రైతుల పాలిట శాపంగా మారాయి. 11నెలలకు సంబంధించి కౌలు ఒప్పంద పత్రాలపై భూయజమాని సంతకం చేస్తేనే కౌలు రైతులకు పంట సాగుదారు హక్కు పత్రాలు (సిసిఆర్ కార్డులు) ఇస్తామని చెప్పడంతో గత ఐదు సంవత్సరాలుగా కౌలు రైతులకు ప్రభుత్వ గుర్తింపు లభించలేదు. అరకొరగా పంట సాగుదారు హక్కుపత్రాలు ఇచ్చి చేతులు దులుపుతున్నారు. ప్రకృతి వైపరీత్యాల సందర్భంగా దెబ్బతిన్న పంటలకు ఇచ్చిన ఇన్‌పుట్స్ సబ్సిడీ కానీ, పంటల బీమా పరిహారం కానీ కౌలు రైతులకు దక్కలేదు. ఈ నేపథ్యంలోనే రాష్ట్రంలో కౌలు రైతుల ఆత్మహత్యలు పెరిగాయి. ప్రస్తుత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జనసేన అధినేత ఆత్మహత్యలు చేసుకున్న కొంతమంది కౌలు రైతు కుటుంబాలకు కుటుంబానికి లక్ష రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం అందించారు. ప్రకృతి వైపరీత్యాలను సైతం లెక్కచేయకుండా పంటల సాగులో పోరాడుతూ మెరుగైన దిగుబడులు సాధిస్తున్న కౌలు రైతులు తమ హక్కులను సాధించుకోవడంలో వెనుకబడిపోతున్నారు. ప్రభుత్వాలు తమను ఆదుకుంటాయని ఆశతో ఎదురు చూస్తూ మోసపోతున్నారు. 2014లో అధికారంలో ఉన్న చంద్రబాబు ప్రభుత్వం రైతు రుణమాఫీ పథకాన్ని అమలు చేసింది. అయితే రైతుల రుణాలను పూర్తిగా మాఫీ చేస్తానని హామీ ఇచ్చి అమలులో అనేక కొర్రీలు పెట్టి రైతు రుణమాఫీని కుదించింది. రూ.50వేల వరకు ఒకే విడతగా మాఫీ చేసి, ఆపై రూ.1.5 లక్షల వరకు ఐదు విడతలుగా రుణమాఫీ చేస్తానని చెప్పి మూడు విడతలు మాత్రమే రుణమాఫీ అమలు చేసింది.చంద్రబాబు ప్రభుత్వం చేసిన ఈ రుణమాఫీలో రైతు మిత్ర, జాయింట్ లయబులిటీ గ్రూపుల ద్వారా కౌలు రైతులు తీసుకున్న రుణాలకు రుణమాఫీ పథకం అమలు కాలేదు. సర్వే నెంబరు ప్రాతిపదికన రుణమాఫీ పథకాన్ని అమలు చేశారు. 95 శాతం మంది భూ యజమానులు తమ భూములను కౌలుకు ఇచ్చిన తామే పంటలు సాగు చేసినట్లుగా పంట రుణాలు బ్యాంకుల ద్వారా తీసుకుంటున్నారు. చంద్రబాబు ప్రభుత్వం అమలు చేసిన సర్వే నంబరు నిబంధనతో పంటలు సాగు చేయని భూ యజమానుల రుణాలే మాఫీ అయ్యాయి. కౌలు రైతులకు మొండిచేయి మిగిలింది. రుణ మాఫీ కోసం కౌలు రైతులు ఎదురుచూడటంతో అపరాధ వడ్డీతో అప్పు తడిసిమోపడయింది. బ్యాంకర్లు కౌలు రైతులను నానా రకాలుగా ఇబ్బందులకు గురిచేసి వన్‌టైం సెటిల్మెంట్ పేరుతో తిరిగి అప్పులు కట్టించుకున్నారు. ప్రస్తుతం ఓటిఎస్ పేరుతో ఐదారు సంవత్సరాలుగా కౌలు రైతులకు బ్యాంకులు అప్పులు ఇవ్వడం లేదు. గత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కూడా కౌలు రైతుల సంక్షేమాన్ని విస్మరించింది. ఈ ప్రభుత్వం తీసుకువచ్చిన పంటసాగుదారు హక్కు చట్టం



తో కౌలు రైతులు పెనంనుండి పొయ్యిలో పడ్డారు. అంతకు ముందు తీసుకున్న పంట రుణాలే తప్ప వైసీపీ ప్రభుత్వ కాలంలో కౌలు రైతులకు అదనంగా రుణం వచ్చింది ఏమీ లేదు. 2020-21లో రూ.1054 కోట్లు, 2021-22లో రూ.1744కోట్లు,2022-23లో రూ.1566కోట్లు, 2023-24లో రూ.1676 కోట్లు కౌలు రైతులకు పంట రుణాలు ఇచ్చినట్లుగా బ్యాంకర్లు లెక్కలు చెబుతున్నారు. ఆచరణలో ఇవన్నీ గతంలో తీసుకున్న పంటరుణాలను రెన్యువల్ చేసుకున్నవే. 2024-25కు రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమావేశంలో కౌలు రైతులకు రూ.4వేలకోట్లు రుణ లక్ష్యాన్ని నిర్దేశించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో వ్యవసాయ రంగానికి రూ. 2.64 లక్షల కోట్లు రుణలక్ష్యం కాగా ఇందులో రూ.1.66 లక్షల కోట్లు పంట రుణలక్ష్యంగా ప్రకటించారు. రాష్ట్రంలో 50 శాతం భూములు సాగుచేస్తున్న కౌలు రైతులకు రూ. 4వేల కోట్లు ప్రకటించి గొప్ప కేటాయింపులుగా ప్రచారం చేసుకుంటున్నారు. ఇది మొత్తంపంట రుణలక్ష్యంలో కేవలం 3.5 శాతం మాత్రమే. రిజర్వు బ్యాంకు మార్గదర్శకాల ప్రకారం ఎటువంటి హామీ లేకుండా రూ.1.5 లక్షల వరకు పంట రుణాలు ఇచ్చే అవకాశం ఉంది. ఇటీవల జరిగిన ఏలూరు జిల్లా అభివృద్ధి సమీక్ష సమావేశంలో రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి మాట్లాడుతూ భూ యజమానితో సంబంధం లేకుండా కౌలు రైతులకు బ్యాంకుల్లో రుణాలు ఇవ్వాలని, జిల్లా రుణప్రణాళిక రూ.7,300కోట్లలో జిల్లాలో 75శాతం భూములు సాగుచేస్తున్న కౌలు రైతులకు పంట రుణ లక్ష్యాన్ని రూ. 250 కోట్ల నుండి రూ.2వేల కోట్లకు పెంచాలని ఆదేశాలిచ్చారు. కౌలు రైతులకు పంట సాగుదారు హక్కు పత్రాలు మాత్రం భూ యజమాని అంగీకారం లేకుండా ఇవ్వడం లేదు. గత ప్రభుత్వంలో ఇచ్చినట్లుగానే రైతు సేవా కేంద్రాల ద్వారా కౌలు ఒప్పంద పత్రాలపై భూయజమాని సంతకాలు సిసిఆర్ కార్డులు ఇస్తున్నారు. భూయజమాని పట్టాదార్ పాస్ పుస్తకం జిరాక్స్‌లు అడుగుతున్నారు.భూ యజమాని అనుమతి లేకుండా కౌలు రైతులకు గుర్తింపుకార్డులు ఇస్తేనే బ్యాంకుల్లో రుణం పొందడానికి వీలవుతుంది. బ్యాంకర్లు ఒక సర్వే నెంబర్‌పై ఒకరికి మాత్రమే పంట రుణం ఇవ్వాలని నిబంధన ఉందని, అదే సర్వే నెంబర్‌పై మరొకరికి కౌలు రైతుకు రుణం ఇవ్వడం సాధ్యం కాదని చెబుతున్నారు. ఈ పరిస్థితుల్లో భూ యజమానులకు ఇస్తున్న పంట రుణాలను పంటేతర రుణాలుగా మార్చాల్సిన అవసరంఉంది. పంటరుణాలు మాత్రం వాస్తవ సాగుదారులకే ఇచ్చేలా నిబంధనలు మార్చాలి. 2019పంట సాగుదారుహక్కు చట్టంలో మార్పులు తీసుకురాకుండా ముఖ్యమంత్రి చెప్పినా, మంత్రి చెప్పినా కౌలు రైతులకు న్యాయం జరిగే పరిస్థితి లేదు. కౌలు రైతులకు అనుకూలంగా చట్టంఉన్నప్పుడే కార్డులు అందలేదు. భూయజమానుల ఇష్టాయిష్టాలకు వదిలేస్తేకౌలు రైతులకు గుర్తింపు కార్డులు అందే పరిస్థితి లేదు. 2011 భూ అధీకృత సాగుదారు చట్టం కానీ, 2019 పంట సాగు ద్వారా హక్కు చట్టం కానీ భూ యజమానుల భూమి హక్కుకు పూర్తి గ్యారెంటీ కల్పించాయి. అయితే భూమి కోల్పోతామని భూ యజమానులు భయపడుతున్నట్లుగా చిత్రీకరిస్తున్నారు. వాస్తవం ఇది కాదు. పంటలు సాగు చేయకుండా కౌలుతో పాటు పంట రుణాలు,నష్టపరిహారాలు, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఇస్తున్న పెట్టుబడి సాయం, ఇతర వ్యవసాయ సబ్సిడీలు పొందుతున్న భూ యజమానులు వాటిని కోల్పోతామని మాత్రమే భయపడుతున్నారు. కౌలువ్యవసాయం చేస్తున్న కౌలు రైతుకు ఆచరణలో గడ్డికూడా మిగలడం లేదు. రైతుగా గుర్తింపు పొందవచ్చు. కాస్త అప్పు పుడుతుంది అని మాత్రమే కౌలు వ్యవసాయం చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యామ్నాయ ఉపాధి మార్గం లేక అనివార్యంగా కౌలు వ్యవసాయం చేయవలసి వస్తోంది. చివరికి అప్పులు,ఆత్మహత్యలే బహుమానంగా మిగులుతున్నాయి. ప్రభుత్వాలు కౌలు రైతులకి చేసే మేలు చాలా తక్కువ. ప్రచారం మాత్రం చాలా ఎక్కువగా చేసుకుంటున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా పెట్టుబడి సాయం పథకాన్ని అన్నదాత సుఖీభవ పథకంగా మార్చింది. ఇంతవరకు విధివిధానాలు ప్రకటించలేదు.కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కిసాన్ సమ్మాన్ నిధి పథకంలో రూ.6వేలు పెట్టుబడి సాయం కౌలు రైతులకు ఇవ్వలేదు. కౌలు రైతులు కాడి కిందపడవేస్తే ఆహార సంక్షోభమే. ప్రభుత్వాలు ఈ వాస్తవాన్ని గమనించాలి. అయితే ఆచరణలో అంగీకరిస్తున్న అమలులో మాత్రం అందుకు తగిన విధంగా చర్యలు ఉండడం లేదు. కౌలు రైతులు కూడా ప్రభుత్వాలు తమకు సాయం చేస్తాయని ఎదురుచూస్తే మోసపోవడం తప్ప మిగిలేదేమీ లేదు.పోరాడితేనే చట్టం వచ్చింది. పోరాడితేనే కాస్తరుణం, నష్టపరిహారం సాధించుకున్న అనుభవాలు ఉన్నాయి. కౌలు రైతుల రక్షణకు సంఘటితమే మార్గం.

# సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు 2030కి సాధించగలమా!

డి.జె.మోహన్‌రావు

నీతి ఆయోగ్ సుస్థిర అభివృద్ధి లక్ష్యాల (యస్డిజి) ఇండియా ఇండెక్స్ 2023-24ని విడుదల చేసింది. ప్రపంచ వ్యాప్తంగా ఎదురుగాలులు ఉన్నప్పటికీ భారతదేశం సుస్థిర అభివృద్ధి లక్ష్యాలదిశగా పురోగమిస్తోందనిపేర్కొంది.ఇండియా ఇండెక్స్ అనేది సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై జాతీయ పురోగతిని కొలవడానికి ఉపయోగించే ప్రధాన సాధనం. సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు అనేవి 2030 నాటికి ప్రపంచంలోని బహుముఖ రంగాలలో పేదరికాన్ని రూపుమాపడానికిసమస్త విశ్వ శ్రేయోసమృద్ధి కోసం ఒక సమానమైన, న్యాయమైన, సురక్షితమైన ప్రపంచాన్ని రూపొందించడానికై తీసుకొన్న ఒక దృఢమైన సార్వత్రిక ఒప్పందం. మన ప్రపంచాన్ని రూపాంతరం చేయడంలో ఈ 17సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు, 169 నిర్దేశిత లక్ష్యాలు ఒక భాగం. సుస్థిర అభివృద్ధి కొరకు 2030 అజెండా 2015 సెప్టెంబరులో జరిగిన చారిత్రాత్మక ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమ్మేళనంలో 193 సభ్యరాజ్యాలచే స్వీకరించబడి 2016జనవరి 1వ తేదీ నుండి అమలులోకి వచ్చింది. ఐక్యరాజ్యసమితి నిర్దేశించిన లక్ష్యాలను ప్రతిపాదికగా తీసుకొని నీతి ఆయోగ్ రాష్ట్రాలను, కేంద్రపాలిత ప్రాంతాలను మదింపు చేస్తుంది. ఈ పదిహేడు లక్ష్యాల్లో పేదరికాన్ని నిర్మూలించడం, ఆకలి బాధలను నివారించి ఆహార భద్రతను కల్పించి పోషకత్వాన్ని మెరుగుపర్చడం, ఆరోగ్య సంరక్షణ జీవన ప్రమాణాలు పెంపు, నాణ్యమైన లింగ సమానత్వంసాధించి మహిళా సాధికారతను పెంపొందిచడం,అందరికీ తాగునీటి వసతినికల్పించడం, పారిశుద్ధ్యాన్ని పెంపొందించడం, అందరికీ అందుబాటులో ఉండే విధంగా చౌకగా సుస్థిర శక్తివనరులు అందించడం, గౌరవప్రదమైన ఉపాధి ఆర్థిక వృద్ధి, పరిశ్రమలు ఆవిష్కరణలు మౌలిక సదుపాయలు, అసమానతల తొలగింపు, సుస్థిర నగరాలు సమూహాలు, బాధ్యతాయుతమైన వినియోగం ఉత్పత్తి, వాతావరణ పరిరక్షణ, సముద్ర జలజీవుల పరిరక్షణ, నేలపై జీవుల పరిరక్షణ, శాంతి న్యాయం బలమైన వ్యవస్థలు, లక్ష్యాల సాధనకు భాగస్వామ్యాలు ఉన్నాయి. భారతదేశం మొత్తంస్కోరు 2018లో 57నుండి 2020-21లో 66కి, 2023-24లో 71కి పెరిగింది. ఇండెక్స్ 2020-21, 2023-24 నివేదికల మధ్య పురోగతిని వేగవంతం చేయడంలో మనదేశం గణనీయమైన చర్యలు తీసుకుంది. పేదరికాన్ని నిర్మూలించడం, గౌరవప్రదమైన ఉపాధి, ఆర్థికవృద్ధి, వాతావరణ పరిరక్షణలలో గణనీయమైన పురోగతి కనిపించింది. ఇవి ఇప్పుడు ఫ్రంట్ రన్నర్ (65-99 మధ్య స్కోర్) విభాగంలో ఉన్నాయి. వీటిలో గోల్ వాతావరణ పరిరక్షణ అత్యంత అభివృద్ధిని చూపింది. దీని స్కోరు 54 నుండి 67కి పెరిగింది. లక్ష్యం పేదరికాన్ని నిర్మూలించడం స్కోరు 60 నుండి 72కి పెరిగి తర్వాత స్థానంలో నిలిచింది. ఈ ఇండెక్స్ 2023-24 అన్ని రాష్ట్రాలలో ఒకటి నుండి ఎనిమిది పాయింట్ల వరకు మెరుగై మొత్తం స్కోర్‌లో పెరుగుదలను చూపింది. స్కోరు మెరుగుదలలో అసోం, మణిపూర్, పంజాబ్, పశ్చిమబెంగాల్, జమ్మూకాశ్మీర్ రాష్ట్రాలు అగ్రస్థానంలో ఉన్నాయి. వీటిలో ప్రతి ఒక్కటి 2020-21 నుండి 8 పాయింట్ల సానుకూల మార్పును సాధించాయి. 2020-21 నివేదిక స్కోర్ 22తో పోలిస్తే ఈసంవత్సరం 32 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు 65నుండి 99 మధ్య స్కోర్ చేశాయి. ముఖ్యంగా 10 కొత్త రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు ప్రముఖ విభాగంలో ఉన్నాయి.వీటిలో అరుణాచల్‌ప్రదేశ్, అసోం, ఛత్తీస్‌గడ్, మధ్యప్రదేశ్,మణిపూర్, ఒడిశా,రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్, దాద్రా, నగర్‌హవేలీ, డామన్ డాయ్యులున్నాయి. రాష్ట్రాల వారీగా చూస్తే కేరళ 79, తమిళనాడు 78, గోవా77, హిమాచల్‌ప్రదేశ్ 77, పంజాబ్ 76పాయింట్లతో ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు 74 పాయింట్లతో పది, పదకొండు స్థానాల్లో ఉన్నాయి.ఆహారం, పోషకాహార భద్రత, ఆరోగ్యం, విద్య, విద్యుదీకరణ, అందరికీ గృహాలు, పారిశుధ్యం, స్వచ్ఛమైన వంట ఇంధనం వంటి వాటిపై ప్రభుత్వం దృష్టి సారించడం సంస్కరణలకు గణనీయంగా దోహదపడింది.

## ప్రజావాక్కు



### ప్రజలకు అన్నీ తెలుసు!

రాష్ట్ర ముఖ్యమంత్రి వైకాపా అక్రమాలు ప్రజలకు తెలియాలిఅంటూ ప్రతిసమావేశంలో చెబుతున్నారు. వైకాపా అక్రమాలు తెలిసే ప్రజలు వైకాపాను ఎన్నికల్లో తిరస్కరించారు. గత అయిదు సంవత్సరాలుగా మీడియాలో వైకాపా అక్రమాలపై పలు కథనాలు ఆధారాలతో సహా ప్రచురించారు. ఇంకా వెలుగుచూస్తూనే ఉన్నాయి.ఆ అక్రమాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, దోచుకున్న ప్రజల సంపదను రాబట్టాలని ప్రజలు కోరుతున్నారు. ఇంకా ముఖ్యమంత్రి ప్రతి రోజూ పాత చింతకాయ పచ్చడిలా ప్రజలకు తెలియాలి అనడం అర్థరహితం. ప్రభుత్వం ప్రజాధనానికి ధర్మకర్త. రాష్ట్రంలో చట్టాలే కాదు, కనీసం సీసీ కెమెరాలు కూడా పనిచేయడంలేదు. ప్రభుత్వ కార్యాలయాలలో ఫైళ్ల తగలబడుతున్నాయంటే ప్రభుత్వ అసమర్థతకు అద్దంపడుతున్నది. కేవలం అభివృద్ధి సంక్షేమమే కాదు, ప్రజలు సుపరిపాలన కోరుకుంటున్నారు.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిలా

### విరుద్ధ నిర్ణయం

గ్రాట్యుటీ చెల్లింపు సవరణ చట్టం 2018 నుండి అమలులోకి వచ్చింది. ఈ సవరణ ప్రకారం గ్రాట్యూటీ చెల్లింపును పది లక్షల గరిష్ట పరిమితి నుండి 20లక్షలకు గరిష్ట పరిమితికి పెంచారు.కానీ కేంద్రప్రభుత్వ నిర్ణయం ప్రకారం పెంపుదల చేసినగ్రాట్యుటీ చెల్లింపులను 2016 నుండి కేంద్రరాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు, 2017 నుండి పబ్లిక్ సెక్టార్ అధికారులకు, 2018నుండిఇతరఉద్యోగులకు వర్తింప చేస్తున్నారు. దీని ప్రకారం 2017 నుండి కోల్ ఇండియా సింగరేణి రిటైర్డ్ అధికారులకు 2018 నుండి రిటైర్డ్ ఉద్యోగులకు పెంచిన గ్రాట్యుటీ 20 లక్షలు వర్తింప చేస్తున్నారు. ఈ నిర్ణయం భారత రాజ్యాంగ సహజ సూత్రాలకు విరుద్ధంగా ఉంది.

-దండంరాజు రాంచందర్‌రావు, హైదరాబాద్

### స్మితా సబర్వాల్ వ్యాఖ్యలు సరికాదు

ఒకబాధ్యతగల ఆఫీసర్‌గా ప్రభుత్వయంత్రాంగంలో ఉన్న స్మితాసబర్వాల్ దివ్యాంగుల రిజర్వేషన్ల గురించి అలాగే వారు సివిల్ సర్వీసెస్‌కి అర్హులు కారు అని ఆమె చేసిన మాటలుసిగ్గుచేటు. వ్యవస్థలో జరిగిన ఒకతప్పును దృష్టిలో పెట్టుకొని పూర్తిగా వ్యవస్థని నిందించడం వికలాంగులపట్ల వివక్షతను చూపడమనేది అజ్ఞానమని చెప్పాలి.

-ముక్కపల్లి సాగర్, సిద్ధిపేట జిల్లా

### ఇది ప్రభుత్వ వైఫల్యమే!

మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఫైళ్లదహనం ప్రభుత్వ ఉదాసీనతకు, వైఫల్యానికి అద్దంపడుతుంది.మూడు సంవత్సరాల క్రితం నెల్లూరు కోర్టులో ఫైళ్ల దొంగతనం, దాని ఆచూకీ, ఇంతవరకు తేలని వైనం, ఆ దొంగతనం వెనుక ఎవరు ఉన్నారన్న విషయాన్ని పాలకులు విస్మరించడం ఆశ్చర్యంగా ఉంది. అలాగే ఇరవై రోజుల క్రితం విజయవాడలో కూడా కాలుష్య నియంత్రణమండలి,మైనింగ్‌శాఖకు చెందినఫైళ్లను తగల బెట్టారు. ఇంకా పలుశాఖల్లో కీలక దస్త్రాలు కనపడని వైనాలు వెలుగు చూస్తున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా సీసీ కెమెరాలు పని చేయకున్నా పట్టించుకునే నాధుడేలేడు.పరిస్థితి తీవ్రతను గుర్తించకపోవడం మంత్రుల వైఫల్యంగానే భావించాలి. ఇదేపరిస్థితి కొనసాగితే మంత్రులు,ప్రభుత్వం కూడా అభాసుపాలవుతుంది.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### పెనాల్టీ వేయాలి

పర్యావరణ రక్షణ,శుభ్రత అని ఎంతోగొప్పగా అందరూ మాట్లాడుతూ ఉంటారు. కానీ ముఖ్యంగా కెపిహెచ్‌బి కాలనీలో ఏ ప్లాట్‌లో ఏపని చేసినా అంటే డ్రైనేజీ బాగు చేయించినా, పెయింట్స్ వేయించినా, వాటర్‌పైపులు బాగు చేసే సందర్భంలోనైనా రోడ్లను అడ్డగోలుగా తవ్వేసి వాటిని అలాగే వదిలేసిన సందర్భం అయినా,యధేచ్ఛగా తీసేసిన వేస్ట్ మెటీరియల్ అలాగే రోడ్లపై వదిలేయడం వల్ల ఎంతో దుర్వాసనాలతోపాటు ఈ వర్షాకాలంలో పరిస్థితి మరీ దిగజారుతోంది. కఠిన నిర్ణయాలు ఒక్కోసారి మంచి ఫలితాలు ఇస్తాయి. ఇలా వేస్టేజీ రోడ్లపై వేసే వారికి పెనాల్టీ వేయాలి.

-గార్లపాటి సీతారామయ్య, హైదరాబాద్

### విద్యకు నిధులు తగ్గింపు సరికాదు

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ వార్షిక బడ్జెట్‌లో విద్యారంగానికి నిధులను భారీగా తగ్గించారు. గత ఆర్థిక సంవత్సరంలో రూ.1.29లక్షల కోట్లు కేటాయించగా ఈసారి మరింత పెంచి నిధులను కేటాయించాల్సిందిపోయి రూ.9వేల కోట్లు తగ్గించి రూ.1.20 లక్షల కోట్లు మాత్రమే కేటాయించడం సరికాదు.విశ్వవిద్యాలయాల నిధుల సంఘం నిధుల్లో భారీగా కోత పడింది. గతయేడాది బడ్జెట్‌లో రూ.6,409 కోట్లు కేటాయించగాఈసారి కేవలం రూ.2,500 కోట్లు మాత్రమే ప్రతిపాదించారు. అంటే 61 శాతం నిధులు తగ్గిపోయాయి. ఈ నిర్ణయం యూనివర్సిటీ పరిశోధన విభాగంపైప్రభావం చూపనుంది.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి,నెల్లూరుజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# వసతి గృహ విద్యార్థుల గోస పట్టేదెవరికి?

లకావత్ చిరంజీవి

తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోని మండలాల్లో ఉన్న టువంటి సంక్షేమ హాస్టల్‌లో గురు కులాల్లో ఉన్నత స్థాయిలో ఎదగాలనే లక్ష్యంతో విద్యనుఅభ్యసిస్తున్న విద్యా ర్థిని, విద్యార్థులు సంక్షేమ హాస్టళ్లలో, గురుకులాల్లో విద్యార్థులు అనేకమైన గోస పడుతుంటే పట్టేదెవరికి అనిఆందోళన చెందుతున్నారు. ఈ విద్యా సంవత్సరం ప్రారంభమై సుమారు నెల రోజులు గడుస్తున్నా పట్టించుకు నే వారు లేరని చెప్పవచ్చు. తెలంగాణ రాష్ట్రంలోని గడిచిన కాలంలో వివిధ ప్రాంతాల్లో జరిగిన ఘటనలో కొన్ని మర ణాల వల్ల విద్యార్థులు భయపడుతున్నారు. పౌష్టికాహార లోపం, రక్తహీనత, ఇతరత్రా అనారోగ్య సమస్యలు క్షేత్ర స్థాయిలో కొరవడిన ఉన్నతాధికారులు పర్యవేక్షణ లేనట్టే వ్యవహరిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి సంక్షేమ హాస్టళ్లలో, ఆశ్రమ పాఠశాలలో, కస్తూర్బా గాంధీ గురుకుల విద్యాలయాల్లో, మోడల్ స్కూల్లో, వసతి గృహాల్లో ఇది జరుగుతున్న పరిస్థితి.లక్షలాది మంది పేద, మధ్య తరగతి విద్యార్థినీ విద్యార్థులు చదువుకునే ఈ గురుకులాల్లో, వసతి గృహాల్లో విద్యార్థులు అనేక రకాల సమస్యలతో సతమతమవుతుంటే పట్టించుకునే వారు ఎవరిని విద్యార్థులు అడుగుతున్నారు. ముఖ్యంగా ఈ మధ్యకాలంలో ఒక వసతి గృహంలో బాలిక విద్యాలయంలో విద్యార్థిని సూసైడ్ చేసుకున్నా సంబంధిత అధికారులు స్పందించకపోవడం దారుణం. బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవడంలో జిల్లా స్థాయి యంత్రాంగం వెనుక అడుగు వేశారని అంటున్నారు. రాత్రి సమయంలో బాలికల విద్యాలయంలో విద్యార్థినీలు అదృశ్యంకావడం చర్చనీయాంశమైంది. కానీ బాలికల విద్యాలయం సిబ్బంది స్పందించడంతో విద్యార్థినీలు ప్రత్యక్షం కావడంతో పాఠశాల సిబ్బంది, అధికారులు ఊపిరిపీల్చుకున్నారు. జిల్లాస్థాయి అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని చెప్పవచ్చు.ఎస్సీ వసతి గృహాలలో పరిస్థితి మరీ అధ్వాన్నంగా మారుతుంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వార్డెన్లు స్థానికంగా ఉండాలి. కానీ కొన్ని చోట్ల మాత్రం అసలుకే ఉండరు. ఇంకొన్ని చోట్ల పట్టణాల నుండి జిల్లాకేంద్రాల నుండి అప్అండ్‌డౌన్ చేస్తుంటారు. రాత్రి సమయంలో మాత్రం అసలుకే ఉండరు. కనీసం వాచ్‌మెన్ కూడా కనబడరు.వార్డెన్లు కూడా అందుబాటులో ఉండరు. పట్టణాలకే పరిమితం కావడంతో విద్యార్థులు సమస్యలు ఎవరికి చెప్పుకోలేక ఇబ్బందులుపడుతున్నారు. అదే విధంగా ఎస్సీ,ఎస్టీ, బిసి వసతి గృహాలలో బాలికల,



బాలుర వసతి గృహాలలో ఆయా శాఖల అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో, మండలస్థాయి అధికారులు తనిఖీలు నిర్వహించకపోవడంతో, వార్డెన్లు స్థానికంగా ఉండకపోవడంతో ఇదే అదునుగా భావించిన వర్కర్లు మేమే రాజులంటూ వండిందే తినాలని విద్యార్థులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. గత సంవత్సరం గురుకులాల్లో వసతిగృహాల్లో కులషిత ఆహారం తినడం వలన ఎంతో మంది విద్యార్థులు అనారోగ్యం బారినపడ్డారు. వసతి గృహాలకు వెళ్లాలంటే విద్యార్థిని, విద్యార్థులు భయపడే పరిస్థితి ఏర్పడుతున్నది. అంతేకాదు తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను వసతి గృహాలకు పంపేందుకు వెనుకాముందు ఆలోచిస్తున్నారు. అదేవిధంగా అపరిశుభ్రమైన పరిసరాలతో సీజనల్ వ్యాధులు అంటూ విషజ్వరాలు చుట్టుముట్టి తరచూగా అనారోగ్యాల బారినపడుతున్నారు. ఏ చిన్న జ్వరం, జలుబుతో ఇబ్బందులు పడ్డా తల్లిదండ్రులే ఆందోళన చెందవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. ఎందుకంటే ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో కిందస్థాయి సిబ్బంది విద్యార్థుల సంక్షేమాన్ని గాలికి వదిలేస్తున్నారన్న మాటలు నిజమన్నట్టు వినిపిస్తున్నాయి. కొన్నిచోట్ల వసతి గృహాలు, గురుకులాల భవనాలు శిధిలావస్థకు చేరుకున్నా అటువంటి వాటిని పట్టించుకునేవారు లేరని గట్టిగానే చెప్పవచ్చు. అలాగే కొన్ని చోట్ల విద్యార్థులకు అనుగుణంగా సరిపడా మరుగుదొడ్లు లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొన్ని వసతి గృహాల్లో విద్యార్థులకు తాగునీరు కూడా బయట నుండి విద్యార్థులే మోసుకొచ్చే పరిస్థితి ఏర్పడుతుంది. పలు వసతి గృహాలకు, గురుకులాలకు కంచె లేకపోవడంతో కొన్ని జంతువులు స్వైర విహారం చేస్తూ కనిపిస్తున్నాయి. ఏదైనా చిన్నపాటి జ్వరం వచ్చినా, విద్యార్థులకు మందుగోలిని ఇచ్చే నాథుడే కరవవుతున్నాడు.ఇప్పటికీ వసతి గృహాలలో వైద్య సిబ్బందిని నియమించలేదనీ తెలుస్తోంది. దీంతో వసతి గృహాల వార్డెన్లు తెలిసీ తెలియని వైద్యాన్ని చేస్తున్నారు. వసతి గృహాల్లో గోడలపై ప్రభుత్వం నిర్ణయించిన మెనూ కనిపిస్తున్నా అదిఎక్కడా అమలు కావడం లేదు. ప్రభుత్వం నిర్ణయించిన మెనూప్రకారం కాకుండా పెట్టిందే తినాలంటూ విద్యార్థులను బెదిరింపులకు గురిచేస్తున్నట్లు అక్కడక్కడవ్యవహరిస్తున్నారు.ఉడికీ ఉడకని అన్నం, పప్పునీళ్లచారును తినేందుకు విద్యార్థులు ఇష్టపడడం లేదు. ఒకవేళ భోజనం ఉదయం మిఇలితే మధ్యాహ్నం, మహద్యాహ్నం మిఇలితే సాయంత్రం విద్యార్థులకు సరిపెడతారు. వసతిగృహాల్లో జరుగుతున్న అక్రమాలు,అధికారుల నిర్లక్ష్యంపై నిరంతరంగా నిఘా సారించకపోవడంతోనే విద్యార్థులకు సరైన వసతులు అందడం లేదని తెలుస్తుంది. దీనిపై ఉన్నతాధికారులు దృష్టి సారిస్తేనే మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన భోజనం, మెరుగైన విద్యావకాశాలు అందే అవకాశముంటుందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.



# అధ్యక్ష రేసులో కమలా హ్యారిస్

## పెరుగుతున్న మద్దతు

## జోరుగా అందుతున్న విరాళాలు

**వాషింగ్టన్,జులై 24:** అధ్యక్ష ఎన్నికల్లో డెమొక్రటిక్ అభ్యర్థిగా భారత సంతతి అమెరికన్ కమలా హ్యారిస్ పేరు అధికారికంగా ఇంకా ఖరారుకానప్పటికీ ఆమెకు మద్దతు విపరీతంగా పెరుగుతోంది. బైడెన్ వైదొలిగి కమలా హ్యారిస్ పేరు ప్రచారంలోకి వచ్చినవెంటనే ఆమెకు విరాళాలు జోరుగా అందుతున్నాయి. పార్టీలోని మెజార్టీ నేతలంతా ఆమెకే మద్దతుప్రకటించడంతో త్వంలోనే అధికారిక ప్రకటన వెలువడుతుందని చెపుతున్నారు. ఈ క్రమంలో ఆమె తొలిసారిగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. రిపబ్లికన్ అధ్యక్ష అభ్యర్థి డొనాల్డ్‌ట్రంప్‌పై తీవ్ర విమర్శలు గుప్పించిన ఆమె దేశభవిష్యత్తుకోసం ఈ ఎన్నికల్లో పోరాడుతున్నట్లు ప్రకటించారు. విస్కాన్సిన్‌లోని మిల్వాకీలో కమలా హ్యారిస్ ఎన్నికల ర్యాలీలో పాల్గొన్నారు. బిలియనీర్లు, పెద్దపెద్ద సంస్థల మద్దతుపై ట్రంప్ ఆధారపడుతున్నారు. ప్రచార సహకారం కోసం వారితో బేరసారాలుచేస్తున్నారని ఎద్దేవాచేసారు. తన ప్రచారానికి విరాళాలు ఇచ్చినవారికి చమురు కంపెనీలు ఇస్తామని హామీ ఇస్తున్నారని, కానీ మా పార్టీ అలా కాదని ప్రజాశక్తితో ప్రచారం చేస్తున్నామని అన్నారు. అధ్యక్ష ఎన్నికల చరిత్రలోనే 24 గంటల్లో మాకు భారీ ఎత్తున విరాళాలు వచ్చాయని ప్రజలమద్దతుతోనే అది సాధ్యమైందని, ప్రజాప్రయోజనాలే తొలిప్రాధాన్యంగా మేం పాలన అందిస్తామని కమలా హ్యారిస్ అన్నారు.

ఈదేశాన్ని వెనక్కి తీసుకెళ్లాలని ట్రంప్ కోరుకుంటున్నారని కానీ మేం అలా జరగనీయబోమని అమెరికన్ల భవిష్యత్తు తరాలకోసం స్వేచ్ఛకోసం మేం పోరాడతామని అమెరికన్లంతా తుపాకీ హింస భయాలు లేకుండా స్వేచ్ఛగా జీవించాలని మాతృత్వపు స్వేచ్ఛను గౌరవిస్తామని తమ శరీరాలకు సంబంధించి నిర్ణయం తీసుకునే హక్కు మహిళలకు ఉంటుందని, వారేంచేయాలో చెప్పే హక్కు ప్రభుత్వాలకు ఉండదని అన్నారు. అబార్షన్లపై నిషేధం విధించాలన్న ట్రంప్ ఆలోచనలను మేం అడ్డుకుంటామని హ్యారిస్ అన్నారు. పోరాడితేనే విజయం దక్కుతుందని అందుకే తాను అధ్యక్షరేసులోకి దిగానని ఆమె వెల్లడించారు.

# పకోడి చేసుకుని తిని, ఇల్లు గుల్ల చేసిన దొంగలు!

## ఉత్తరప్రదేశ్‌లోని నోయిడాలో ఘటన!

**లక్నో, జులై 24:** చక్కగా పకోడీలు వేసుకుని తిని, బీడీలు కాల్చి, ఇలా నచ్చిన పనులన్నీ చేసుకుని, ఇల్లు గుల్ల చేసింది ఓ దొంగల ముఠా. ఒక్కో ఇంట్లో రూ.లక్షల విలువైన వస్తువుల్ని చోరీ చేసారు. ఉత్తరప్రదేశ్‌లోని నోయిడాలో జరిగిన దొంగతనం తీరు చూసి పోలీసులు విస్తుపోయారు. తమసామగ్రి పోయిందని తెలుసుకున్న యజమానులు లబోదిబో మంటున్నారు. ఇంతకీ ఏం జరిగిందంటే? పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం నోయిడాలోని పదులకొద్దీ ఇళ్లలో చోరీ జరిగింది. ఓ నివాస సముదాయంలో గంటల వ్యవధిలో ఆరు దొంగతనం కేసులు నమోదయ్యాయి.

సెక్టార్ 82కు చెందిన శ్రీరామ్ త్రిపాఠి ఇంట్లో రూ.40లక్షల విలువైన నగదు, బంగారం, ఇతర సామాన్లు చోరీ అయ్యాయి. ఆ సమయంలోవారు కుటుంబంతోకలిసి మధ్యప్రదేశ్ వెళ్లారు. ఎలాంటి శబ్దం రాని కొన్ని పరికరాలను ఉపయోగించి దొంగలు ఇంట్లోకి ప్రవేశించారు. అప్పుడే వారు వంటగదిలోకి వెళ్లి పకోడీలు చేసుకుని ఆరగించారు. తర్వాత చక్కా సామాన్లు సర్దేసుకుని వెళ్లిపోయారు. మధ్యప్రదేశ్ నుంచి వచ్చిన శ్రీరామ్ కుటుంబం ఇంట్లో దొంగతనం జరిగిందని గుర్తించి లబోదిబోమన్నారు. మరికొన్ని ఇళ్లల్లోనూ అదే పరిస్థితి. రిచా బాజ్‌పాయ్‌నివాసంలో రూ.3 లక్షల ఖరీదైన ఆభరణాలు పోయాయి. ఆమె ఇంట్లో దొంగలు బీడీలు తాగి, పాన్ నమిలినట్లు పోలీసులు గుర్తించారు. కొన్ని ఇళ్లల్లో దొరికిన ఆహారం తిన్నారు. ఒకరోజు వ్యవధిలోనే ఇన్నిచోరీలుజరిగేసరికి స్థానికులు భయాందోళనలకు గురయ్యారు. ప్రస్తుతం పోలీసులు ఆ దొంగల ముఠా కోసం గాలిస్తున్నారు. సెంట్రల్ నోయిడా అడిషనల్ డిసిపి హ్రిదేశ్ కఠారియా మాట్లాడుతూ దొంగల గ్యాంగ్‌ను పట్టుకునేందుకు ప్రత్యేక పోలీస్ బృందాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

# శక్తిమంతమైన పాస్‌పోర్టు జాబితాలో 82వ స్థానంలో భారత్




**న్యూఢిల్లీ, జులై 24:** ప్రపంచంలోనే శక్తివంతమైన పాస్‌పోర్ట్ కలిగిన దేశాల జాబితాను హెన్లీ పాస్‌పోర్ట్ ఇండెక్స్ అనే సంస్థ విడుదల చేసింది. అంతర్జాతీయ విమానయాన రవాణా సంఘం నుంచి సేకరించిన సమాచారం ఆధారంగా ఈ జాబితాను రూపొందించింది. ఇందులో గతంతో పోలిస్తే భారత్ మూడు స్థానాలు మెరుగుపరుచుకుంది. తాజా జాబితాలో మన పాస్‌పోర్ట్ 82వ స్థానంలో ఉండటం గమనార్హం. సెనెగల్, తజకిస్థాన్ దేశాలతో కలిపి భారత్ ఈ ర్యాంకింగ్‌ను పంచుకుంది. మన పాస్‌పోర్ట్‌తో ఇండోనేషియా, మలేషియా, థాయ్‌లాండ్ వంటి ప్రపంచంలోని 58దేశాలకు వీసా లేకుండా ప్రయాణం చేయవచ్చు. ఇక, ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన పాస్‌పోర్టుల జాబితాలో సింగపూర్ అగ్రస్థానంలో నిలిచింది. ఆ దేశ పాస్‌పోర్టుతో 195 దేశాలకు వీసా లేకుండా వెళ్లవచ్చని నివేదిక తెలిపింది. ఫ్రాన్స్, ఇటలీ, జర్మనీ స్పెయిన్, జపాన్ సంయుక్తంగా రెండో స్థానంలో నిలిచాయి. ఈ దేశాల పాస్‌పోర్టులతో 192 దేశాలకు వీసా రహిత ప్రయాణం చేయవచ్చు. ఆ తర్వాత ఆస్ట్రియా, ఫిన్లాండ్, ఐర్లాండ్, లగ్జెంబర్గ్, నెదర్లాండ్స్, దక్షిణ కొరియా, స్వీడన్ పాస్‌పోర్టులు మూడో స్థానం దక్కించుకున్నాయి. వీటితో 191 దేశాలకు వీసా లేకుండా వెళ్లవచ్చు. 186 దేశాలకు వీసా రహిత ప్రయాణంతో అమెరికా ఈ జాబితాలో 8వ స్థానం దక్కించుకుంది. జాబితాలో అట్టడుగున 103వ స్థానంలో అఫ్ఘానిస్తాన్ ఉంది. ఆదేశ పాస్‌పోర్ట్ కలిగినవారు 26 దేశాలకు వీసా రహిత ప్రయాణాలు చేయవచ్చని పాస్‌పోర్ట్ ఇండెక్స్ నివేదిక వెల్లడించింది.

# సైన్యంలో చేరేందుకు యువతకు రష్యా బంపర్ ఆఫర్

**మాస్కో, జులై 24:** ఉక్రెయిన్ రష్యా యుద్ధం మొదలయి రెండేళ్లు దాటేసిందని, ఎప్పుడు ముగుస్తుందో తెలియనిపరిస్థితి నెలకొంది. ఉక్రెయిన్‌నుంచి ప్రతిఘటన తీవ్రంగా ఉండటంతో రష్యా పక్షాన కూడా ప్రాణనష్టం తీవ్రంగానే ఉంది. ఈక్రమంలోయువత సైన్యంలో చేరేలాప్రోత్సహించేందుకు క్రెమ్లిన్ కొత్త ఆఫర్ ప్రకటించింది. మాస్కో యువత సైన్యంలో చేరితే 1.9 మిలియన్ రూబుల్స్ సైనింగ్ బోనస్ కింద ఇస్తామని నగర మేయర్ సెర్గీ సోబియానిన్ ప్రకటించారు. భారత కరెన్సీలో ఈ మొత్తం 18 లక్షలరూపాయలుంటుంది. ఈ ఆఫర్ స్వీకరించినవారు ఏటా 5.2 మిలియన్ రూబుల్స్ అంటే 48.8 లక్షలరూపాయలు సంపాదించే అవకాశం లభిస్తుందని సెర్గీసోబియానిన్ తెలిపారు. ఎవరైనా ఉక్రెయిన్‌తో పోరాడుతూ గాయపడితే 5690-11,390 డాలర్లు పొందే అవకాశం ఉంటుంది. మరణించినసైనికుడి కుటుంబీకులకు 3,4150 డాలర్లుప్రభుత్వం చెల్లిస్తుంది. యుద్ధంలో ఇప్పటివరకూ రష్యన్ సైనికుల మరణాల సంఖ్యను గోప్యంగా ఉంచారు. ఒక్క మే,జూన్‌నెలల్లోనే సుమారు 70 వేలమంది సైనికులు చనిపోవడమో గాయపడటమో జరిగిందని యుకె రక్షణశాఖప్రకటించింది ఖర్కీవ్ ప్రాంతంలో రష్యాకు భారీగా ఎదురుదెబ్బలు తగిలాయి. కొన్ని అంచనాలప్రకారం యాక్టివ్‌గ్రౌండ్ డ్యూటీలోని 87 శాతమందిసేనలను రష్యా ఇప్పటికే నష్టపోయిందన్న అంచనాలున్నాయని అమెరికా ఇంటెలిజెన్స్ తెలిపింది. ఈక్రమంలోనే క్రెమ్లిన్‌లో డిసెంబరులో దళాల సంఖ్యను మరో 1.70 లక్షలుపెంచాలనిన్ణియించింది. దీనితో రష్యా సైన్యం 22 లక్షలకు చేరనుంది.

# ఎమ్మెస్పీని చట్టబద్ధం చేయాలి

## ప్రభుత్వంపై ఒత్తిడి తెండి: రాహుల్‌ను కోరిన రైతు నేతలు



**న్యూఢిల్లీ,జులై 24:** రైతు ఉత్పత్తులకు కనీస మద్దతు ధరను నిర్ణయించి చట్టబద్ధంచేయాలని కోరుతూ ప్రభుత్వంపై వత్తిడి తీసుకురావాలని అలాగే ప్రస్తుత ఎంఎస్పీ వ్యవస్థనుప్రక్షాళన చేసేందుకు ప్రభుత్వాన్ని నిలదీయాలని కోరుతూ రైతు సంఘాలప్రతినిధులు ఎఐసిసి నాయకుడు ఇండియాకూటమినేత రాహుల్‌గాంధీని కలిసారు. బుధవారం పార్లమెంటు ఆవరణలో 12 మంది రైతునాయకులు ఆయన్ను కలిసారు. వీరిలో పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన వారున్నారు. సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కెసివేణుగోపాల్, దీపిందర్‌సింగ్ హుడాలు కూడా రైతునేతలతో జరిగిన సమావేశంలో పాల్గొన్నారు. రైతులను పార్లమెంటు ఆవరణలోనికి అనుమతించరన్న అనుమానం ఉంది. దీనితో మేం వారిని ఆహ్వానించామని అయినా వారిని పార్లమెంటులోపలికి అనుమతించలేదని, ఎందుకంటే వారు రైతులు అందుకేనని రాహుల్ అన్నారు. రైతులవాణిని పార్లమెంటులో వినిపిస్తామని రాహుల్ అన్నారు.

రైతులంతా ఢిల్లీకి మళ్లీ మార్చి నిర్వహించాలని నిర్ణయించుకున్నారని వారి హక్కులను ఎవ్వరూ అడ్డగించలేరని అవసరమైతే ప్రైవేటు మెంబర్ బిల్లు అనుకుంటే మేం అందుకు కూడా సిద్ధమేనన్నారు. రైతునేత జగ్‌జీత్‌సింగ్ దల్లేవాల్ మాట్లాడుతూ రైతులకు ఇచ్చిన హామీలను విస్మరించిన ప్రభుత్వం విఫలం చెందిందని, స్వామినాథన్ కమిటీ నివేదిక అమలు విధిగా చేపట్టాల్సిందేనని, మేం ఢిల్లీకి మార్చి నిర్వహించక తప్పదని అన్నారు. అంతకుముందు రైతు నాయకులు తమతమ రాష్ట్రాల్లో ఉన్న సమస్యలను రాహుల్‌కు వివరించారు. దీర్ఘకాలికంగా ఉన్న డిమాండ్లను పరిష్కరించేందుకు ప్రైవేటు బిల్లును ప్రవేశపెట్టాలని వారు విజ్ఞప్తిచేసారు. 2020లో నిరసనలు చేసిన తర్వాత ఇచ్చిన హామీల్లో ఒక్కటి కూడా అమలుచేయలేదని రైతు ప్రతినిధులు చెప్పారు. రైతు సంఘాలు దేశవ్యాప్తంగా నిరసనలుచేస్తూ రైతు ఉత్పత్తులకు కనీస చట్టబద్ధత కల్పించాలని స్వామినాధన్ కమిషన్‌న ఇవేదికలు అమలుచేయాలని, సి2ప్లస్50ఫార్ములా అమలు చేయాలని మద్దతుధరలు లెక్కించే సమయంలో ఉత్పత్తి వ్యయం, భూమి ధరలనుకూడా పరిగణంలోనికి తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం మాత్రం ఎ2ప్లస్ ఎఫ్ఎల్‌ప్లస్ 50 శాతం అన్న విధానం అమలుకు మీనమేషాలు లెక్కిస్తోందని రైతునేతలు చెప్పారు. మద్దతుధర నిర్ణయ విధానం మార్పుతోపాటు కనీసమద్దతుధరకు చట్టబద్ధత కల్పించాలని వారిప్రధాన డిమాండ్లుగా ఉన్నాయి. రెండేళ్లక్రితం ఇవే డిమాండ్లతో సుదీర్ఘంగా నిరసన నిర్వహించారు. ఈనిరసనలు నిరవధికంగా నిర్వహించేందుకు రైతుసైన్యం ట్రాక్టర్లలోనే తమ నిత్యావసరాలను తెచ్చుకున్నారు. ఢిల్లీ నగరంలోకి వచ్చే కీలక రోడ్లన్నింటినీ మూసివేసారు.

ఢిల్లీ సరిహద్దుల్లో బైఠాయింపుతోపాటు రాష్ట్రాల్లోపోలీసులకు రైతులకు మధ్యజరిగిన ఘర్షనలతో ప్రభుత్వం దిగివచ్చింది. వివాదాస్పద మూడు వ్యవసాయ చట్టాలను వెనక్కితీసుకుంటున్నట్లుప్రకటించింది. ఎంఎస్‌పికి సంబంధించి రైతులు ఫార్ములా మార్పుకోరడంతో పెండింగ్‌లోనే ఉంచింది. రెండోసారి కూడా ఢిల్లీచలో నిర్వహించారు. రైతురుణమాఫీ చేయాలని, విద్యుత్ ట్యారిఫ్‌లు నిలిపివేయాలని డిమాండ్ చేసారు. సార్వత్రిక ఎన్నికలకు ముందు ఫిబ్రవరిలో ఈధర్నా నిర్వహించారు. ఈ ఆందోళనలకారణంగానే కీలక రాష్ట్రాల్లో బిజెపిసీట్లను కోల్పోయింది. ప్రభుత్వం ఐదేళ్ల ఎమ్మెస్పీ కాంట్రాక్టును ఆఫర్‌చేసింది. పాతపద్ధతిలోనే కొనసాగించేందుకు సూచిస్తే రైతులు నిరాకరించారు. సంయుక్త కిసాన్ మోర్చా, కిసాన్‌మజదూర్ మోర్చాలు ముందు రోజు ప్రధానిమోడీ దిష్టిబొమ్మను దహనం చేసాయి. అంతేకాకుండా ఆగస్టు 15వ తేదీ దేశవ్యాప్తంగా ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించాలని పిలుపునిచ్చారు.

# హైవే బారికేడ్లు వెంటనే తొలగించండి

## హర్యానాకు సుప్రీంకోర్టు ఆదేశం



**న్యూఢిల్లీ,జులై 24:** సమస్యల పరిష్కారంకోసం ఆందోళన చేస్తున్న రైతులకు ప్రభుత్వానికి మధ్య విశ్వాసం లోపించినట్లు గుర్తించామని సుప్రీంకోర్టు ప్రకటించింది. వారి డిమాండ్ల పరిష్కారం కోసం ప్రభుత్వాలు కొన్ని చర్యలు తీసుకోవాలని అభిప్రాయం వ్యక్తంచేసింది. శంభూ సరిహద్దు వద్ద పరిస్థితులపై హర్యానా ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా సర్వోన్నత న్యాయస్థానం ఈ వ్యాఖ్యలుచేసింది. రైతుల సమస్యలను తీర్చేందుకు మీరు కొన్ని చర్యలుచేపట్టాలని లేదంటే వారు ఢిల్లీకి ఎందుకు రావాలని భావిస్తారు ఇక్కడినుంచి మీరు మంత్రులను పంపిస్తున్నారు సరే కానీ మీపై వారికి విశ్వాసం లోపించినట్లు కనిపిస్తోంది. స్థానిక సమస్యలు విస్మరించి మీరు స్వప్రయోజనాలగురించి మాత్రమే చర్చిస్తున్నారని రైతులు భావిస్తున్నారు. ఇలాంటిపరిస్థితుల్లో అన్నదాతలు ప్రభుత్వం మధ్య విశ్వాసం కలిగించే ఓ తటస్థ అంపైర్‌కావాలని అలాంటి వ్యక్తిని మీరు ఎందుకు పంపించడంలేదని కేంద్రంపై ధర్మాసనం ఆగ్రహం వ్యక్తంచేసింది. రైతుల డిమాండ్ పరిష్కారం కోసం ఓ స్వతంత్ర కమిటీని ఏర్పాటుచేయాలని సుప్రీంకోర్టు ప్రతిపాదించింది. ఈ కమిటీ సభ్యుల పేర్లను ఇవ్వాలని పంజాబ్, హరియానా ప్రభుత్వాలకు సూచించింది. దీనిపై వారం రోజుల్లోగా నిర్ణయం తీసుకోవాలని అప్పటిదాకా శంభు సరిహద్దుల్లో యధాతథ స్థితిని కొనసాగించాలని తెలిపింది. సరిహద్దుల్లోని బారికేడ్లను తొలగించి ప్రజలకు ఇబ్బందులు లేకుండాచూడాలని రెండు రాష్ట్రాలను ఆదేశించింది.

రైతుల ఉద్యమం సందర్భంగా హరియానాలోని అంబాలాకు సమీపంలోని శంభూ సరిహద్దువద్ద ఏర్పాటుచేసిన అడ్డుకట్టల్ని వారంలోగా తొలగించాలని ఇటీవలే పంజాబ్ హరియానా హైకోర్టు ఆదేశించింది. దీన్ని సవాల్‌చేస్తూ హర్యానా ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దీనిపై ఇటీవల విచారణజరిపిన న్యాయస్థానం రాష్ట్రప్రభుత్వ తీరుపై అసహనం వ్యక్తంచేసింది. హైవేను ఒక రాష్ట్రం ఎలా దిగ్బంధిస్తుందని, ట్రాఫిక్‌ను నియంత్రించడం రాష్ట్ర బాధ్యత అని జాతీయ రహదారిని తెరవాలని, కానీ రాకపోకలను నియంత్రించండి అని ధర్మాసనం ఆదేశించింది.

# పాలిగ్రాఫ్ పరీక్షలు నిరాకరించిన ఇమ్రాన్

**లాహోర్, జులై 24:** పాకిస్తాన్ మాజీ ప్రధాని పిటిఐ అధినేత ఇమ్రాన్ ఖాన్ పాలిగ్రాఫ్ పరీక్షలకు తీవ్రంగా వ్యతిరేకించారు. గత ఏడాదిమే 9వ తేదీ జరిగిన దాడులకు సంబంధించి ఆయనపై డజనుకుపైగా కేసులునమోదయ్యాయి. వీటిలో విచారణ నిర్వహించేందుకు లాహోర్ పోలీసులు ఆయనకు పాలిగ్రాఫ్ పరీక్షలుచేయాలని నిర్ణఇంచారు.అయితే ఇందుకు ఇమ్రాన్‌ఖాన్ ససేమిరా అన్నారు. 12 మంది సభ్యులున్న ఫోరెన్సిక్ టీమ్ ఇమ్రాన్ ఉంటున్న ఆడియాలాజైలుకు వెళ్లారు.



71 ఏళ్లక్రికెటర్, రాజకీయ నాయకుడు ఈనిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. 2023మేనెల 9వ తేదీన దేశవ్యాప్తంగా తీవ్రస్థాయిలో దాడులు జరిగాయి. పిటిఐ వ్యవస్థాపకుడిని నేషనల్ అకౌంటబిలిటీ బ్యూరో అప్పటికే అరెస్టులు చేసింది. 190 మిలియన్ పౌండ్ల అవినీతికేసుకు సంబంధించి ఆయన్ను అరెస్టుచేయడంపై పిటిఐ కార్యకర్తలు తీవ్రస్థాయిలో ఆందోళన నిర్వహించారు. ప్రస్తుతం ఇమ్రాన్‌ఖాన్ 200కిపైగా కేసులు ఎదుర్కొంటున్నారు. గత ఏడాది ఆగస్టు నుంచి కూడా ఆయన జైలులోనే ఉన్నారు. డిఎస్‌పి ఆధ్వర్యంలోని లాహోర్ పోలీస్ బృందం జైలు ఆవరణకు వచ్చింది. పంజాబ్ ఫోరెన్సిక్ సైన్స్ ఏజెన్సీ నిపుణుల బృందం కూడా అక్కడకు వచ్చింది. నిపుణులు వాయిస్ మ్యాచింగ్, ఫోటోగ్రామెట్రీ పరీక్షలు నిర్వహించాలనియత్నిస్తే ఇమ్రాన్ తీవ్రంగా వ్యతిరేకించారు. 15నిమిషాలపాటు ఇమ్రాన్ పోలీసుల ప్రశ్నలకు స్పందించారు. అయితే పాలిగ్రాఫ్ పరీక్షలకు మాత్రం తీవ్రంగా వ్యతిరేకించారు. మే 9వ తేదీ దాడులకు సంబంధించి పోలీసులు ఆయనపై పలు ప్రశ్నలు సంధించారు. లాహర్ కార్ప్స్ కమాండర్ నివాసం, మిలిటరీ ఆవాసాలు,ప్రభుత్వ ఆస్తులు విధ్వంసంపై ఆయన్ను పలు ప్రశ్నలువేసినట్లు తేలింది. కాగా ఖాన్ సహాయనిరాకరణపై పోలీస్ బృందం డిఐజి జీషన్ అస్గర్‌కు నివేదికి ఇచ్చింది. సీనియర్ పోలీస్ అధికారులతో చర్చించి మరొక వ్యూహం అనుసరిస్తామని ఆ తర్వాతనే ప్రాసిక్యూషన్ విభాగంతో కలిసి జైలుకు వెళదామని ఆయన వివరించారు.ఆనాడు జరిగిన మిలిటరీ దాడులకు సంబంధించి 100 మందికిపైగా పిటిఐ కార్యకర్తలను మిలిటరీ కోర్టుల్లోనే విచారణ చేసారు. సివిల్, మిలిటరీ అధికారులు ఖాన్ ఈ కుట్రలుచేసారని అందువల్లనే ఆయన్ను అరెసుచేసినట్లు చెప్పారు. అయితే ఖాన్ ఈ ఆరోపణలు కొట్టివేసారు. కార్యకర్తలనుతాను శాంతియుతంగా నిరసన తెలియజేయాలనిమాత్రమే కోరానని, అదికూడా జిహెచ్‌క్యూ వద్దనే చేయాలని సూచించినట్లు తెలిపారు. అత్యంతభద్రత ఉన్న ఆడియాల జైలులో ఇమ్రాన్‌ఖాన్‌ను ఉంచారు. తోషాఖానా అవినీతికేసు, సైఫర్‌కేసు, ఇస్లామికేతర వివాహంకేసు వంటివి ఉన్నాయి. ఆయన భార్య బుష్రా బీబీని కూడా అధికారులు జైలుకు పంపించారు. మాజీ ప్రధానికి బెయిల్‌మంజూరు అయినా కూడా ఆయన్ను జైలు అధికారులు విడుదలచేయలేదు. గత ఏడాది ఆగస్టు ఐదో తేదీ ఖాన్‌ను అరెస్టుచేసారు. తోషాఖానా అవినీతి కేసులోనే ఆయనకు ఈ శిక్షపడింది. ఈ కేసుతోపాటు మరికొన్ని కేసులకు సంబంధించి ఇమ్రాన్‌ప్రస్తుతం జైలులో ఉన్నారు.

# నేపాల్ విమానప్రమాదం భారత్‌కూ ఓ హెచ్చరిక

## దేశంలో ఐదు నగరాలలో టేబుల్ టాప్ రన్ వేలు

### తీవ్ర విషాదం నింపిన మంగళూరు, కొజీకోడ్ విమాన దుర్ఘటనలు

**హైదరాబాద్, జులై 24, ప్రభాతవార్త:** నేపాల్ రాజధాని ఖాట్మాండులోని త్రిభువన్ అంతర్జాతీయ విమానాశ్రయంలో బుధవారం ఉదయం జరిగిన విమాన ప్రమాదంలో 18 మంది మరణించడం సంచలనం రేపగా టేబుల్ టాప్ రన్‌వే కారణంగా ఈ దుర్ఘటన జరిగిందని అధికారులు తేల్చారు. కాగా నేపాల్ దుర్ఘటన భారత్‌కూ ఓ హెచ్చరికలా విమానరంగ నిపుణులు చెబుతున్నారు. భారత్‌లోని ఐదు నగరాలలో టేబుల్ టాప్ రన్ వేలు వుండగా ఇందులో 2010లోకర్నాటకలోని మంగళూరులో జరిగిన దుర్ఘటనలో 158 మంది 2020 ఆగస్టులో కేరళలోని కోజీకోడ్‌లో చోటుచేసుకున్న ప్రమాదంలో 18 మంది ప్రయాణీకులు మరణించారు. టేబుల్ టాప్ రన్ వేల విషయంలో పౌర విమానాయాన సంస్థ తన విధానాలను మార్చుకోవాల్సిన అవసరం వుందని, ముఖ్యంగా ఈ తరహా రన్ వేలను సమూలంగా మార్చాలని లేకుంటే భవిష్యత్తులో ఇటువంటి రన్ వేలు మరిన్ని ప్రమాదాలకు కేరాఫ్‌గా మారే వీలుందని నిపుణులు హెచ్చరించసాగారు.

టేబుల్ టాప్ రన్‌వేల గురించి మరోసారి ప్రపంచ వ్యాప్తంగా చర్చ మొదలయ్యింది. అసలు టేబుల్ టాప్ రన్ వే అంటే ఏమిటనేది ఒక సారి చూద్దాం.. పేరుకు తగినట్లుగానే చిన్న టేబుల్ ఉపరితలం మాదిరిగానే ఇక్కడి రన్ వేలు ఏటవాలుగా వుంటాయి. ఈ తరహా రన్‌వేలు వున్న విమానాశ్రయాలు కేవలం ఎత్తయిన కొండలు, లోయల మధ్య మాత్రమే ఏర్పాటు చేస్తారు. ఈ రన్‌వేలకు రెండు వైపుల ఎత్తయిన కొండలు లేదా లోయలు వుంటాయి. సాధారణ విమానాశ్రయాలలో వున్నట్లుగా విశాలమైన రన్‌వేలు ఇక్కడ వుండవు. టేబుల్ టాప్ రన్‌వేలు వున్న విమానాశ్రయాలలో రన్‌వేలు చాలా తక్కువ నిడిది కలిగి వుంటాయి. కొన్నిచోట్ల రన్‌వేల దూరం కిలోమీటర్ నుంచి రెండున్నర కిలోమీటర్ల దూరం వరకే వుంటాయి.

టేబుల్ టాప్ రన్ వేలు కలిగివున్న విమానాశ్రయాలలో షార్ట్ ఫీల్డ్ ఫెర్మార్మెన్స్ సాంకేతిక పరిజ్ఞానం వున్న విమానాలు మాత్రమే దిగేందుకు అనువుగా వుంటాయి. సాధారణ రన్‌వేల మాదిరిగా టేబుల్ టాప్ రన్‌వేలపై విమానాలను దించేందుకు యత్నిస్తే ప్రమాదం తప్పదని వైమానిక రంగ నిపుణులు చెబుతున్నారు. నాలుగు అంతర్జాతీయ విమానాశ్రయాలు వున్న ఏకైక రాష్ట్రం కేరళ కాగా ఇందులో టేబుల్ టాప్ రన్‌వే వున్న కోజీకోడ్‌లో ఉన్నంతలో అన్ని వసతులు వున్నా గల్ఫ్ దేశాలలో కరోనా సయయంలో చిక్కుకున్న కేరళ వాసులను తీసుకువస్తూ వర్షం సమయంలో ప్రమాదానికి లోనయ్యింది. ఈ దుర్ఘటనలో 18 మంది మరణించగా మరో 50 మంది గాయపడ్డారు. దీని తరువాత సిక్కింలోని పాక్యోకింగ్, హిమాచల్ ప్రదేశ్‌లోని సిమ్లాలోనూ టేబుల్ టాప్ రన్ వేలు కలిగిన విమానాశ్రయాలు వున్నాయి. అయితే భారత్‌లో టేబుల్ టాప్ రన్ వేలు కలిగిన విమానాశ్రయాలు ఐదు వుండగా ఇందులో ఒక్క కోజీకోడ్ విమానాశ్రయంలో మాత్రమే అంతర్జాతీయ విమానాల రాకపోకలు ఎక్కువగా



# నీట్ అక్రమాలకు పాల్పడితే ఐదేళ్ల జైలు, పదిలక్షల జరిమానా

**పాట్నా,జులై 24:** నీట్ వంటిప్రతిష్టాత్మక పరీక్షాప్రశ్నాపత్రం లీకేజి వ్యవహారం ఇటీవల దేశం మొత్తం సంచలనం కలిగించి దుమారం రేపింది. ఈ క్రమంలో ప్రశ్నాపత్రి లీకేజిలకు అడ్డుకట్ట వేసేందుకు ప్రభుత్వ నియామక పోటీపరీక్షల్లో అవకతవకల్ని నియంత్రించేందుకు బీహార్ అసెంబ్లీలో కీలక బిల్లును బుధవారం ఆమోదించారు. బీహార్ పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (అవకతవకల నిర్మూలన) బిల్లు 2024ను రాష్ట్ర అసెంబ్లీ వ్యవహారాల మంత్రి విజయ్‌కుమార్ చౌదరి సభలోప్రవేశపెట్టగా ప్రతిపక్షాల వాకౌట్‌మధ్య మూజువాణి ఓటుతో బిల్లు ఆమోదం పొందింది. నీట్‌యుజి పరీక్షప్రశ్నాపత్రం లీక్ అక్రమాల ఆరోపణలపై చెలరేగిన వివాదానికి బీహార్ కేంద్ర బిందువుగా ఉన్న క్రమంలో పోటీ పరీక్షల్లో అక్రమాలను కట్టడిచేయడమే లక్ష్యంగా ఈ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టడం గమనార్హం. ఈ బిల్లుప్రకారం ఆయా పరీక్షల్లో ఎవరైనా అక్రమాలకు పాల్పడితే వారికి మూడేళ్లనుంచి ఐదేళ్లవరకూ జైలు శిక్ష రూ.10 లక్షల జరిమానాతోపాటు మరింతకఠిన శిక్షలు అమలుచేయాలని నిర్ణయించారు.

# నీట్ పరీక్షను వ్యతిరేకిస్తూ బెంగాల్ తీర్మానం!

**కలకత్తా, జులై 24:** నీట్ పరీక్షను వ్యతిరేకిస్తూ ఇప్పటికే తమిళనాడు తీర్మానం చేయగా .. తాజాగా ఆ జాబితాలో మరో రాష్ట్రం వచ్చి చేరింది. దేశవ్యాప్తంగా వైద్య విద్యాకోర్సుల్లో యూజీ ప్రవేశాలకు నిర్వహించే నీట్ పరీక్షను వ్యతిరేకించే రాష్ట్రాల జాబితాలో మరో రాష్ట్రం చేరింది. ఇప్పటికే ఈ అంశంపై తమిళనాడు అసెంబ్లీ తీర్మానం చేయగా.. తాజాగా పశ్చిమ బెంగాల్ సైతం అదే తరహా చర్యలు చేపట్టింది. నీట్ పరీక్ష రుద్ద చేసి అంతకు ముందు ఉన్న పద్ధతిని అమలు చేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేస్తూ తీర్మానాన్ని ఆమోదించింది. నీట్ పరీక్ష ప్రశ్నపత్రం లీకేజీ, అక్రమాలు జరిగాయంటూ పెద్ద ఎత్తున ఆరోపణలు వచ్చిన వేళ.. వీటిపై విచారణ జరిపిన సుప్రీంకోర్టు మళ్లీ ఈ పరీక్ష నిర్వహంచాల్సిన అవసరం లేదని తేల్చి చెప్పిన మరుసటి రోజే ఈ పరిణామం చోటు చేసుకోవడం గమనార్హం.

దేశంలో సమాఖ్య నిర్మాణాన్ని దెబ్బ తీసేలా ఈ పరీక్షను కేంద్రానికి అప్పగించినప్పుడే నిరసనలు తెలిపామని, నీట్‌ను కేంద్రం నిర్వహించరాదని నాడు గుజరాత్ ముఖ్యమంత్రి ఉన్న నరేంద్ర మోడీ డిమాండ్ చేసిన అంశాన్ని బెంగాల్ విద్యాశాఖ మంత్రి బ్రాత్య బసు గుర్తు చేశారు. ఇదిలా ఉండగా విద్యావ్యవస్థలో పీకల్లోతు అవినీతిలో కూరుకుపోయిన వారు ఈ తీర్మానం తీసుకొస్తున్నారని బిజెపి మండిపడింది. తృణమూల్ కాంగ్రెస్, పారదర్శకతకు అస్సలు సంబంధమే లేదని బీజేపీ నేత శంకర్ ఘోష్ ధ్వజమెత్తారు. నీట్ పరీక్ష నుంచి తమిళనాడు మినహాయించాలని కేంద్రాన్ని కోరుతూ తమిళనాడు అసెంబ్లీ జూన్ అఖరి వారంతో తీర్మానం చేసిన విషయం తెలిసిందే. నీట్ పరీక్ష రద్దుచేయాలని ఒత్తిడి చేస్తూ శాసనసభలో తీర్మానాలు చేయాలని ఆ రాష్ట్ర సీంఎ ఎంకే స్టాలిన్ ఢిల్లీ, హిమాచల్ ప్రదేశ్, ఝార్ఖండ్, కర్ణాటక, కేరళ, పంజాబ్, తెలంగాణ,పశ్చిమ బెంగాల్ శాసనసభల్లోనూ తీర్మానం చేయాలని కోరుతూ లేఖ పంపారు.

## వాయిదా తీర్మానాలను తిరస్కరించిన స్పీకర్

**హైదరాబాద్, జూలై 24 ప్రభాతవార్త:** నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ ప్రకటనతో పాటు నిరుద్యోగుల ఇతర న్యాయపరమైన డిమాండ్లపై అసెంబ్లీలో చర్చించాలని కోరుతూ ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కు వాయిదా తీర్మానం ఇచ్చారు. ఈ వాయిదా తీర్మానాలను స్పీకర్ తిరస్కరించారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్, ఎమ్మెల్యే కెటిఆర్ ప్రతిపాదించిన ఈ వాయిదా తీర్మానాన్ని స్పీకర్ తిరస్కరించారు. స్పీకర్ వాయిదా తీర్మానాన్ని తిరస్కరించడంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఆందోళనకు దిగారు. ప్లకార్డులను ప్రదర్శిస్తూ నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం స్పీకర్ టీ విరామం ఇచ్చారు.

## మాజీ ఎమ్మెల్యేల మృతికి అసెంబ్లీలో సంతాపం

**హైదరాబాద్, జూలై 24 ప్రభాతవార్త:** ఇటీవల మృతి చెందిన మాజీ ఎమ్మెల్యేలకు బుధవారం శాసనసభ తీవ్ర సంతాపం వ్యక్తంచేసింది. మాజీ ఎమ్మెల్యేలు నెమరుగొమ్మల సుధాకర్‌రావు, విరాసత్ రసూల్‌ఖాన్, డి.శ్రీనివాస్, రమేష్‌రాథోడ్ మృతికి సంతాపం తెలిపారు. ప్రజాప్రతినిధులుగా రాష్ట్రానికి వారు అందించిన సేవలను స్పీకర్ సభలో సంతాప ప్రతిపాదనను స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ చదవి వినిపించారు. వారి కుటుంబ సభ్యులకు సభ ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యేల ఆత్మకు శాంతి చేకూరాలని సభ్యులు రెండు నిమిషాలు మౌనం పాటించారు.

## రాహుల్ హిందూ ద్వేషి.. దేశంపై ఆయనకు ద్వేషం

### ఆదిశ్రీనివాస్, మహేశ్వర్ రెడ్డిల మధ్య వాగ్వాదం

**హైదారాబాద్, జూలై 24,ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ శాసనసభ పక్షనేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి శాసనసభలో వివాదస్పద వాఖ్యలు రాహుల్ గాంధీని ఉద్దేశించి చేయడంతో విప్ ఆది శ్రీనివాస్ కూడా అయోధ్య ఎంపి ఓటమి, నరేంద్రమోడీ వారణాసిలో తగ్గిన మెజార్టీతో విమర్శలు చేయడంతో పరస్పరం వాగ్వాదం చేసుకున్నారు. కేంద్రబడ్జెట్‌పై ఏలేటి మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్రంపై కాంగ్రెస్ విషయం చిమ్ముతుందని మోడీ దేశంలోని అన్ని ప్రాంతాలకు సమాన న్యాయం చేస్తున్నారని రాహుల్‌గాంధీ హిందూ ద్వేషిఅని దేశంపై ఆయ నకు ద్వేషం ప్రజాసమస్యలు ఆయనకు పట్టవని వ్యాఖ్యానించడంతో విప్ ఆది శ్రీనివాస్ అడ్డుకొని అయోధ్యలోనే బిజెపి ఓడిపోయిందని మోడీకి వారణాసిలో మెజార్టీ తగ్గిందని ఆయన మొదట ఓట్లలెక్కింపులో వెనుకబడినారని ఎద్దేవాచేశారు. దీనికి ప్రతిగా మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ మీ ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గం ఉండే పార్లమెంట్ స్థానంలోనే కాంగ్రెస్ ఓడిందని ఆయన ప్రాతినిధ్యం వహించిన మల్కాజ్‌గిరిలో కూడా ఓడిందని గుర్తుచేశారు. శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు కల్పించుకొని ఎపి పునర్వ్యవస్థీకరణ బిల్లుపై బడ్జెట్‌పై మాట్లాడాలని ఆయను కోరారు.డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మాట్లడుతూ బిజెపి ఫ్లోర్ లీడర్‌కు రాష్ట్ర ప్రయోజనాలు పట్టనట్లు ఉన్నవి ఆయన సభను తప్పుదారి పట్టిస్తున్నారన్నారు. విప్‌రామ్‌చంద్రనాయక్ కూడా మహేశ్వర్‌రెడ్డి ప్రసంగంను అడ్డుకొన్నారు. కాంగ్రెస్‌పార్టీని విమర్శిస్తూ ఉపాధిహామిపథకం వంటిపథకాలతో నిధులు ఇస్తున్నామని అయినా విషం చిమ్ముతున్నారని మహేశ్వర్‌రెడ్డి అనడంతో మంత్రులు పొన్నం ప్రభాకర్,కొండసురేఖలు అడ్డుకొని సమాధానం చెప్పారు.

# ఏపికి ప్రత్యేకహోదా ఇస్తే తెలంగాణ ఎడారే!

### అమృత్ నిధులు రూ.3500కోట్లు దుర్వినియోగంపై సిబిఐ విచారణకు సిద్ధమా?

### కేంద్రం నుంచి పదేళ్లుగా తెలంగాణకు రూ.9.5లక్షల కోట్లు

### తెలంగాణలో కేంద్ర నిధులతో 80వేల కోట్ల పనులు జరుగుతున్నాయి

### కాళేశ్వరం తరహాలో మూసీ ప్రాజెక్టు ఎటిఎం కోసమే కాంగ్రెస్ ప్రయత్నం

### బిజెపి శాసన సభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి



**హైదరాబాద్, జూలై 24,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇస్తే తెలంగాణ ఎడారి అవుతుందని అందుకే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కేవలం రూ.15వేల కోట్ల నిధులుమాత్రమే ఇచ్చారని కాంగ్రెస్,బిఆర్ఎస్ నేతలు పదేపదే చెప్పడం సరికాదని బిజెపి శాసనసభపక్ష నాయకుడు ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు.కేంద్ర బడ్జెట్‌పై ఆయన మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రికి సమాఖ్యస్ఫూర్తి లేదని నిందించారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సొంత నియోజకవర్గంకు నాలుగువేల కోట్లు కేటాయించుకున్నారని అయితే మిగతా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు కూడా కేటాయింపులకు వ్యతిరేకంగా తీర్మానాలు చేయాలా అని మహేశ్వర్‌రెడ్డి సవాల్ చేశారు. తెలంగాణకు గత పదేళ్ళుగా రూ.9.5లక్షలకోట్లు నిధులు భారతీయజనతాపార్టీ ఇచ్చిందని అన్నారు. ఇప్పటికి 80వేల కోట్ల పనులు నడుస్తున్నాయని ఆయన తెలిపారు. కేంద్రప్రభుత్వం రాష్ట్రానికి విడుదల చేసిన అమృత్‌నిధులు రూ.3500కోట్లు టెండర్‌పెట్టకుండా పంచుకుని దుర్వినియోగం చేశారని దీనిపై తెలంగాణ ప్రభుత్వం సిబిఐ విచారణకు సిద్దమా అని మహేశ్వర్‌రెడ్డి నిలదీశారు.ట్రిపుల్ ఆర్ రోడ్డ్‌కు 26వేల కోట్లు ఇచ్చారని నితిన్‌గడ్కరి బాగా చూసుకుంటాడని మీ ఆర్ అండ్‌బి మంత్రి కొమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారే అది వాస్తవంకాదా అని ప్రశ్నించారు. తెలంగాణలో రీజినల్ రింగ్ రోడ్‌తో ఆర్థికంగా అభివృద్ధి జరుగుతుందని దాని కోసం 36వేల కోట్లు కూడా వ్యయం చేయాలని కేంద్రం భావిస్తున్నదని చివరకు భూసేకరణ కూడా కేంద్రం చేసే అవకాశం ఉందని ఆయన తెలిపారు. . కాంగ్రెస్ పార్టీవాళ్ళ బాధంతా మూసి ప్రాజెక్టుకు నిధులు కేటాయిస్తే కాళేశ్వరం ప్రాజెక్టును గతంలో బిఆర్ఎస్ ఏటిఎంగా మార్చుకున్నట్లు మేం మార్చుకొందామని చూస్తున్నారని ఆరోపించారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వంను టార్గెట్ చేసి కుర్చీని కాపాడుకొనేందుకు ముఖ్యమంత్రి ఎత్తులు వేస్తున్నాడని అందుకే ఈ బడ్జెట్ చర్చ పెట్టారని ఎద్దేవా చేశారు. ఆర్ఆర్ ట్యాక్ గురించి ఇప్పటికే అదిష్ఠానం వద్ద ఫిర్యాదులు వెళ్ళడంతో తన పదవికి ఎసరు రాకుండా మోడీకి బండిసంజయ్, కిషన్‌రెడ్డిలను బానిసలుగా రేవంత్‌రెడ్డి విమర్శలు చేస్తున్నారని ఔను వారు జీవితాంతం ఒకే మతం, ఒకే పార్టీలో ఉంటూ ప్రజలకు సేవలు చేసే నిజమైన ప్రజాబానిసలు అని ఆయన సమర్థించు కున్నారు. మీరు రాహుల్‌గాంధీకి బానిసలు అంటూ విమర్శించారు.కాంగ్రెస్ పార్టీ హైదరాబాద్ స్టేట్‌కు భారతదేశంలో విలీనం అయిననాటి నుంచి అన్యాయం చేస్తూనే ఉందని ఆయన దుయ్యబట్టారు. కేంద్రం విద్యాసంస్థలు కూడా ఇవ్వలేదని మంత్రి శ్రీధర్‌బాబు ఆరోపించారు కానీమేం ఇచ్చిన స్కూళ్ళకు కనీసం లాండ్‌కూడా చూపడంలేదని ఇక్కడే మా ఇంచార్జీ మంత్రి సీతక్క ఉంది అంటూ ఆమెను చూపారు.

## పది సంవత్సరాల తరువాత అసెంబ్లీలో ప్రజాస్వామ్యం: మంత్రి సీతక్క

**హైదరాబాద్, జూలై 24 ప్రభాతవార్త:** పది సంవత్సరాల తరువాత అసెంబ్లీలో ప్రజాస్వామ్యం కనిపిస్తుందని మంత్రి సీతక్క అన్నారు. అసెంబ్లీ లాబీలో మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ అసెంబ్లీలో ప్రొటెస్ట్ చేస్తే బిఆర్ఎస్ హయాంలో సస్పెండ్ చేసే వారు అన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అలా చేయడం లేదన్నారు. గతంలో నిరసనతలను అణగదొక్కి ఇప్పుడు నిరసనకు దిగడం ఆశ్చర్యంగా ఉందన్నారు. బిఆర్ఎస్ నిరసనలతో రాష్ట్రంలో ఎంత ప్రజాస్వామ్యం ఉందో అర్థం అవుతుందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 30వేల ఉద్యోగాలతో పాటు జాబ్ నోఫికేషన్లు ఇచ్చామన్నారు. పదేండ్లుగా ఉద్యోగాల భర్తీని పట్టించుకోని బిఆర్ఎస్ జాబ్ క్యాలెండర్ కోసం డిమాండ్ చేయడం విడ్డూరంగా ఉందని, భర్తీలో ఉన్న చిక్కు ముడులను విప్పి నియామకాలు చేపట్టాలన్నారు.త్వరలో జాబ్ కాలెండర్ విడుదల చేస్తామని సీతక్క తెలిపారు.

## కెటిఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సిఎం రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జులై24:** బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నిత్యం ప్రజాసేవ చేస్తూ రాష్ట్రాభివృద్ధికి పాటు పడాలని కోరుకున్నారు. కెటిఆర్‌కు భగవంతుడు సంపూర్ణ ఆరోగ్యం ప్రసాదించాలన్నారు. తనకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన ముఖ్యమంత్రికి కెటిఆర్ కృతజ్ఞతలు తెలిపారు. కెటిఆర్ జన్మదిన సందర్భంగా పలువురు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి,బిఆర్ఎస్ నేతలు పటోళ్ల కార్తీక్‌రెడ్డి, క్రిషాంక్ తదితరులు ఆయనకు ఎక్స్ వేదికగా శుభాకాంక్షలు తెలిపారు.శాసనసభ ఆవరణలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఆయనను స్వయంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతో ఫోటోలు దిగారు. వారందరికీ కెటిఆర్ థాంక్స్ చెప్పారు.

## బడ్జెట్‌లో విద్యారంగానికి 20% నిధులు కేటాయించాలి

### బుధవారం జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో మేధావులు



సమావేశంలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ జి.హరగోపాల్

**హైదరాబాద్ (సైఫాబాద్), జులై 24 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో విద్యా రంగం అభివృద్ధి కోసం రాష్ట్ర బడ్జెట్‌లో విద్యకు 20 శాతం నిధులు కేటాయించాలని పలువురు మేధావులు, ప్రజా సంఘాలు, ఉపాధ్యా సంఘాలతో తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం బషీర్‌బాగ్‌లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశం డిమాండ్ చేసింది. ఈ సమావేశంలో కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ప్రొఫెసర్ కె.చక్రధర్‌రావు, జి.హరగోపాల్, కార్యనిర్వాహక అధ్యక్షుడు ప్రొఫెసర్ కె.లక్ష్మీనారాయణ, కె.రవీందర్, వై.అశోక్‌కుమార్, ఎం.సోమయ్య, కె. నారాయణ, ఎం.ఎస్.కిష్టప్ప, పి.మహేష్ తదితరులు మాట్లాడారు. ప్రభుత్వ విధానాలు ప్రజలకు అనుకూలంగా ఉంటే విద్య అనేది ఉద్యోగ అవకాశాలను పెంచుతుందని, సామాజిక చైతన్యం పెంచి సామాజిక అభివృద్ధికి తోడ్పడుతుందని, అట్టడుగు వర్గాల సామాజిక హోదాను కూడా పెంచుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత గత పది సంవత్సరాలు పాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, 2014లో విద్యకు బడ్జెట్‌లో 10.89 శాతం నిధులు కేటాయించగా 2023-24 నాటికి 6.6 శాతంకు తగ్గించిందని వారు ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం విద్యకు 20 శాతం నిధులు కేటాయిస్తే తప్ప ఇంతవరకు విద్యకు జరిగిన విధ్వంసాన్ని అరికట్టలేమని, అందువల్ల ప్రస్తుత బడ్జెట్ సమావేశాల్లో విద్యకు 20 శాతం నిధులు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు.



విద్యార్థులను అరెస్టు చేస్తున్న పోలీసులు

## 'చలో అసెంబ్లీ ముట్టడి'కి వచ్చిన పిడిఎస్‌యు విద్యార్థులు అరెస్టు

**హైదరాబాద్ (సైఫాబాద్), జులై 24 ప్రభాతవార్త:** బడ్జెట్‌లో విద్యారంగానికి 30 శాతం నిదులు కేటాయించాలని, నీట్ బాధ్యులకు న్యాయం చేయాలని, నీట్ పరీక్ష నిర్వహణ రాష్ట్రానికి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బుధవారం 'చలో అసెంబ్లీ ముట్టడి'కి వచ్చిన అనేక మంది పిడిఎస్‌యు విద్యార్థులను పోలీసులు బలవంతంగా అరెస్టు చేశారు. విద్యార్థులు గన్‌పార్క్, ఆల్ ఇండియా రెడియో నుంచి ర్యాలీగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ అసెంబ్లీ ముట్టడికి బయలు దేరారు. పోలీసులు అడ్డుకుని బలవంతంగా అరెస్టు చేశారు. అరెస్టు సందర్భంగా పోలీసులకు, విద్యార్థులకు వాగ్వివాదం జరిగింది. దీంతో విద్యార్థులు నిరసన వ్యక్తం చేశారు. కొంత సేపు ఉద్రిక్తత ఏర్పడింది. ఎట్టకేలకు పోలీసులు విద్యార్థులను అరెస్టు చేశారు. అంతకు ముందు పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బోనగిరి మధు, పొడపింగి నాగరాజు మాట్లాడుతూ బడ్జెట్‌లో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని, నీట్ పరీక్ష నిర్వహణ రాష్ట్రానికి ఇవ్వాలని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వంపై వత్తిడీ తీసుకురావాలని, అన్ని విశ్వవిద్యాలయాలకు విసిలను నియమించాలని, అన్ని రకాల పెండింగ్ బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు. విద్యాశాఖ మంత్రిని నియ నియమించాలనికోరారు. గత అర్థరాత్రి నుంచి ఈ కార్యక్రమాన్ని భగ్నం చేయడానికి పోలీసులు పలు జిల్లాల నుంచి నగరానికి వస్తున్న విద్యార్థులను ముందస్తుగా అరెస్టు చేయడం అన్యాయమని వారు విమర్శించారు. అరెస్టుయిన వారిలో పిడిఎస్‌యు నాయకులు సైదులు, సురేష్, నర్సింహారెడ్డి తదితరులు ఉన్నారు.

## అంగవైకల్యరహిత సమాజం కోసం భాగస్వాములు కండి

### పైలెట్ ప్రాజెక్టుగా బొంరాస్‌పేట్ మండలం ఎంపిక

### స్త్రీ శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి వాకిటి కరుణ




వీడియో కాన్ఫరెన్స్ వీక్షిస్తున్న కలెక్టర్ ప్రతీక్ జైన్, అంగన్‌వాడీలు తదితరులు

**బొంరాస్‌పేట్,జూలై 24ప్రభాతవార్త:** అంగ వైకల్య రహిత సమాజాన్ని నిర్మించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని స్త్రీ శిశు సంక్షేమశాఖ కార్యదర్శి వాకిటి కరుణ తెఎలిపారు.బుధవారం వికారాబాద్‌జిల్లా కొడంగల్ నియోజకవర్గంలోని బొంరాస్‌పేట్ మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికచేసి శారీరక వైకల్యంపై చేపట్టాల్సిన సర్వేపై ఏఎన్ఎంలు,ఆశా వర్కర్లు,అంగన్‌వాడీ, ఎంఎల్‌హెచ్‌పీ సూపర్‌వైజర్‌లకు జిల్లా వైద్య ఆరోగ్య ఆధ్వర్యంలో రైతు వేదిక భవనంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అవగాహన కార్యక్రమానికి విచ్చేసిన సిబ్బందిని ఉద్దేశించి ఆన్‌లైన్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కార్యదర్శి వాకిటి కరుణ మాట్లాడుతూ గ్రామాల్లో శారీరక వైకల్యంపై ఇంటింటి సర్వే చేసే క్రమంలో క్షేత్ర స్థాయిలో ప్రతి బిడ్డను క్షుణ్ణంగా పరిశీలించి వైకల్యాలను గుర్తించాలన్నారు.ఆరు సంవత్సరాల లోపు ఉన్న పిల్లల్లో వైకల్యాన్ని త్వరలో గుర్తించి మెరుగైన వైద్యాన్ని అందించినట్లయితే త్వరగా కోలుకునే అవకాశం ఉంటుందని అమె అన్నారు. అంగవైకల్యంతో పాటు శారీరక,మానసిక రుగ్మతలను కూడా గుర్తించి అవసరమైన చికిత్సలను చేయించడం జరుగుతుందని అమె అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ పేదరికంతో ఉండే కుటుంబాలను ఇలాంటి సర్వే మూలంగా ఎంతో లబ్ది పొందుతారని ఆయన అన్నారు. ఆశా,అంగన్‌వాడీ వర్కర్లు సర్వే నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కలెక్టర్ సూచించారు.అంగన్‌వాడీ,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కావాల్సిన వసతులపై నివేదికలు సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం రైతు వేదిక అవరణలో వన మహోత్సవంలో చెట్లను నాటారు. ఈ అవగాహన కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ ఉమాహారతి, డిఎం అండ్‌హెచ్ఓ పల్వాన్‌కుమార్,డైఓ బుచ్చిబాబు, డాక్టర్ రవీంద్రయాదవ్, డాక్టర్ శివరాజ్,డాక్టర్ హేమంత్‌లు పాల్గొన్నారు.

## రాజకీయాలు పక్కనబెట్టి రాష్ట్ర ప్రయోజనాల కోసం పోరాడాలి

### అసెంబ్లీలో సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని



**హైదరాబాద్, జులై 24, ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం నిధుల కేటాయింపు విషయంలో తెలంగాణపై వివక్ష ధోరణి ప్రదర్శిస్తోందని సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు విమర్శించారు. ఎమ్మెల్యేలంతా రాజకీయాలు పక్కనబెట్టి రాష్ట్ర ప్రయోజనాల కోసం కలిసి పోరాడాలని సూచించారు. బుధవారం తెలంగాణ అసెంబ్లీలో కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి అన్యాయంపై జరిగిన చర్చ సందర్భంగా కూనంనేని మాట్లాడారు. కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి చెందిన ఒక్క ప్రాజెక్టుకూ నిధులు కేటాయించకుండా ప్రధాని మోదీ కక్షపూరితంగా వ్యవహరించారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలను కేంద్రం పట్టించుకోలేదనీ, సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా ఢిల్లీకి వెళ్లి ప్రధాని మోదీకి వినతిపత్రం ఇచ్చినప్పటికీ ప్రధాన ప్రాజెక్టులకు నిధులు కేటాయించకుండా వివక్ష ప్రదర్శించారని విమర్శించారు. విభజన చట్టం ప్రకారం తెలంగాణకు ఎక్కువ నిధులు రావాల్సి ఉండగా, కేంద్రం వాటన్నింటినీ పక్కనబెట్టిందని ఆరోపించారు. రాష్ట్రాలు లేకపోతే కేంద్రం లేదని గతంలో దివంగత సీఎం ఎన్టీయార్ అన్న మాటలను ఈ సందర్భంగా కూనంనేని గుర్తుచేశారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రాజెక్టులు సంస్థల కోసం కేంద్రం నిధులేమీ పెద్దగా కేటాయించలేదన్నారు. అయితే, ప్రభుత్వం కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయంపై అసెంబ్లీలో జరిగిన చర్చలో సభ్యులు రాజకీయాలను దృష్టిలో ఉంచుకుని మాట్లాడుతున్నట్లుగా అనిపిస్తోందని వ్యాఖ్యానించారు. ఎమ్మెల్యేల వైఖరిని రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారనీ, ఇది మంచి పద్ధతి కాదని వ్యాఖ్యానించారు. తెలంగాణకు నిధుల కేటాయింపు అంశంపై రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న పోరాటానికి ఎమ్మెల్యేలంతా కలసి రావాలని ఈ సందర్భంగా కూనంనేని వ్యాఖ్యానించారు. కాగా, ఈ చర్చలో పాల్గొన్న ఎంఐఎం ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్ తెలంగాణకు నిధుల కేటాయింపుపై రాష్ట్ర ప్రభుత్వం చేసే పోరాటానికి తమ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు.

# ఆర్టీసీపై అసెంబ్లీలో వాడివేడి చర్చ

### అధికార, ప్రతిపక్ష బిఆర్ఎస్ మధ్య మాటల తూటాలు

**హైదరాబాద్, జూలై 24, ప్రభాతవార్త:** ఆర్టీసీపై శాసనసభలో వాడీ వేడీ చర్చ జరిగింది. ప్రధానంగా అధికార, ప్రతిపక్షా బిఆర్ఎస్ మధ్య మాటల తూటాలు పేలాయి. శాసనసభలో బుధవారం ప్రశ్నోత్తరాల సమయంలో ఆర్టీసీపై బిఆర్ఎస్ సభ్యుడు హరీష్‌రావు పలు ప్రశ్నలు సంధించారు. వాటికి సూటిగా సమాధానం చెప్పాలంటూ డిమాండ్ చేశారు. సంస్థల్లో కార్మికులపై పని వత్తిడి, పిఆర్సీ, ప్రభుత్వంలో విలీనం, పెండింగ్ బకాయిల విడుదల, కార్మిక సంఘాల పునరుద్ధరణ తదితర అంశాలను గూర్చి లేవనెత్తారు. దీనిపై రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తనదైన శైలిలో సమాధానం చెప్పారు. ఇదే సమయంలో గత ప్రభుత్వం, బిఆర్ఎస్ నేతలపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. దీనిపై హరీష్‌రావు అభ్యంతరం వ్యక్తం చేశారు. తమకు మాట్లాడే అవకాశం ఇవ్వాలని ఆందోళన వ్యక్తం చేశారు. శాసనసభా వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు కలుగ చేసుకుని ప్రశ్నోత్తరాల సమయంలో సుదీర్ఘంగా చర్చించడం సరికాదన్నారు. సభ్యుల సమయం వృధా చేయద్దని, పలు ప్రశ్నలకు చర్చ జరగాలని, మిగిలిన సభ్యులకు మాట్లాడే వీలు కల్పించాలని తెలిపారు. తదుపరి స్పీకర్ గడ్డం సాయికుమార్ సిపిఐ సభ్యులు కె సాంబశివరావుకు మాట్లాడే అవకాశం ఇచ్చారు. న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం 52 రోజుల పాటు ఆర్టీసీ కార్మికులు సమ్మె చేస్తే అప్పటి ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. ఆర్టీసీపై మాట్లాడే హక్కులేకుండా, కార్మికుల అడ్డును తొలగించే పరిస్థితి కల్పించారని విమర్శించారు. హుజుర్‌నగర్ ఎన్నికల సమయంలో తాము బిఆర్ఎస్‌కు మద్దతు ఇచ్చినా తదుపరి ఉపసంహరించుకున్నామని వెల్లడించారు. ఆనాడు చేసిన తప్పులను సరిచేయాలని కోరారు. పెండింగ్ డిఎ బకాయిలు, ప్రభు త్వంలో విలీనం, వేతన సవరణ ఒప్పందం అమలు చేయాలని విజ్ఞప్తి చేస్తూ గత ప్రభుత్వ హయంలో జరిగిన కార్మిక వ్యతిరేక విధానాలను గూర్చి మాట్లాడారు. ఇందుకు హరీష్‌రావు అభ్యంతరం చెప్పారు. మంత్రి శ్రీధర్‌బాబు కౌంటరిస్తూ బిఆర్ఎస్ నాయకులు సభ రూల్స్ తెలుసుకోవాలన్నారు. క్వశ్చన్ అవర్‌లో ఏమి అడగాలో తెలియదా అంటూ ఈ ఉపన్యాసం ఏమిటని ప్రశ్నించారు. ఉపన్యాసాలు వద్దని, ప్రశ్నలు మాత్రమే అడగాలని, సభకు సహకరించాలని సూచించారు. దీనికి హరీష్‌రావు మాట్లాడుతూ మంత్రి శ్రీధర్‌బాబు వ్యాఖ్యలు దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉన్నాయన్నారు. ప్రశ్నోత్తరాల సమయంలో సరైన సమాధానాలు రాక గతంలో కాంగ్రెస్ చాలాసార్లు వాకౌట్ చేసిందని చెప్పారు. సభ్యుల ప్రశ్నలకు సరైన సమాధానం చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. తాము మాట్లాడతామంటే సమయం వృధా అవుతుందని అంటూనే ప్రశ్నతో సబంధం లేని వారికి మాట్లాడే అవకాశం ఇస్తే అప్పుడు సమయం వృధాకాదా అని ప్రశ్నించారు. దీనిపై సీఎం జోక్యం చేసకుని అందుకు దారి తీసిన పర్ధితులను గూర్చి వివరించారు. తదుపరి స్పీకర్ ప్రశ్నోత్తరాల కార్యక్రమం ముగిసినట్లు ప్రకటించారు.

## ఆర్టీసీని చంపేందుకు బిఆర్ఎస్ కుట్ర: రవాణా మంత్రి ప్రభాకర్

### కార్మికుల సంక్షేమం, సంస్థ అభివృద్ధే ధ్యేయం

**హైదరాబాద్, జూలై 24, ప్రభాతవార్త:** ఆర్టీసీని చంపేందుకు గత బిఆర్ఎస్ ప్రభుత్వం కుట్ర చేసిందని రవణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. ప్రజా రవాణా, ఆర్టీసీ అభివృద్ధి, కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నామని చెప్పారు. శాసనసభలో బుధవారం ప్రశ్నోత్తరాల సమయంలో ఆర్టీసీపై బిఆర్ఎస్ సభ్యులు తన్నీరు హరీష్‌రావు అడిని ప్రశ్నలకు మంత్రి సమాధానమిస్తూ మహలక్ష్మి పధకం కారణంగా కార్మికులపై పని వత్తిడి పెరిగిన మాట వాస్తవమేనని, అయితే అదనపు సమయానికి అదనపు వేతనం ఇస్తున్నామన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఆర్టీసీ యూనియన్లను రద్దు చేసిందని చెప్పారు. ఆర్టీసీ కార్మికులపై ఆ పార్టీ నేతలు మొసలి కన్నీరు కారుస్తున్నారని విమర్శించారు. కార్మికులు 52 రోజుల పాటు సమ్మె చేసినా అప్పటి ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. సమ్మె సమయంలో ఖమ్మంలో కార్మికుడు ఆత్మహత్య చేసుకున్నాడని, అయినా ప్రభుత్వంలో చలనం లేదని మండిపడ్డారు. ఎన్నికల ముందు ఆదరాబాదరాగా ప్రభుత్వంలో విలీనం చేశారని ఆరోపించారు. సంస్థ 7 వేల కోట్ల రూపాయల అప్పులతో బిఆర్ఎస్ ప్రభుత్వం తమకు అప్పగించిందన్నారు. ఎగ్జిక్యూటివ్ డైరక్టర్‌ను ఎండిగా పట్టి సంస్థను గత ప్రభుత్వం నడిపించిందని విమర్శించారు. రిటైర్డ్ ఇడిని ఎండిగా ఎందుకు పెట్టిందో చెప్పాలన్నారు. బిఆర్ఎస్ పార్టీకి ఆర్టీసీ గూర్చి మాట్లాడే అర్హత లేదని చెప్పారు. ఆర్టీసీకి 2013 నుండి ఇవ్వాల్సిన బకాయిలను తమ ప్రభుత్వం చెల్లించిందని తెలిపారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత ప్రయాణం



నిమిత్తం ఆర్టీసీకి ఇప్పటికే 2వేల కోట్ల రూపాయలు ఇచ్చామని వివరించారు. తమ ప్రభుత్వం ఆర్టీసీకి నెలకు 300కోట్ల రూపాయలు ఇస్తోందన్నారు. సంస్థకు కొత్త బస్సులు కొంటున్నామని, 3,035 మంది ఉద్యోగులను నియమిస్తున్నామని వెల్లడించారు. గత మూడు నెలల నుండి ఆర్టీసీ లాభాల్లో నడుస్తోందని తెలిపారు.

**అన్నీ సవ్యంగా ఉంటేనే ఫిట్ నెస్:** రాష్ట్రంలో 24 వేల స్కూలు బస్సులు ఉన్నాయని, వాటన్నింటిపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఆర్టీసీస్కూల్ బస్సుల ఫిట్‌నెస్‌పై సభ్యులు రాజ్ ఠాగూర్, ఆది శ్రీనివాస్, వాకాడి శ్రీహరి అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిస్తూ ఆన్‌లైన్‌లో స్లాట్ బుకింగ్ చేసుకుని, అన్నీ సవ్యంగా ఉంటేనే ఫిట్‌నెస్ సర్టిఫికెట్ ఇస్తున్నామని స్పష్టం చేశారు. 15 సంవత్సరాలు దాటిని బస్సులను స్క్రాప్ చేస్తున్నామని తెలిపారు. మెడికల్ కిట్ ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. స్కూళ్లకు వెళ్లే విద్యార్థులకు అనుగుణంగా బస్సులు నడుపుతామని వెల్లడించారు. నిర్లక్ష్యం లేకుండా విద్యార్థులకు రవాణా సౌకార్యలు కల్పిస్తామన్నారు.


## సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తాం..

### రైతులకు 2పంటలకు సాగునీరు

### గుడిపల్లి రిజర్వాయర్ నుంచి కల్వకుర్తి ఎస్ఐఎస్ ఆయకట్టుకు సాగునీరు విడుదల

### రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటకశాఖ మంత్రి జూపల్లి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూలై 24 ప్రభాతవార్త:** సీఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలో ఉమ్మడి పాలమూరు జిల్లాలోని పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేస్తామని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి వర్యులు జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి రైతులకు 2 పంటలకు సాగునీరు అందించడమే సీఎం రేవంత్‌రెడ్డి లక్ష్యంగా పని చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. బుధవారం గుడిపల్లిగట్టు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుంచి ఆయాకట్టుకు రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి వర్యులు జూపల్లి కృష్ణారావు మోటార్లకు ప్రత్యేక పూజలు చేసి నీటిని విడుదల చేశారు. కల్వకుర్తి ప్రాజెక్టు పరిధిలోని 3.65లక్షల ఎకరాల ఆయకట్టులో మూడింట రెండువంతులకు పైగా గుడిపల్లి గట్టు రిజర్వాయర్ నుంచి నీరు అందుతుందని, రిజర్వాయర్ నుంచి నాగర్‌కర్నూల్, కల్వకుర్తి, అచ్చంపేట ప్రధాన కాల్వలకు జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్, ఎమ్మెల్యేలు కూచకుళ్ల రాజేష్‌రెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి, చిక్కుడు వంశీకృష్ణ, మెఘారెడ్డిలతో కలిసి మంత్రి నీటిని విడుదల చేశారు. ఒక పంపు ద్వారా ప్రతి రోజు 650 క్యూసెక్కులనీటిని విడుదల చేయనున్నట్లు ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ జిల్లాలోని కల్వకుర్తి, అచ్చంపేట, నాగర్‌కర్నల్ నియోజకవర్గాల రైతులకు వాన దేవుడి దయతో 2 పంటలకు సాగునీరు అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఇటీవలే ఉమ్మడి ప్రాజెక్టుల సమీక్ష సమావేశంలో పనుల పురోగతిపై వేగవంతం చేసేలా చర్యలు తీసుకున్నట్లు మంత్రి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టుపై ప్రత్యేక శ్రద్ధ వహించిందని, అందుకు సీఎం రేవంత్‌రెడ్డి కృత నిశ్చయంతో ఉన్నారన్నారు. జిల్లాలోని వివిధ ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు ఎమ్మెల్యేలంతా రాష్ట్ర స్థాయిలో పర్యవేక్షణ చేస్తున్నారన్నారు. అనంతరం కృష్ణమ్మకు పూలతో స్వాగతం పలికారు. అంతకు మందు ఇంజనీరింగ్ అధికారులతో మంత్రి సమావేశమై నీటి లభ్యత, విద్యుత్ వినియోగం తదితర అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ అధికారులు ఎస్సీ సత్యనారాయణరెడ్డి, ఈఈ రవీందర్, ఎస్వీఎస్ కంపెనీ ఎండీ. శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



కృష్ణమ్మకు పూజలు నిర్వహిస్తున్న మంత్రులు, ఎమ్మెల్యేలు

# 5రోజులు..47టిఎంసీలు


**మహబూబ్‌నగర్ బ్యూరో,జూలై 24, ప్రభాతవార్త :** గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు ప్రాజెక్టులకు జలకళ సంతరించుకున్నది. కర్ణాటక ఎగువ ప్రాంతంలో ఆల్మట్టి, నారాయణపూర్ డ్యాం పరిసర ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు కృష్ణమ్మ ఉధృతంగా ప్రవహిస్తున్నది. గత ఐదు రోజులుగా ఎగువ ప్రాంతాల నుంచి భారీగా వరద వస్తుండడంతో ప్రాజెక్టులకు భారీగా నీరు చేరుతున్నది. ఈక్రమంలో శ్రీశైలం జలాశయంలో ఐదు రోజులకు 47టీఎంసీల వరద చేరింది. దీంతో డెడ్ స్టోరేజీలో ఉన్న జలాశయానికి కృష్ణమ్మ పరవళ్ల తొక్కుతున్నది. గురువారం నారాయణపూర్ ప్రాజెక్ట నుంచి అత్యధికం స్థాయిలో 2.30లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతుండడంతో లోతట్టు ప్రాంతాలను యంత్రాంగం అప్రమత్తం చేసింది.



**శ్రీశైలం జలాశయానికి పెరుగుతున్న నీటిమట్టం 833అడుగులకు చేరిన శ్రీశైలం డ్యాం**

**జూరాల నుంచి 41గేట్ల ద్వారా నీటి విడుదల**

**నారాయణపూర్ ప్రాజెక్టు లోతట్టు ప్రాంతాలు అప్రమత్తం**



**ప్రియదర్శిని జూరాలకు..**

ఎగువ ప్రాంతంలో కురుస్తున్న వర్షాలకు ప్రాజెక్టులకు వరద పోటెత్తింది. బుధవారం 1,65,000 క్యూసెక్కుల వరద డ్యాంకు చేరగా 41గేట్లు ఎత్తి స్పిల్ వే ద్వారా 1,50,593 క్యూసెక్కులు, పవర్ హౌజ్ ద్వారా 24వేల688క్యూసెక్కులు దిగువకు వదిలారు. జూరాలలో పూర్తి స్థాయి నీటి మట్టం 9.657 టీఎం సీలకు గానూ ప్రస్తుతం 6.218టీఎంసీల నీరు నిల్వ ఉన్నది. ఎగువ, దిగువ జూరాల జల విద్యుత్ కేంద్రా ల్లోని 276 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కొనసాగింది. జూరాల నుంచి భీమా లిఫ్ట్ -1కు 1300 క్యూసెక్కులు,నెట్టెంపాడు 1500క్యూసెక్కులు విడుదల చేశారు. మొత్తం జూరాల నుంచి 179527క్యూసెక్కులు దిగువకు వదిలారు. ప్రియదర్శిని జూరాల డ్యాంకు వరద రావడంతో జలకళనుసంతరించుకున్నది.కర్ణాటక, ఆంధ్రా నుంచి పెద్ద ఎత్తున పర్యాటకులు తరలివ స్తున్నారు.

**నారాయణపూర్ ప్రాజెక్టు ప్రాంతంలో హెచ్చరికలు..**

కర్ణాటకలోని ఎగువ ప్రాంతంలో కురుస్తున్న వర్షాలకు కృష్ణమ్మ ఉగ్రరూపం దాల్చుతున్నది. కృష్ణా బేసిన్‌లోని ప్రాజెక్టులకు భారీగా వరద వచ్చి చేరుతున్నది. ఎగువన ఉన్న ఆల్మట్టి, నారాయణపూర్ ప్రాజెక్టులకు వరద పోటెత్తింది. కర్ణాటకలోని ఆల్మట్టి ప్రాజెక్టుకు 1,78,528 క్యూసెక్కుల వరద చేరడంతో ఆల్మట్టి ప్రాజెక్ట గేట్ల ద్వారా 1,97000క్యూసెక్కులు దిగువకు నీటిని వదులుతున్నారు. నారాయణపూర్ ప్రాజెక్టుకు 2.25,000క్యూసెక్కుల భారీ వరద వస్తుండడంతో 2,30,000క్యూసెక్కులు దిగువకు వదులుతున్నట్లు అధికారులు వెల్లడించారు. గురువారం సాయంత్రం 7గంటల నుంచి రాత్రి 11గంటల వరకు నిరంతరంగా 230,000క్యూసెక్కుల వరద నీటిని దిగువకు వదలుతున్నట్లు తెలిపారు. దీంతో నారాయణపూర్ ప్రాజెక్ట పరివాహక ప్రాంతాలు, లోతట్టు ప్రాంతాల ప్రజలను అధికార యంత్రాంగం అప్రమత్తం చేసింది. భారీగా వరద జలాలు దిగువకు వదులుతున్న నేపథ్యం తో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

**849అడుగులకు శ్రీశైలం డ్యాం..**

జూరాల నుంచి 41గేట్ల ద్వారా నీటిని దిగువకు విడుదల చేయడంతో శ్రీశైలం డ్యాంకు భారీగా ఇన్‌ఫ్లో నమోదైంది. శ్రీశైలం జలాశయానికి సాయంత్రం 6గంటల సమాచారం మేరకు లక్షా75వేల 448క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదైంది. శ్రీశైలం జలాశయ నీటిమట్టం 885అడుగులు, 215.807 టీఎంసీలకుగానూ ప్రస్తుతం 849.80 అడుగులు, 79.6340 టీఎంసీల నీటి నిల్వ ఉన్నది. గత ఐదు రోజుల కిందట ఈనెల 19న ప్రాజెక్ట నీటిమట్టం 807అడుగులు, 33టీఎంసీలుగా నమోదు కాగా ప్రస్తుతం 79.6టీఎంసీలకు చేరింది. ఐదు రోజుల్లో 47టీఎంసీలు డ్యాంకు చేరాయి. ఇదే స్థాయిలో ఇన్‌ఫ్లో ఉంటే మరో వారం రోజుల్లో నీటిమట్టం గరిష్ట స్థాయికి చేరుకుంటుందని అధికారులు చెబుతున్నారు.



బుధవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతున్న హరీష్‌రావు

## ఆర్టీసిపై ప్రభుత్వం స్పష్టమైన వైఖరి తెలపాలి

## ప్రశ్నిస్తే అధికార బలంతో మా గొంతు నొక్కే ప్రయత్నం

## మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు

శాసనసభలో అధికారబలంతో ప్రభుత్వం తమ గొంతు నొక్కేసిందని మాజీ మంత్రి హరీష్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈమేరకు బుధవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఎమ్మెల్యేలు కౌశిక్‌రెడ్డి ,కొత్త ప్రభాకర్‌రెడ్డిలతో కలిసి మాట్లాడారు. ప్రభుత్వం ఆర్టిసికార్మికుల సమస్యలపై సమాధానం చెప్పకుండా పారిపోయింది. మేము సూటి ప్రశ్నలు వేసినా సమాధానం చెప్పకుండా ఊకదంపుడు ఉపన్యాసాలు చెప్పి, ఆరోపణలు చేసి తప్పించుకోవాలని చూస్తుందన్నారు. ఆర్టీసి కార్మికులను ఎపనపటినుంచి ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణిస్తారని అడిగితే సమాధానం చెప్పకుండా దాటేశారు. యూనియన్ పునరుద్దరణ గురించి అడిగితే సమాధానం లేదు. మహాలక్ష్మీ పథకానికి డబ్బులు ఇవ్వలేదు. ఎన్నికల ముందు ఆర్టీసి కార్మికులకు ఏం చెప్పారు..ఇప్పుడు ఏం చేస్తున్నారో కార్మికులందరూ చూస్తున్నారన్నారు. అధికారంలోకి వచ్చిన సంవత్సరం లోపు రెండులక్షల ఉద్యోగాలు ఇస్తామని కాంగ్రెస్‌పార్టీ చెప్పింది. గ్రూప్1, మెయిన్స్‌కు 1:100 నిష్పత్తిలో అభ్యర్థులను ఎంపిక చేయాలని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు భట్టి డిమాండ్ చేశారు. ఇప్పుడు నిరుద్యోగులు డిమాండ్ చేస్తే పట్టించుకోవడం లేదు. రాష్ట్రంలో 21వేల టీచర్‌పోస్టులు ఖాళీగా ఉన్నాయి. కాంగ్రెస్ వస్తే 25వేల పోస్టులతో మెగా డిఎస్సీని నిర్వహిస్తామని రేవంత్‌రెడ్డి చెప్పారు. కానీ ఎలాంటి చర్యలు తీసుకోలేదు. కాంగ్రెస్ ఎన్నికల ముందే ఆర్టీసి కార్మికులకు, నిరుద్యోగులకు అనేక హామీలు ఇచ్చింది కానీ ఇప్పుడు వాటి గురించి అడిగితే సమాధానం దాటవేస్తుందని హరీష్‌రావు మండిపడ్డారు.

## చెరో 8సీట్లు ఇచ్చినా ..8పైసలు తేలేదు: బిఆర్ఎస్ ఎమ్మెల్యే కెపీ వివేకానంద

కాంగ్రెస్,బిజెపికిలకు చెరో 8సీట్లు ఇచ్చినా తెలంగాణకు 8పైసలు తీసుకురాలేదని బిఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద అన్నారు. బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కూడా కేంద్రం నిధులు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేసిందన్నారు. అయినప్పటికీ అప్పటి సిఎం కెసిఆర్ స్వశక్తితో తెలంగాణను అభివృద్ధి చేశారని అన్నారు. అఖిలపక్షం ఏర్పాటు చేస్తే పక్క రాష్ట్రం ఏపీగురించి మాట్లాడారని , తెలంగాణ రాష్ట్ర హక్కుల కోసం కాంగ్రెస్ ఎందుకు అడగలేదని ప్రశ్నించారు. అమలు కాని హామీలు ఇచ్చిన సిఎం అసెంబ్లీలో తీర్మాణం అంటూ కొత్త నాటకానికి తెరలేపారన్నారు. కాంగ్రెస్,బిజెపిలు రెండూ తెలంగాణకు తీరని అన్యాయం చేశాయని వివేకానంద మండిపడ్డారు.

## ఆగస్టు 15లోపు 2లక్షల రుణమాఫీ : ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

సిఎం రేవంత్‌రెడ్డి నాయత్వాన రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ జరిగిందని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. తెలంగాణలో ఏరైతు అప్పుల పాలు కాకూడదని భావిభారత ప్రధాని రాహుల్‌గాంధీ వరంగల్ డిక్లరేషన్‌లో చెప్పాడన్నారు. రాహుల్‌గాంధీ మాటను శిలాశాసనంగా భావించి సిఎం రేవంత్‌రెడ్డి నిర్ణయం తీసుకున్నారని అందుకు సిఎంకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈసందర్భంగా యాదగిరి లక్ష్మీనర్సింహ్మస్వామికి ప్రత్యేక పూజలు జరిపి ..స్వామి ఆశీస్సులు ఉండాలని అసెంబ్లీలో అందరికీ ప్రసాదాలు పంపిణీ చేశ్యామన్నారు. అన్ని పార్టీల ఎమ్మెల్యేలకు ప్రతిపక్ష నాయకులకు ప్రసాదం పంపిణీ చేశామని ,ఆగస్టు 15లోపు రెండులక్షల రుణమాఫీ ప్రభుత్వం పూర్తి చేస్తుందని ఐలయ్య పేర్కొన్నారు.

## కేంద్రబడ్జెట్‌కు వ్యతిరేకంగా తీర్మానం బాధాకరం బిజెపి ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు

కేంద్రబడ్జెట్‌కు వ్యతిరేకంగా తీర్మాణం పెట్టడం బాధాకరమని బిజెపి ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు అన్నారు. ఏపీకి కేవలం 15వేల కోట్లు లోన్‌గా కేంద్రం ఇచ్చిందన్నారు. కానీ రాష్ట్రానికి గతంలో కేంద్రం 30వేలకోట్లు గ్రాంట్‌గా ఇచ్చిందని గుర్తుచేశారు. శాసనసభలో మంత్రులు అడ్డగోలుగా కేంద్రంపై అబద్దాలు చెప్పారని ,ఒక్కరోజు కేంద్రం రాష్ట్రానికి సహకారం నిలిపేస్తే రాష్ట్ర ప్రభుత్వాన్ని నడిపే దమ్ము ఉందా అని సిఎం రేవంత్‌రెడ్డికి సవాలు విసిరారు. నిధులేమో కేంద్రానికి ..ప్రచారమేమో రాష్ట్రానిదని మండిపడ్డారు. అకాల వర్షాలతో గోదావారి పరివాహక ప్రాంతం నీట మునిగిందని ,రాష్ట్ర ప్రభుత్వం ఎక్కడ సహాయక చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. ప్రభుత్వం పంటనష్టం కింద ఎకరానికి 20వేలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

## రాజకీయ ప్రయోజనాలకోసమే కేంద్రంపై విమర్శలు బిజెపి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పాయల్ శంకర్

రాజకీయ ప్రయోజనాల కోసం కేంద్రాన్ని విమర్శించడం రాష్ట్ర మంత్రులు పనిగా పెట్టుకున్నారని బిజెపి డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ పాయల్ శంకర్ అన్నారు. ఆరుగ్యారెంటీల వైఫల్యాన్ని కప్పి పుచ్చుకోవడానికి కేంద్ర బడ్జెట్‌పై తీర్మాణం ప్రవేశపెట్టారన్నారు. కాంగ్రెస్ ఆరుగ్యారెంటీలపై బిజెపి పోరాడుతూనే ఉంటుందన్నారు. కేంద్ర నుంచి రావాల్సిన నిధులు వస్తూనే ఉన్నాయని అవన్నీ మర్చిపోయి కేంద్రాన్ని బదనాం చేయడం సరికాదన్నారు. రాష్ట్రంలో పనులు చేయడానికి నిధులు లేవని వాటినుంచి తప్పించుకోవడానికే ఈతీర్మాణం ప్రవేశపెట్టారని ఆరోపించారు.

# అస్మదీయులకు అనుకూలం, తస్మదీయులకు సుదూరం

**నీటిపారుదలశాఖ బదలీలలో అక్రమాలు**

**ఆశ్రితుల కోసం చక్రం తిప్పన ఓ అధికారి**

**కౌన్సెలింగ్ లేకుండానే అధికారులకు బదలీలు**

**హైదరాబాద్,జూలై 24,ప్రభాతవార్త:** నీటిపారుదల శాఖలో బదిలీలలో అనేక అక్రమాలు చోటు చేసుకోవడంతో ఉద్యోగులు ఆగ్రహావేశాలతో మండిపడుతున్నారు. అస్మదీయులకు అనుకూల పోస్టింగ్‌లు తస్మదీయులకు సుదూరప్రాంతాల్లో పోస్టింగ్‌లు ఇచ్చి స్వంతలాభం చూసుకొని ఉద్యోగులకు క్షోభకు గురిచేసినట్లు ఆరోపణలు గుప్పుమంటున్నాయి. ముఖ్యంగా హైదరాబాద్ చీఫ్ ఇంజనీర్ బదిలీల విషయంలో చేతివాటం ఒక అధికారి ప్రదర్శిచడంతో అర్హులకు అత్యంతమారుమూల ప్రాంతాలకు పంపి అనర్హులను అందలాలు ఎక్కించారని నీటిపారుదలశాఖలో ఉద్యోగులు చర్చించుకుంటున్నారు. రాష్ట్రప్రభుత్వం సాధారణ బదిలీలకోసం జారీచేసిన జివో 80 స్పష్టంగా కౌన్సెలింగ్ ద్వారా వన్‌బైవన్‌గా సీనియార్టీ ప్రాతిపదికన ఐచ్చికతను ప్రామాణికంగా తీసుకొని బదిలీలు చేయాలని స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చారు. నీటిపారుదలశాఖ యూనిట్ల పరిధిలోని సర్కిల్, డివిజన్‌లకు చెందిన అనెక్సర్ నివేదిక అనుసరించి బదిలీలు చేయకుండా జివో 80 మార్గదర్శకాలను తుంగలోకి తొక్కారని ఉద్యోగులు ఆవేదన చెందతున్నారు. యూనిట్‌లోని కార్యాలయల బదిలీ కోరుకొనే సిబ్బంది ఎనెక్సర్ నివేదికల్లో తమ అభిప్రాయాలు వర్క్‌లోడ్ వారివారి అనుభం అడ్మినిస్టేటివ్ గ్రౌండ్ కింద అన్ని వివరాలు పొందుపరిచి నివేదికను సమర్పించారు. హైదరాబాద్ ముఖ్యంగా చీఫ్ ఇంజనీరింగ్ కార్యాలయంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయాల్లో కార్యనిర్వహఖ ఇంజనీరింగ్ కార్యాయలయంలో పనిచేసే అన్ని అర్హతలున్న డిపార్టుమెంట్ పరీక్షలు పాసైనా డిగ్రీతో పాటు అనేక ప్రాతిపాదిత పరీక్షలు పాసైనా సీనియర్లుగా ఉన్నవారిని జిల్లాలకు పంపి జూనియర్లు తీసుకొచి ఇక్కడ కొలువులు ఇచ్చారని బాధిత ఇంజనీర్లు మసిలిపోతున్నారు. ప్రభుత్వం జీవోలో ఎవరైనా ఉద్యోగులు వ్యక్తిగతంగా అనారోగ్యంకు గురైనా లేదా వారి కుటుంబసభ్యులు దీర్ఘకాలిక వ్యాధులతో అత్యవసర వైద్యసేవలు అందుబాటులో ఉండాల్సిన వారి కోసం మినహాయింపులు ఇచ్చినా కూడా ఆకోటలో కూడా కొంత మంది పైరవీకారులు సంపూర్ణ ఆరోగ్య వంతులు మాత్రమే వచ్చారని ఉద్యోగులు ఆరోపిస్తున్నారు. సంపూర్ణ ఆరోగ్యవంతలను హైదరాబాద్ చుట్టపక్కల ప్రాంతాల్లో పోస్టింగ్ ఇచ్చి మిగితా బాధిత ఇంజనీర్లను జిల్లాలకు పంపడం జరిగిందని వారు ఆగ్రహం చెందతున్నారు. ఉద్యోగసంఘాలతో కూడా కుమ్మక్కై ఒక అధికారి కౌన్సెలింగ్‌లో వారిని దూరంగా ఉంచి అంతా తానై బదిలీ చక్రం తిప్పి పెద్ద ఎత్తున అక్రమార్జనకు పాల్పడుతూ అస్మదీయులకు అనువైన ప్రాంతాల్లో పోస్టింగ్ ఇచ్చారని ఉద్యోగులు ఆవేదన చెందుతున్నారు. చీఫ్ ఇంజనీర్ కార్యలయంలోకి రీ ఆర్గనైజేషన్‌లో భాగంగా హైదరాబాద్‌కు వచ్చి పనిచేస్తున్న సూపరిటెండెంట్ ఈ అవినీతి బదిలీలలో కీలక పాత్రపోషించారని ఆరోపణులు గుప్పుమంటున్నాయి. గతంలో పనిచేసిన కార్యాయలంలో ఆ సూపరిటెండెంట్‌పై అనేక అవినీతి ఆరోపణలు కూడా ఉండటమేకాదు సదరు ఉద్యోగిపై కేసులు కూడా ఉన్నాయని సస్పెండ్ అయినారని బాధితులు గుర్తుచేసుకొంటున్నారు. సదరు అధికారి రీ ఆర్గనైజేషన్‌కు ముందు తనతో పనిచేసిన సిబ్బందిని హైదరాబాద్‌లో అనువైన ప్రాంతాల్లో అనర్హులైనా పోస్టింగ్ ఇచ్చి అర్హులను హైదాబాద్‌కు దూరంగా పంపుతున్నారని ఆరోపణలు వస్తున్నాయి. సదరు అధికారిణి తన సామాజిక వర్గం వారిని హైదరాబాద్‌లో పోస్టింగ్ ఇచ్చుకొని బలహీనవర్గాలు ఇరత వర్గాలను సుదూరప్రాంతాలకు బదిలీ చేస్తున్నట్లు బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ అధికారి హైదరాబాద్ చీఫ్ ఇంజనీర్ కార్యాలయంలోకి వచ్చాక ఎస్ఇ, ఇఇ కార్యాలయాల్లో ఉద్యోగులు అనే ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు ఆరోపిస్తున్నారు. హైదరాబాద్ చీఫ్ ఇంజనీర్‌గా ఉన్న ఓ అధికారి బదిలీ ముందు అన్ని కూడా ప్రభుత్వం ఇచ్చిన ట్రాన్స్‌ఫర్ బదిలీ జోవో నిబంధల ప్రకారం సరిచేసిన నివేదికని ఆ అధికారి బదిలీ కావడంతో పూర్తి నివేదికలని తప్పుదారి పట్టించి చీఫ్ ఇంజనీర్ కార్యాలయం కింద ఉన్న కార్యాలయాల వచ్చిటువంటి రిటెన్షన్ ఆర్డర్స్ ఆరోగ్య సంబంధించినటువంటి రిక్వెస్టులను పూర్తిగా తారుమారు చేసినట్లు ఉద్యోగలు ఆరోపణలు చేస్తున్నారు.ప్రభుత్వం చెప్పనటువంటి 40శాతం ఉద్యోగులను ముందుగా హైదరాబాద్‌లో ఉన్న కార్యాలయాలలో సర్ధుబాటు చేయాలి ఆ తరువాత జిల్లాలకు పంపాలి అంతేకాదు రిక్వెస్టు బదిలీలు కూడా జరుపుకొనే అవకాశం కూడా ఉంది అయితే 40శాతం మంది ఉద్యోగులను బదిలీపేరుతో జిల్లాలకు పంపి రిక్వెస్టు ట్రాన్స్‌ఫర్ చేసుకొనే అందరిని సదరు సూపరిటెండెంట్ పనిచేసే చీఫ్ ఇంజనీరు కార్యాలయంకు తన మొత్తం ఆశ్రిత బృందంను తీసుకొచ్చి ఒక పథకం ప్రకారం పోస్టింగ్ ఇచ్చారని వారు ఆవేదనతో ఆరోపణలు చేస్తున్నారు. చేవెళ్ళ సర్కిల్‌లో పనిచేసేవారిని హైదరాబాద్‌కు తీసుకొని రావడంలో జరిగిన మతలబు నిగ్గుదీయాలని విజిలెన్స్ విచారణ చేపట్టాలని వారు డిమాండ్ చేస్తున్నారు. హైదరాబాద్‌లో పనిచేసేవారిని చేవెళ్ళకు బదిలీచేయడం జరిగింది. సదరు అధికారిణి లీలపై ఏసిబి, విజిలెన్స్ వంటి విచారణ సంస్థలలో కూడా ఫిర్యాదులు చేయాలని బాధిత బదిలీ ఉద్యోగులు నిర్ణయించినట్లు తెలిసింది.

# నేడే బడ్జెట్

>> తర్వాత ఈ పది ఏళ్లలో ఒక్కసారి కూడా బడ్జెట్ అంచనాల ప్రకారం వందశాతం వ్యయం చేయలేదు. ఈ ఏడాది ఆ లక్ష్యాన్ని సాధించేలా వాస్తవిక బడ్జెట్ ఉండాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. గత పదేళ్లలో 2019-20లో మాత్రమే బడ్జెట్ అంచనాల్లో 97.5శాతం వ్యయమైందని శ్వేతపత్రంలో రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించింది. ఈ ఏడాది రాష్ట్ర అదాయం, రుణాల సేకరణ పెరుగుతున్నందున బడ్జెట్ రూ. 2.90లక్షల కోట్ల వరకు చేరే అవకాశాలు కనిపి స్తున్నాయి. 2024-25 ఆర్థిక సంవత్సరానికి ఓట్ ఆన్ అకౌంట్ మొత్తం వ్యయం రూ.2,75,891 కోట్లు,రెవెన్యూ వ్యయం రూ.2,01,178 కోట్లు,మూలధన వ్యయం రూ.29,669 కోట్లుగా ప్రతిపాదించారు. రాష్ట్రానికి ఆదాయం పెరిగినందున రెండు లక్షల 96వేల కోట్ల వరకు బడ్జెట్‌ను ప్రతిపాదించవచ్చునని తెలుస్తోంది. కాగా, కేంద్ర ప్రభుత్వం ఈనెల 23వ తేదీన పార్లమెంట్‌లో బడ్జెట్ ప్రవేశపెట్టినప్పటికీ తెలంగాణ రాష్ట్రానికి నయా పైసా కేటాయింపు చేయలేదు. పైగా కేంద్ర బడ్జెట్ ప్రసంగంలో కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ తెలంగాణ రాష్ట్ర ప్రస్తావన కూడా చేయలేదు. దీంతో కేంద్రం నుంచి వచ్చే గ్రాంట్లపై క్లారిటీ రాలేదు. బహిరంగ మార్కెట్ నుంచి సేకరించే రుణాలను కలిసి రూ.60వేల కోట్లకు పైగానే ఉండవచ్చుని ప్రాథమిక అంచనా వేస్తున్నారు.

ఇటీవల కంప్ట్రోలర్ అండ్ అడిటర్ జనరల్(కాగ్) నివేదిక ప్రకారం,గత ఆర్థిక సంవత్సరం(2023-24) రాష్ట్రానికి రూ.2.59 లక్షల కోట్ల ఆదాయం వస్తుందని పభుత్వం బడ్జెట్‌లో అంచనా వేసింది. చివరికి రుణాలతో కలిపి రూ.2.18 లక్షల కోట్ల ఆదాయం మాత్రమే వచ్చింది. వ్యయం రూ.2.49 లక్షల కోట్లకు పైగా ఉంటుందని అంచనా వస్తే రూ.2.11 లక్షల కోట్లు చేసినట్లు కాగ్ వెల్లడించింది. గతేడాది రాష్ట్ర ప్రభుత్వం రూ.38,234 కోట్ల రుణాలను తీసుకోవాలని లక్ష్యంగా పెట్టుకోగా, ఏకంగా రూ.49,589 కోట్ల రుణాలను సేకరించింది. ఇటీవల బాండ్ల ద్వారా నిధుల సేకరణకు సిద్దమైంది. ఇలా లక్ష్యానికి మించి రుణాలను సేకరించినా ఆదాయం రూ.2.18 లక్షల కోట్లే ఉందని కాగ్ తన నివేదిక ద్వారా వివరించింది. కేంద్రం నుంచి గ్రాంట్ల రూపంలో పెద్ద ఎత్తున నిధులు వస్తాయని అంచనాలతో బడ్జెట్ రూపొందించాలని రాష్ట్ర సర్కార్ భావించినప్పటికీ, చివరికి ఆవి రావడం లేదని తేలడంతో తలపట్టుకుంది. అందుకనే తెలంగాణకు కేంద్ర బడ్జెట్ కేటాయింపుల తీరుపై నిరసన వ్యక్తం చేస్తూ బుధవారంనాడు అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టింది. బడ్జెట్ ప్రతిపాదనల్లో సవరణలు చేసి తెలంగాణ రాష్ట్రానికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కేంద్రాన్ని డిమాండ్ చేసింది. కాగా, వ్యయ లక్ష్యాలను సాధించడం రాష్ట్ర ప్రభుత్వానికి కష్టంగానే ఉంది. 2023-24లో కేంద్రం నుంచి రూ.41,259కోట్ల గ్రాంట్లు వస్తాయని ప్రభుత్వం అంచనా వేసింది. చివరికి రూ.9,729.91 కోట్లు మాత్రమే వచ్చాయి. అంచనా వేసిన దాంట్లో 23.48శాతం మాత్రమే కేంద్రం కేటాయించింది. కేంద్ర గ్రాంట్లలో 76.42శాతం సొమ్మును ఇవ్వకపోవడంతో,రాష్ట్ర ఆదాయం రూ.2.18లక్షల కోట్లకే పరిమితమైంది. రాష్ట్ర స్థాయిలో ఆదాయం పెంచుకోవడంపైనే రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారిస్తేనే నిర్దేశ బడ్జెట్ వ్యయాన్ని చేర్చుకునే అవకాశం ఉంటుంది. అసెంబ్లీలో బడ్జెట్ ప్రతిపాదనలు ఆమోదం పొందిన తర్వాత రాష్ట్ర ఆదాయం పెంచే మార్గంపై కసరత్తు చేయాల్సి ఉంటుంది. ఆగస్టు, సెప్టెంబర్‌లలో భూముల రిజిస్ట్రేషన్ల ధరల పెంపుపై ప్రధానంగా కసరత్తు చేయవచ్చునని తెలుస్తోంది.

## శాసన మండలిలో బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్న దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

శాసన మండలిలో గురువారం మధ్యాహ్న 12 గంటలకు ఐటీ, పరిశ్రమలు,అసెంబ్లీ వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబు రాష్ట్ర బడ్జెట్ ప్రతిపాదనలను ప్రవేశపెట్టనున్నారు.

# గుండు సున్నా వచ్చినా బుద్ధి మారకపోతే ఎలా?

## కెటిఆర్‌పై సిఎం రేవంత్‌రెడ్డి ఆగ్రహం

**హైదరాబాద్, జూలై 24,ప్రభాతవార్త:** బిజెపి బిఆర్ఎస్ మధ్య చీకటి ఒప్పందం ఉందని గుండుసున్నా వచ్చినా మీ బుద్ధి మారకపోతే ఎలా ?ఇప్పటికైనా పద్ధతి మార్చుకొని తెలంగాణ ప్రజల అభివృద్ధికోసం ముందకు రావాలని కోరుతున్నా అంటూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కెటిఆర్‌పై ఆగ్రహంవ్యక్తంచేశారు. శాసనసభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ 2018లో పార్లమెంట్‌లో అవిశ్వాసనతీర్మానం పెడితే మోడీకి మద్దతుగా బిఆర్ఎస్ సభ నుంచి వాకౌట్ చేసిందని గుర్తుచేశారు. 2019లో ఆర్టీఐ సవరణ చట్టానికి మద్దతు తెలిపేందుకు ప్రత్యేక విమానంలో రాజ్యసభ సభ్యుడు సంతోష్‌కుమార్ వెళ్లి ఓటింగ్‌లో పాల్గొన్నారని అన్నారు. అసెంబ్లీ సాక్షిగా నోట్ల రద్దును కెసిఆర్ స్వాగతించారు. గొప్పనిర్ణయం అనిపొగడ్తలతో ముంచెత్తారు.రాష్ట్రపతి ఎన్నిక, ఉపరాష్ట్రపతి ఎన్నికలో బిజెపికి అండగా నిలబడింది బిఆర్ఎస్‌కాదా అని రేవంత్ ప్రశ్నించారు. అన్నింటిలో మద్దతు పలికి పోరాటం చేశామని గొప్పలు చెప్పుకుంటున్నారని అవహేళన చేశారు. ట్రిపుల్ తలాక్ విషయంలో బిజెపికి అనుకూలంగా ఉండేలా బిఆర్ఎస్ వ్యవహరించింది అని రేవంత్ ఆరోపించారు. రాజ్యసభ డిప్యూటి చైర్మన్ ఎన్నిక విషయంలోనూ బిజెపికి బిఆర్ఎస్ మద్దతు పలికింది సాగు చట్టాలను అండగా నిలిచింది. కేంద్రం నుంచి నిధులు కాదు మోడీ ప్రేమ ఉంటే చాలు అని ప్రజల సాక్షిగా కెసిఆర్ మాట్లాడినారని రేవంత్ దుయ్యబట్టారు. అదాని అంబానిలలో చీకట్లో కుమ్మక్కు అయ్యే అవసరం నాకు లేదని రేవంత్ అన్నారు. సభనిర్వహించేది గాలి మాటలు మాట్లాడాటానికి కాదు.రాష్ట్రం దివాళ తీయడానికి కారణం బిఆర్ఎస్ పదేళ్ళ పాలన ప్రతిశాఖలో పెండింగ్ బిల్లులు పెట్టారు.మీరు ఏం చేశారో చూసే ప్రజలు మీకు తీర్పు నిచ్చారు,ఇంత అహంకారంతో ఇతరులను కించపరిచేలా మాట్లాడటం మంచిదికాదు గుండుసున్నా వచ్చినా మీ బుద్ధిమారడంలేదు.

# చంద్రుడిపై నీటిజాడలు..చైనా అన్వేషణ

**బీజింగ్, జులై 24:** చంద్రడిపైఅన్వేషణకు భారత్‌సహా వివిధ దేశాలు ఆసక్తిచూపుతున్న అంశం తెలిసిందే. ఈ క్రమంలో చాంగే-5 సాయంతో జాబిల్లినుంచి భూమికి మట్టిని తీసుకువచ్చిన చైనా నాలుగేళ్లుగా పరిశోధనలుచేస్తోంది. ఈక్రమంలోనే అందులో నీటిజాడ ఉన్నట్లు వెల్లడించింది. తమ శాస్త్రవేత్తలు ఈ అంశాన్ని గుర్తించినట్లుచైనీస్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ వెల్లడించింది. చంద్రుడిపై మట్టినమూనాల సేకరణ లక్ష్యంగా 2020లో చైనా చేపట్టిన చాంగే-5 ప్రయోగం విజయవంతం అయింది. చంద్రుడి ఉపరితలం నుంచి సుమారు రెండు కిలోల మట్టి రాళ్ల నమూనాలను తీసుకువచ్చింది. అనంతరం వాటిపై బీజింగ్‌నేషనల్ లేబొరేటరీ ఫర్ కండెన్స్‌డ మ్యాటర్ ఫిజిక్స్, సిఎఎస్‌కు చెందిన ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫిజిక్స్ పరిశోధకులు అధ్యయనంచేస్తున్నారు. ఆ నమూనాల్లో విస్తృత స్థాయిలో నీటి అణువులు ఉన్నట్లు శాస్త్రవేత్తలు గుర్తించారని సిఎఎస్ పేర్కొంది. ఇందుకు సంబంధించిన పరిశోధన పత్రాన్ని ఒక జర్నల్‌లో ప్రచురించినట్లు



వెల్లడిచేసింది. జాబిల్లిపై పరిశోధనలో భాగంగా అమెరికాకు చెందిన ఇద్దరు వ్యోమగాములు 40 ఏళ్లక్రితమే చంద్రునిపైకి వెళ్లి నమూనాలు సేకరించారు. అనంతరం సోవియట్ యూనియన్‌కూడా 1976లో చంద్రుడి మట్టినమూనాలను భూమికితీసుకువచ్చింది. ఈ రెండుదేశాల తర్వాత జాబిల్లినుంచి మట్టిని సేకరించిన మూడోదేశంగాచైనా నిలిచింది. అయితే 2009లో భారత్ ప్రయోగించినచంద్రయాన్-1వ్యోమనౌక కూడా చంద్రుడిపై నీటిజాడ ఉన్నట్లు తెలిపింది.

## కెటిఆర్ బర్త్‌డే..100 మంది విద్యార్థినులకు ల్యాప్‌టాప్‌లు అందజేత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జులై24:** బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ తన పుట్టిన రోజు సందర్భంగా గొప్ప మనసు చాటుకున్నారు. హైదరాబాద్ స్టేట్ హోం విద్యార్థినుల సమక్షంలో కెటిఆర్ తన బర్త్‌డే వేడుకలను జరుపుకున్నారు. గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో స్టేట్ హోంలోని100 మంది విద్యార్థినులను ల్యాప్‌టాప్‌లను కెటిఆర్ అందేజేశారు. దీంతో విద్యార్థినులంతా సంతోషం వ్యక్తం చేశారు. అలాగే ఆత్మహత్య చేసుకున్న 13 మంది నేత కార్మికుల కుటుంబాలకు కూడా కెటిఆర్ ఆర్థిక సాయం అందజేశారు.

గత ఐదేళ్లలో పలు అంబులెన్స్‌లతో 6000 మంది విద్యార్థులకు పోటీ పరీక్షలకు ఉపయోగపడే విధంగా టాబ్లెట్ పరికరాలను అందజేవారు. 1400 మంది దివ్యాంగులకు మూడు చక్రాల స్కూటర్లను అందించినట్లు కెటిఆర్ తెలిపారు.

# ఎపి రైల్వేలకు రూ. 9151 కోట్లు

## రాష్ట్రంలో వందశాతం విద్యుద్దీకరణ: రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్

**గుంతకల్లు రైల్వే, జులై 24 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ జరుగుతున్న రైల్వే ప్రాజెక్టుల అభివృద్ధి కోసం 2024-25 వార్షిక బడ్జెట్‌లో గరిష్ట స్థాయిలో రూ.9,151 కోట్ల రూపాయలను కేటాయించినట్లు రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. స్థానిక డిఆర్ఎం కార్యాలయంలోని మీటింగ్ హాలులో ఏర్పాటు చేసిన వర్చువల్ మీడియా సమావేశంలో న్యూ ఢిల్లీ నుంచి రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్, సికింద్రాబాద్ నుంచి జీఎం అరుణ్ కుమార్ జైన్‌లతోపాటు డిఆర్ఎం విజయకుమార్, అదనపు డిఆర్ఎం సుధాకర్, సీనియర్ డిసిఎం మనోజ్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్యుదీకరణ పనులు వందశాతం పూర్తి అయ్యాయన్నారు. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ మంగళవారం 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ప్రవేశపెట్టిన పూర్తి స్థాయి బడ్జెట్‌లో ప్రస్తుతం జరుగుతున్న ప్రాజెక్టుల నిరార్మణాలకుగాను రూ.02.62 కోట్ల రూపాయలను కేటాయించినట్లు తెలిపారు. రాష్ట్రంలో నూతన రైలు మార్గాల నిర్మాణానికి రూ.73,743 కోట్ల రూపాయలను కేటాయించినట్లు తెలిపారు.భద్రతా చర్యలలో భాగంగా 743 ఆర్ఓబి, ఆర్‌యుబి వంతెనలను పూర్తి చేశామన్నారు. అమృత్ భారత్ స్టేషన్‌లో భాగంగా.. ఆంధ్రప్రదేశ్‌లో ఆధోని, అనకాపల్లి, అనంతపురం, అనపర్తి, అరకు, బాపట్ల, భీమవరం, బొబ్బిలి, చీపురుపల్లి, చీరాల, చిత్తూరు, కడప, కంభం, ధర్మవరం, డోన్, దొనకొండ, దువ్వాడ, యలమంచిలి, ఏలూరు, గిద్దలూరు, గుత్తి, గుడివాడ, గూడూరు, గుణదల, గుంటూరు, హిందూపురం తదితర రైల్వే స్టేషన్‌లను అత్యాధునిక సదుపాయాలతో వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా అన్ని వసతులతో పునర్ నిర్మిస్తున్నట్లు ఆయన వివరించారు.

## సికింద్రాబాద్ బోనాల వేడుకలు.. రెండు రోజుల్లో 117 ఈవ్ టీజర్ల అరెస్టు

**హైదరాబాద్, జులై 24, ప్రభాతవార్త:** నగరంలో ఏ వేడుకలు జరిగినా, ఉత్సవాలు సాగినా ప్రజలు పెద్ద సంఖ్యలో వస్తుండడం తెలిసిందే. అయితే ఇదే సమయంలో పిక్ పాకెటర్లు, ఈవ్ టీజర్లు కూడా తరలి వస్తుండడం విదితమే. పిక్ పాకెటర్లను పట్టుకునేందుకు పోలీసులు ప్రత్యేక బృందాలను రంగంలో దించగా ఈవ్ టీజర్లు, ఆకతాయిల భరతం పట్టేందుకు షీ పోలీసులు మఫ్టీలో విధులు నిర్వహించడం పరిపాటిగా వుంది. ప్రసద్ధిగాంచిన సికింద్రాబాద్ ఉజ్జయినీ మహంకాళి అమ్మవారి బోనాల వేడుకలు ఆది, సోమవారాల్లో ఘనంగా సాగడం తెలిసిందే. ఈ వేడుకల్లో పాల్గొన్న మహిళా భక్తులను వేధింపులకు గురిచేసిన 117 మంది ఈవ్ టీజర్లను షీ బృందాలు పట్టుకున్నాయి. వీరిని కోర్టులో గురువారం హాజరు పరుస్తారు. అక్కడ వీరి విచారణ జరుగుతోంది. అనంతరం న్యాయమూర్తి వీరి భవితవ్యంపై నిర్ణయం తీసుకుంటారు. గతంలో కొందరు ఈవ్ టీజర్లకు జరిమానా విధించగా మరికొందరు జైలు పాలయ్యారు. కాగా మహిళలను, కాలేజిల వద్ద అమ్మాయిలను వేధింపులకు గురిచేసే ఆకతాయిల గురించి 9490616555కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని మహిళా భద్రత విభాగం, షీ బృందాల డిసిపి కవిత ఈ సందర్భంగా తెలిపారు. మహిళలు తమ పట్ల జరిగే అన్యాయాలను ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలని ఆమె కోరారు.

## ఆగస్టు 2 వరకు తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జులై24:** ఈనెల23న ప్రారంభమైన అసెంబ్లీ సమావేశాలు ఆగస్టు 2వరకు కొనసాగనున్నాయి. గురువారం మధ్యాహ్నం 12గంటలకు ఆర్థిక మంత్రి,డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. 26న అసెంబ్లీకి సెలవు ప్రకటించారు. 27న బడ్జెట్‌పై చర్చ చేపట్టనున్నారు.28న ఆదివారం కావడంతో అసెంబ్లీ సమావేశాలు తిరిగి సోమవారం నుంచి కొనసాగనున్నాయి. 29,30 తేదీలల్లో పలు బిల్లులను ప్రవేశపెట్టేందుకు కాంగ్రెస్ సిద్ధంగా ఉంది. జూలై 31న ద్రవ్య వినిమయ బిల్లును సభలో ప్రవేశపెడతారు. ఆగస్టు 1,2తేదీల్లోనూ రేవంత్ సర్కార్‌పలు బిల్లులు ప్రవేశపెట్టేందుకు కసరత్తులు చేస్తోంది. మొత్తం 12బిల్లులు ఉన్నట్లు సమాచారం.

# 'సింబా' ట్రైలర్ లాంచ్

'ప్రపంచంలో ఎయిర్ పొల్యూషన్‌వల్ల 65శాతంమంది చనిపోతున్నారు. అంటే దమ్ము, మందుకంటే.. దుమ్మువల్ల చనిపోయేది పాతిక రెట్లు ఎక్కువ'.. 'వస్తువులు మనతో మాత్రమే ఉంటాయి.. కానీ మొక్కలు మనతోనే ఉంటాయి.. మనతోపాటు పెరుగుతాయి.. మన తరువాత కూడా ఉంటాయి'.. అంటూ అద్భుతమైన డైలాగ్స్‌తో సాగిన సింబా ట్రైలర్ అందరినీ ఆకట్టుకుంటోంది. అనసూయ, జగపతి బాబు ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'సింబా'. సంపత్ నంది టీం వర్క్స్, రాజ్ దాసరి ప్రొడక్షన్స్ బ్యానర్ల మీద సంపత్ నంది, దాసరి రాజేందర్ రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మించారు. సంపత్ నంది అదించిన ఈ కథనకు మురళీ మనోహర్ దర్శకత్వం వహించారు. ఈ మూవీ ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో.. అనసూయ మాట్లాడుతూ.. 'వృక్షో రక్షతి రక్షితః అనే కాన్సెప్ట్ అందరికీ తెలిసిందే. సింబా చాలా మంచి కాన్సెప్ట్‌తో రాబోతోంది. సూపర్ నేచురల్ క్రైమ్ థ్రిల్లర్ రాబోతోంది. ఈ సినిమాఒక్కరికి నచ్చినా కూడా ఒక్కరిలోనూ మార్పు తెచ్చిన ఎంతో మార్పు వస్తుంది. ఇంత మంచి చిత్రంలో నాకు ఛాన్స్ రావడం, ఇంతమంది టాలెంటెడ్ పర్సన్‌తో పనిచేయడం ఆనందంగా వుంది. మురళీమనోహర్ మాట్లాడుతూ, 'నన్ను నమ్మి నాకు అవకాశం ఇచ్చిన సంపత్ నంది రాజేందర్‌కి థాంక్స్. నన్ను దర్శకుడిగా ఆయన లాంచ్ చేస్తానన్నారు. ఈ మూవీ స్క్రీన్‌ప్లే ఆయన నేను దర్శకత్వం వహించారు. ఈ చిత్రంలో నటించిన ప్రతి ఒక్క ఆర్టిస్ట్‌కు థాంక్స్. నాకు అద్భుతమైన టెక్నికల్ టీం దొరికింది. మా సినిమా ఆగస్ట్9న రాబోతోంది. ఇది సూపర్ నేచురల్ క్రైమ్ థ్రిల్లర్. అందరికీ సినిమా నచ్చుతుందనే భావిస్తున్నానని అన్నారు. నిర్మాత దాసరి రాజేందర్ మాట్లాడుతూ, 'సంపద్ నంది' చెప్పిన పాయింట్ నాకు నచ్చింది. ఈ సినిమాలో నటించిన నటీనటులందరికీ థాంక్స్. సినిమా కోసం పనిచేసిన టెక్నీషిన్లందరికి థ్యాంక్స్. దివి మాట్లాడుతూ, 'సింబా చిత్రంలో మంచి సందేశం ఉంది. మేం ప్రాణం పెట్టి సినిమాను చేశాం. నాకు ఇంత మంచి చిత్రంలో అవకాశం ఇచ్చిన దర్శకనిర్మాతలకు థాంక్స్ ఆగస్టు 9న మా చిత్రం రాబోతోంది. అందరూ చూడండి 'అని అన్నారు. వశిష్ట మాట్లాడుతూ, సింబా ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌కు వచ్చిన వారందరికీ థాంక్స్. నాకు ఇంతమంచి పాత్రను ఇచ్చిన దర్శక, నిర్మాతలకు థాంక్స్. ఈ చిత్రంలో నటించినందుకు గర్వంగా వుంది. ఆగస్ట్9న మాచిత్రం రాబోతోంది.



# 26న 'గల్లీ గ్యాంగ్ స్టార్స్'

సంజయ్ శ్రీరాజ్, ప్రియ శ్రీనివాస్, భరత్ మహాన్, రితిక ప్రధాన పాత్రలలో తెరకెక్కించిన చిత్రం గల్లీగ్యాంగ్‌స్టార్స్. ఈ సినిమాని డా.ఆరవేటి యశోవర్ధాన్ ఏబిడి ప్రొడక్షన్స్ బ్యానర్‌లో నిర్మించారు. ఈసినిమా ఈనెల 26న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా దర్శకుడు ధర్మ మాట్లాడుతూ, గల్లీ గ్యాంగ్ స్టార్స్ అనేది ఒక సినిమా కాదు. నిజ జీవితంలో ఎందరో అనాధలు ఎదురుకునే రోజువారి సంఘటనలు. అనాధల బాధ్యత సమాజం తీసుకోక పోతే ఆ సమాజం ఎన్ని దారుణాలు ఎదుర్కోవాల్సి వస్తుందో వాస్తవికంగా తెరకెక్కించడంజరిగింది.



సినిమా షూటింగ్ అంతా నెల్లూరులో 76 రోజుల పాటు చేయడం జరిగింది. ఎన్నోసార్లు అనుకున్న ప్రతిసారి ప్రొడ్యూసర్ యశోవర్ధాన్ ధైర్యంగా అడుగు ముందుకు వెయ్యటం వల్లనే ఈ సినిమా ఈ రోజు రిలీజ్ కాబోతుంది. చిన్నప్పటి నుంచి సినిమా అంటే ఎనలేని మక్కువ కలిగిన యశోవర్ధాన్ సినిమా నిర్మాణం వైపు అడుగులువేసి ఎబిడి ప్రొడక్షన్స్ అనే బ్యానర్‌ని నిర్మించి టాలెంట్ ఉన్న యంగ్ డైరెక్టర్స్‌కి అవకాశం ఇస్తూ వరుసగా మూడు సినిమాలు నిర్మించారు. దానిలో మొదటి సినిమా ప్రయోగాత్మకమైన చిత్రం 'మే 16'. ఇది ఒక మోనో డ్రామా. ఆ తర్వాత చిత్రం నెల్లూరు గల్లిలో జరిగే మాస్ డ్రామా సినిమా 'గల్లీ గ్యాంగ్ స్టార్స్'. ఈ సినిమా ఈ నెల 26న రిలీజ్ కానుంది. ఇదే బ్యానర్‌లో వస్తున్న మరో సినిమా ఇప్పుడు పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో ఉంది. ఒక పక్క డాక్టర్‌గా తన బాధ్యతలని ఇంకో పక్క తనకి ఎంతో ఇష్టమైన సినిమాలని రెండింటిని బ్యాలెన్స్ చేస్తున్నారు. ఎబిడి ప్రొడక్షన్స్‌తో, మరెన్నో గొప్ప చిత్రాలకు తన సహకారం అందించాలని, సిని చరిత్రలో తనకంటూ కొంతగుర్తింపు సంపాదించాలని ఆశిస్తున్నాను.



ప్రణీత నయా లుక్

# 'జామ్ జంక్షన్' మ్యూజిక్ కాన్సెప్ట్ అద్భుతం

'జామ్ జంక్షన్ మ్యూజిక్ కాన్సెప్ట్ నాకు చాలా నచ్చింది. కొత్తగా అనిపించింది. ఇలాంటి కాన్సెప్ట్ ఎక్కడా జరగలేదు. దీన్ని చాలా అద్భుతంగా చేయాలనిపించింది. చాలా మంది ట్యాలెంటెడ్ వాళ్లని ఒక ఫ్లాట్ ఫాం మీద చూడబోతున్నాం. సిక్స్ బ్యాండ్ వన్‌బైవన్ పెర్ఫార్మ్ చేస్తుంటే చూడటం మామూలు ఎక్సయిట్మెంట్ వుండదు' అన్నారు డైరెక్టర్ మారుతి. డైరెక్టర్ మారుతి ప్రజెంట్స్ బిగ్గెస్ట్ మ్యూజికల్ ఈవెంట్ జామ్ జంక్షన్ షో సెప్టెంబర్ 6న హైటెక్స్ గ్రౌండ్స్‌లో జరగనుంది. ఈవెంట్ కర్టెన్‌రైజర్ ప్రెస్‌మీట్ గ్రాండ్‌గా జరిగింది. సెన్సేషనల్ కంపోజర్ తమన్, నిర్మాత ఎస్కేఎన్ ఈ ప్రెస్‌మీట్‌లో పాల్గొన్నారు. ప్రెస్‌మీట్‌లో డైరెక్టర్ మారుతి మాట్లాడుతూ, జామ్ జంక్షన్‌లో ఎవరైతే బాగా ఇంప్రెస్ చేస్తారో వారికి క్యాష్ ప్రైజ్‌తో పాటు మా మూవీస్‌లో ఒక చిన్న సినిమా కూడా మ్యూజిక్ చేసే ఛాన్స్ ఇస్తామని అనౌన్స్ చేశాం. ఇంది హెల్దీ ఎట్మాస్ఫియర్‌లో టీమ్ అందర్నీ ఎంకరేజ్ చేయడానికి చేస్తున్న ప్రోగ్రాం ఇది. అందరూ వచ్చి ఎంకరేజ్ చేస్తారని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. తమన్ ఇక్కడి వచ్చి వీళ్లందరినీ ఎంకరేజ్ చేయడం చాలా ఆనందంగా వుంది. జామ్ జంక్షన్ చాలా పెద్దగా గ్రో అవుతుంది. దీన్ని నెక్స్ట్ లెవల్‌కి



తీసుకోళ్లబోతున్నాం. పెద్ద రేంజ్‌లో ఆడియన్స్‌కి చూపించబోతున్నాం అన్నారు. మ్యూజిక్ డైరెక్టర్ తమన్ మాట్లాడుతూ, నేను బ్యాండ్ నుంచే వచ్చాను. బ్యాండ్ ఎమోషన్ నాకు తెలుసు. ఇప్పటికీ రెగ్యులర్‌గా బ్యాండ్ మ్యూజిక్‌కి వెళ్లాను. ఎలాంటి పాటలు ప్లే చేస్తున్నారు? ఎలాంటి పాటలకు ఆడియన్స్ కనెక్ట్ అవుతున్నారు. ఎంత అప్డేట్‌గా వున్నాం ఇవన్నీ చెక్ చేసుకుంటాను. బ్యాండ్ నుంచి ఎన్నో నేర్చుకున్నాను. హైదరాబాద్ ఇప్పుడు మ్యూజికల్ సిటీ. చాలా మంచి బ్యాండ్స్, మ్యూజిషన్స్ వస్తున్నారు. వారితో కలిసి పని చేస్తున్నాను. జామ్ జంక్షన్‌లో పార్టీ అవ్వడం ఆనందంగా వుంది. కాంపిటేషన్‌లా కాకుండా మీ హైలో మీరు ప్లే చేయాలని కోరుకుంటున్నాను. మారుతి బ్యాండ్స్‌ని హైదరాబాద్ ప్రమోట్ చేస్తున్నారని తెలిసి ఆనందంగా అనిపించింది. ఆరు బ్యాండ్స్‌తో మొదలౌతుంది. త్వరలోనే 60కి చేరుతుందని భావిస్తున్నాను. అందరికీ గుడ్‌లక్ చెప్పారు. నిర్మాత ఎస్కేఎన్ మాట్లాడుతూ, మంచి ప్రయత్నం చేస్తున్న టీంలో అందరికీ ఆల్‌దిబెస్ట్. లాస్ట్ ప్రెస్ మీట్‌లో ఇందులో విన్నర్‌కి నా బ్యానర్‌లో మ్యూజిక్ చేసే అవకాశం ఇస్తానని చెప్పాను. మారుతికి, తమన్‌కి చాలా థాంక్స్. తమన్ చాలా బిజీలో వుండి కూడా ఇక్కడి వచ్చి బ్యాండ్స్‌ని విష్ చేయడం ఆనందంగా వుంది అన్నారు. శ్రీ ఈవెంట్స్ కంపెనీ ఫౌండర్, సీఈవో శ్రీ మాట్లాడుతూ, మారుతికి తమన్‌కి ఎస్కేఎన్ కి చాలా థాంక్స్. జామ్ జంక్షన్ కాన్సెప్ట్ చాలా యూనిక్‌గా వుంటుంది. ఇందులో సిక్స్‌డిఫరెంట్ స్టేజస్ వుంటాయి. సెషన్‌రౌండ్స్ వుం టాయి. మొదటి నాలుగు రౌండ్స్‌లో వోన్ కంపో జిషన్, ఐదు రౌండ్ టాలీవుడ్, ఆరు ఇన్‌స్టుమెంటల్, లాస్ట్ ఫ్యుజన్ సాంగ్స్.

# శివన్న 131వ చిత్రం షురూ

కరుణాడ చక్రవర్తి శివన్న తన 131వ చిత్రాన్ని ప్రారంభించబోతున్న నేపథ్యంలో ఆయన అభిమానులకు కొత్త అప్‌డేట్ వచ్చింది. ఇటీవల ప్రొడక్షన్ టీం శివన్న పుట్టినరోజున ఇంట్రడక్షన్ టీజన్‌ను విడుదలచేసి అభిమానులను ఉత్సాహపరించింది. ఇప్పుడు ఈ సినిమా మేకింగ్‌కి చిత్ర యూనిట్ సిద్ధమైంది. శివన్న 131వ సినిమా ముహూర్తం త్వరలో జరగనుంది. శివన్న తన 131వ సినిమా షూటింగ్‌ను ప్రారంభించనున్నారు. హ్యాట్రిక్ హీరో శివరాజ్ కుమార్ 131 సినిమా షూటింగ్‌లోకి దిగేందుకు టీమ్ రెడీ అవు తుండగా, టీమ్ మొత్తం తాజాగా శివన్నను కలిశారు. దర్శకుడు కార్తీక్ అద్వైత్, నిర్మాతలు ఎన్.ఎస్.రెడ్డి, సుధీర్, సినిమాటోగ్రాఫర్ ఎ.జె.శెట్టి, ఎడిటర్ దీపు ఎస్.కుమార్ హ్యాట్రిక్ స్టార్‌ని అతని నాగవార నివాసంలో కలిసి ఫోటోలు దిగారు. కార్తీక్ అద్వైత్ ఈ చిత్రం ద్వారా శాండల్‌వుడ్‌లోకి ఎంట్రీ ఇస్తున్నాడు. ఇది దర్శకుడిగా అతని రెండవ చిత్రం. యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈ చిత్రంలో శివన్న డిఫరెంట్ క్యారెక్టర్ కనిపించనున్నాడు. వి.ఎం 'ఘోస్ట్' ఫేమ్ ప్రసన్న, 'సీతారామం' ఫేమ్ జయ కృష్ణ ఈ చిత్రానికి రచయితలుగా సహకరిస్తున్నారు. విక్రమ్ వేద, ఆర్‌డిఎక్స్, కైతి ఫేమ్ సామ్ సి.ఎస్ సంగీతం అందించగా, ఎజె.శెట్టి సినిమాటోగ్రఫీని నిర్వహించనున్నారు. ఎడిటింగ్ దీపు ఎస్.కుమార్, ఆర్ట్ డైరెక్షన్: రవి సంతేహక్లు, భువనేశ్వరి ప్రొడక్షన్స్ పతాకంపై ఎస్.ఎన్.రెడ్డి, సుధీర్ పి. ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. రమణారెడ్డి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్.



# 'పరాక్రమం' టీజర్ విడుదల

బిఎస్‌కె మెయిన్ నరస్కీమ్ పతాకంపై బండి సరోజ్ కుమార్ హీరోగా నటిస్తూ దర్శకత్వం వహిస్తున్న చిత్రం 'పరాక్రమం' శృతి సమన్వి, నాగలక్ష్మి, మోహన్ సేనాపతి, నిఖిల్ గోపు,అనిల్ కుమార్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ఈసినిమా ఆగస్టు 22న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు వస్తోంది. హైదరాబాద్‌లో ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మూవీ రిలీజ్ అనౌన్స్‌మెంట్ టీజర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా..బండి సరోజ్‌కుమార్ మాట్లాడుతూ, మా పరాక్రమం సినిమా చిరంజీవి బర్త్‌డే సందర్భంగా ఆగస్టు 22న విడుదల చేస్తున్నాం. చిరంజీవిని కొందరు గారు అని పిలవమని కామెంట్స్‌పెడుతున్నారు. మన ఇంట్లో అమ్మని అమ్మ అనే పిలుస్తాం అమ్మగారు అని పిలవం. అలాగే నన్ను ఎంతో ఇన్స్‌పైర్ చేసి చిరంజీవిని చిరంజీవి అనే పిలుస్తాను. పరాక్రమం సినిమాకి వస్తే ఇదొక సంఘర్షణతో కూడుకున్న కథ. నేను మిడిల్ క్లాస్ కుటుంబం నుంచి వచ్చాను. నారాయణగూడ బాయ్స్ హాస్టల్‌లో ఉండేవాడిని. ఆర్టీవో ఆఫీసర్ అబ్బాయి మా పొరుగునే ఉండే వాడు. వాళ్లది రిచ్ ఫ్యామిలీ. ఒకరోజు నేను క్రికెట్ ప్రాక్టీస్ చేస్తుంటే.. క్రికెటర్‌వి అవుతావా మీ ఫ్యామిలీ బ్యాక్‌గ్రౌండ్ ఏంటీ.. వెనకు చూసి ముందుకు వెళ్లాలి బ్రదర్ అన్నాడు. ఆ రోజు ఆయన అన్న మాటలు నాలో కసిని నింపాయి. అతను నన్ను తలెత్తుకుని చూడాలి అనుకున్నా.. ఆ ఫైర్‌తోనే నాలోవరాజు క్యారెక్టర్ రాసుకున్నాను. బ్రదర్ ఎక్కడున్నావో థ్యాంక్స్ చెబుతున్నా. నేను నిర్భంధం, నిర్భంధం2, మాంగళ్యం సినిమాలను రూపొందించాను. అవి డిజిటల్‌గా ముందుకొచ్చాయి. ఒక మంచి ఫీచర్ ఫిల్మ్ చేయాలనుకున్నప్పుడు మాత్రం నా స్టైల్ మార్చాలని ఫిక్స్ అయ్యా. అలా మార్చి చేసిన సినిమానే పరాక్రమం. ఈ సినిమా అన్ని వర్గాల వారు ఇబ్బంది లేకుండా చూడొచ్చు. నేను చిత్ర పరిశ్రమలో ఎదగాలని కోరుకునే వారు ఎంతో ఉన్నారు. వారికి థ్యాంక్స్ చెబుతున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో రిలీజ్ చేసిన పరాక్రమం డేట్ అనౌన్స్‌మెంట్ టీజర్ ఆద్యంతం ఆసక్తికరంగా ఉండి ఆకట్టుకుంటోంది. సినిమాని థియేటర్‌లో చూడాలనే క్యూరియాసిటీని క్రియేట్ చేస్తోంది. పరాక్రమం రిలీజ్ డేట్ అనౌన్స్‌మెంట్ కార్యక్రమంలో ఇతర చిత్ర బృందం పాల్గొన్నారు.





# 26న 'ఆపరేషన్ రావణ్'

పలాస, నరకాసుర వంటి చిత్రాలతో హీరోగా మంచి పేరు తెచ్చుకున్న రక్షిత్ అట్లూరి నటిస్తున్న కొత్త సినిమా 'ఆపరేషన్ రావణ్' ఈ సినిమాలో రాధిక శరత్‌కుమార్ కీలక పాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్రాన్ని ధ్యాన్ అట్లూరి నిర్మాణంలో న్యూ ఏజ్ సస్పెన్స్ థ్రిల్లర్‌గా దర్శకుడు వెంకట సత్య తెలుగు, తమిళ భాషల్లో రూపొందిస్తున్నారు. సంగీర్తన విపిన్ హీరోయిన్‌గా నటిస్తోంది. 'ఆపరేషన్ రావణ్' సినిమా ఈ నెల 26వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్‌కు రాబోతోంది. ఈ నేపథ్యంలో మూవీ హైలైట్స్ తన లేటెస్ట్ ఇంటర్వ్యూలో తెలిపారు. హీరో రక్షిత్ అట్లూరి. కోవిడ్ టైమ్‌లో 'ఆపరేషన్ రావణ్' మూవీ ఆలోచన మొదలైంది. 'పలాస' సినిమా తర్వాత మా సుధాస్ మీడియాలో ఎలాంటి సినిమా చేయాలనే చర్చ మొదలైన్నపుడు ఇప్పుడు యంగ్ జనరేషన్ ఆడియెన్స్‌కు రీచ్‌అయ్యేలా థ్రిల్లర్ మూవీ నిర్మిస్తే బాగుంటుందని అనిపించింది. నాన్న గారికి సినిమాల మీద ఉన్న ఫ్యాషన్ నాకు తెలుసు. పలాస టైమ్ నుంచి ఆయన కథా చర్చల్లో పాల్గొనేవారు. ఆ కాన్ఫిడెన్స్‌తోనే ఈ మూవీ చేయాలనుకున్నాం. కథ అనుకున్న తర్వాత సెట్స్ మీదకు వెళ్లేందుకు కావాల్సినంత టైమ్ దొరికింది. అప్పుడు నేను నరకాసుర, శశివదనే రెండు సినిమాలు చేస్తున్నా. ఈ రెండు సినిమాలు కంప్లీట్ చేసేటప్పటికి 'ఆపరేషన్ రావణ్' కథను బాగా డెవలప్ చేసేంత టైమ్ దొరికింది. పర్ఫెక్ట్ స్క్రిప్ట్ అయ్యాక సెట్స్ మీదకు వెళ్లాం. షూటింగ్ టైమ్‌లో నాన్న గారి డైరెక్షన్ పట్ల నాతో పాటు రాధిక, చరణ్ రాజ్‌లాంటి వాళ్లంతా హ్యాపీగా ఫీలయ్యారు. సినిమా టైమ్‌లో నాన్నగారే గైడ్ చేసేవారు. ఆయన అన్నీ తెలుసుకునే దర్శకత్వంలోకి వచ్చారు. తండ్రి దర్శకత్వంలో నటించే అవకాశం ఎంతమందికి వస్తుందో తెలియదు. మాఫాదర్ డైరెక్షన్‌లో నటించడం సంతోషంగా వుంది.మా 'ఆపరేషన్ రావణ్' సినిమాను ఎక్కువమంది ఆడియెన్స్‌కు రీచ్ చేసేందుకు సిల్వర్ కాయిన్ గిఫ్ట్ ఇస్తున్నామని ప్రకటించాం. సినిమా చూసి ఫస్టాఫ్‌లోగా సైకో ఎవరన్నది కనిపెట్టి మేము ఇచ్చిననంబర్‌కు వాట్సప్ పంపిస్తే వారికి సిల్వర్ కాయిన్ ఇవ్వబోతున్నాం. విజయవాడ, వైజాగ్ వంటి నగరాల్లో నాచేతులమీదుగాకాయిన్ ఇస్తాం. 'ఆపరేషన్ రావణ్' సినిమాలో సందేశం ఏమీ ఉండదు. ఈసినిమాలో సైకో చిన్నప్పటి నుంచి అలా ఉండడు. కొన్ని పరిస్థితుల వల్ల అలా అవుతాడు.



# 'బహిష్కరణ' సక్సెస్ మీట్


యాభైకిపైగా చిత్రాల్లో హీరోయిన్‌గా, విలక్షణ పాత్రల్లో మెప్పించిన నటి అంజలి తాజాగా 'బహిష్కరణ' అంటూ వచ్చారు. జీ5 పిక్చర్స్ ఇండియా బ్యానర్స్‌పై రూపొందిన ఈ వెంబ్ సిరిస్‌కు ముఖేష్ ప్రజాపతి దర్శకత్వం వహించారు. విలేజ్ రివేంజ్ డ్రామా జోనర్‌లో రూపొందిన ఈ వెబ్‌సిరిస్ జులై 19 నుంచి స్ట్రీమింగ్ అవుతోంది. ప్రస్తుతం ఈ వెబ్ సిరీస్‌కు అద్భుతమైన స్పందన లభిస్తోంది. ఈ క్రమంలో సక్సెస్ మీట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంజలి మాట్లాడుతూ, 'ఏదైనా కొత్తగా ట్రై చేయాలనే క్రమంలో పుష్ప అనే పాత్రను ఎంచుకున్నాను. ఈ క్యారెక్టర్ నాతో ఏడాదిన్నరకు పైగా ట్రావెల్ చేసింది. ఈ పాత్రను నేను అంత ఈజీగా వదిలి పెట్టలేను. పుష్ప ఆడియెన్స్ అందరికీ నచ్చింది. నటిగా నేను బెస్ట్ ఇవ్వాలని అనుకుంటారు. కానీ ఇలాంటి పాత్రలు రాయడం గొప్ప. బహిష్కరణను ఇంత గొప్పగా రాసిన ముఖేష్‌కి థాంక్స్. ప్రసన్న విజువల్స్ గురించి అందరూ చెబుతున్నారు. సిద్ధార్థ్ ఆర్ ఆర్ అదిరిపోయింది. రవీంద్ర విజయ్ వంటి ఆర్టిస్ట్‌తో పనిచేయడం కిక్కిస్తుంది. శివయ్య పాత్రను రవీంద్ర తప్పా ఇంకెవ్వరూ ఇంతబాగా పోషించలేదు. దర్శిగా శ్రీతేజ్ బాగా నటించారు. ఇంతమందికి మా చిత్రం రీచ్ అయిందంటే దానికి కారణం. జీ5 ప్రాజెక్ట్‌కి పని చేసిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. మా వెబ్ సిరీస్‌ను చూడని వాళ్లంతా కూడా చూడండి. అందరికీ నచ్చుతుంది' అని అన్నారు. ముఖేష్ ప్రజాపతి మాట్లాడుతూ, జీ5, ప్రశాంతి వల్లే నా ప్రాజెక్ట్ ఇక్కడి వరకు వచ్చింది. అంజలి ఇచ్చిన సపోర్ట్‌ను ఎప్పటికి మర్చిపోలేను. నాకు మంచి స్నేహితురాలు దొరికారు. మా వెబ్‌సిరీస్‌ను ఆదరిస్తున్న ఆడియెన్స్‌కు థ్యాంక్స్. శ్రీతేజ్ మాట్లాడుతూ, 'మా వెబ్ సిరీస్‌కు మంచి ఆదరణ లభిస్తోంది. మీడియా నుంచి మంచిరివ్యూలు వచ్చాయి. ఎమోషనల్‌గా సాగే ఈ బహిష్కరణ ది బెస్ట్ వెబ్ సిరీస్‌గా మారుతుంది. అంజలి విలక్షణ నటి ఆమెతో కలిసి నటించడం ఆనందంగావుంది. ఈ వెబ్ సిరీస్‌కు పుష్పపాత్ర హైలెట్. ఇంకా చూడని వాళ్లంతా మా వెబ్‌సిరీస్ చూడండి' అని అన్నారు. సిద్దార్థ్ సదాశివుని మాట్లా డుతూ, 'ముఖేష్‌తో ఈ ప్రాజెక్ట్ కోసం ఐడియా నుంచే ప్రయాణం చేశాను. ఇందులో ఓ యూనిక్ పాయింట్ వుంటుంది. అది నాకుచాలా నచ్చింది.



# 'భగవంతుడు' స్పెషల్ పోస్టర్ రిలీజ్

'భగవంతుడు' సినిమా నుంచి హీరో తిరువీర్ పుట్టినరోజు సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు చెబుతూ స్పెషల్ పోస్టర్ రిలీజ్ చేశారు. భగవంతుడు సినిమా ప్రస్తుతం రెగ్యులర్ చిత్రీకరణలో ఉంది. అత్యున్నత సాంకేతిక విలువలతో ఈ సినిమా రూపొందిస్తున్నారు. తెలుగుతెరపై ఈ సినిమా ఒక గొప్ప ప్రయత్నంగా పేరు తెచ్చుకోనుంది. నటీనటులు: తిరువీర్, ఫరియా అబ్దుల్లా, రిషిలతో పాటు రవీందర్ విజయ్, షెల్లీ కిషోర్, కాలకేయ ప్రభాకర్, చిరాగ్ జానీ తదితరులు. టెక్నికల్ టీమ్: సినిమాటోగ్రఫీ: రాజ్ తోట, మ్యూజిక్: కె.పి., ప్రొడక్షన్ డిజైనర్: గాంధీ, ఎడిటర్: ప్రవీణ్ పూడి, సమర్పణ: ఏషియన్ ఫిల్మ్స్ నారాయణ దాస్ నారంగ్, పనస శంకరయ్య గౌడ్, బ్యానర్: రవి పనస ఫిలిం కార్పొరేషన్, పిఆర్ఓ: జీఎస్‌కె మీడియా, నిర్మాత: రవి పనస, స్టోరీ, డైరెక్షన్: గోపి.జి.

యంగ్ టాలెంటెడ్ హీరో తిరువీర్ నటిస్తున్న కొత్త సినిమా 'భగవంతుడు'. ఈ సినిమాలో ఫరియా అబ్దుల్లా హీరోయిన్‌గా నటిస్తోంది. కన్నడ నటుడు రిషి ప్రధాన పాత్రలో కనిపించనున్నారు. ఈ సినిమాను ఏషియన్ ఫిలిమ్స్ నారాయణ దాస్ నారంగ్, పనస శంకరయ్య గౌడ్ సమర్పణలో రవి పనస ఫిలిం కార్పొరేషన్ బ్యానర్‌పై ప్రొడక్షన్ నంబర్ వన్‌గా నిర్మిస్తున్నారు సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్ రవి పనస. ఈ సినిమాతో గోపి.జి దర్శకుడిగా పరిచయమవుతున్నారు. రొమాంటిక్ పీరియడ్ పొలిటికల్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతున్న



# సర్పంచే పాఠాలు నేర్పిస్తోంది!



సాధారణంగా సర్పంచ్ అంటే గ్రామాభివృద్ధికి సంబంధించిన పనులు చూసుకుంటారు. అయితే, మధ్యప్రదేశ్, బాలాఘాట్ జిల్లాలోని ఖర్‌గోన్ గ్రామ సర్పంచ్ మీనా బిసెన్ ఒకింత ప్రత్యేకం. ఎందుకంటే, సగ్రామ పనులతో పాటు తనే నేరుగా గ్రామంలోని పిల్లలకు చదువుచెప్పే బాధ్యతనూ తీసుకున్నారు. పిల్లల్లో భాషా నైపుణ్యాలు మెరుగుపడాలని ఉచిత శిక్షణ ఇవ్వడం ప్రారంభించారు. మీనా ఇంగ్లీష్, సోషల్‌వర్క్‌ల్లో ఎంఎ, బిఇడి, కంప్యూటర్ అప్లికేషన్స్‌లో పిజి డిప్లోమాలు పూర్తిచేశారు. అలా ప్రభుత్వ పాఠశాలల్లో 16 ఏళ్ల టీచర్‌గా పనిచేసిన అనుభవమూ ఉందామెకు. అయితే, 2022లో



తన స్వగ్రామమైన ఖర్‌గోన్‌లో సర్పంచ్‌గా పోటీచేసి గెలిచారు మీనా. అందుకోసం ఉద్యోగాన్ని వదిలేయాల్సి వచ్చినా, తనకు ఎంతో ఇష్టమైన టీచింగ్‌ను మాత్రం వదలి పెట్టాలనుకోలేదు. అందుకే, గ్రామంలోని 70 మంది పిల్లలకు ఉచితంగానే ఇంగ్లీష్ బోధిస్తున్నారు. వాళ్లలో స్కూల్, కాలేజీ విద్యార్థులూ ఉన్నారు. నా క్లాస్‌లో అందరికంటే చిన్నదైన శివాయా అనే పాప నాకు చాలా ప్రత్యేకం. వాళ్ల అమ్మ గతంలో నా విద్యార్థినే అంటారు మీనా. ఏది ఏమైనా చదువుకున్న మహిళలు పదవుల్లో ఉంటే గ్రామాలైనా, దేశాలైనా మరింత ముందడుగు వేస్తా అనే లాంటి వాళ్లే ఉదాహరణ కదా!

# రికార్డుల మహిళ ఆర్థికమంత్రి నిర్మలమ్మ

**మహిళలే పాలించిన, పాలిస్తోన్న దేశాలకు ఆ ఘనత లేదు..ప్రపంచాన్ని శాసిస్తోన్న అగ్రరాజ్యాలకీ ఆ చరిత్ర దక్కలేదు. కానీ మన భారతావని మాత్రం ఆ రికార్డు సృష్టించింది. అందుకు కారణమయ్యారు.. మన ఆర్థిక మంత్రి.. నిర్మలా సీతారామన్. వరుసగా ఏడోసారి కేంద్ర వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన తొలి మహిళా మంత్రిగా రికార్డును సొంతం చేసుకున్నారు. అంతేనా.. ఈ సారి బాలికలూ మహిళల సంక్షేమం, సాధికారతకి రూ.3 లక్షల కోట్లు కేటాయించారు.**

కోట్లాది భారతీయుల భవితను తెలిపే కేంద్ర పద్దును ఏడోసారి (మధ్యంత బడ్జెట్‌తో కలిపి) పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారు నిర్మలమ్మ. మధ్యంతర బడ్జెట్‌తో కలిపి వరుసగా ఆరుసార్లు ప్రవేశపెట్టిన రికార్డు మొరార్జీ దేశాయ్‌ది కాగా, తాజా బడ్జెట్‌తో దాని దాటేశారు నిర్మలమ్మ. ప్రపంచంలోనే ఈ ఘనతను సొంతం చేసుకున్న తొలి మహిళా ఆర్థికమంత్రి కూడా. వివిధ దేశాల్లో క్రిస్టియా ఫీలాండ్(కెనడా), మార్గరెట్ థాచర్ (యుకె), ఏంజెలా మెర్కెల్ (జర్మనీ), జెసిండా అర్డెర్న్ (న్యూజీలాండ్)లు కూడా బడ్జెట్‌లను ప్రవేశపెట్టారు కానీ మన నిర్మలమ్మ రికార్డు ఎవరికీ లేకపోవడం విశేషం.



**ఈసారి బడ్జెట్‌లో..** శ్రామిక శక్తిలో మహిళల భాగస్వామ్యం పెంచేందుకు వర్కింగ్ విమెన్ హాస్టళ్లు, క్రెచ్‌ల ఏర్పాటుకు ప్రభుత్వం.. ఆ సంస్థలతో కలిసి పనిచేస్తుందని చెప్పారు నిర్మల. మహిళలకు నైపుణ్య కార్యక్రమాల్నీ, వాళ్లు నిర్వహించే ఎస్‌హెచ్‌జి సంస్థలకు మార్కెటింగ్ సదుపాయాల్నీ ఏర్పాటు చేస్తామనడం శుభవార్తే.

**ఉద్యోగ జీవితం !..** నిర్మలమ్మ స్వస్థలం తమిళనాడులోని మదురై. తండ్రి నారాయణన్ సీతారామన్ రైల్వే ఉద్యోగి. తిరుచిరాపల్లిలో డిగ్రీ చేశాక. ఢిల్లీ జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీలో ఎంఎ, ఎకనామిక్స్‌లో ఎంఫిల్ చేశారు. అక్కడే పరిచయమైన పరకాల ప్రభాకర్‌ను వివాహం చేసుకుని తెలుగింటి కోడలయ్యారు. లండన్‌లోని హాబిటాట్ దుకాణంలో సేల్స్ పర్సన్‌గానూ పనిచేశారు. తరవాత అగ్రికల్చరల్ ఇంజినీర్స్ అసోసియేషన్, ప్రైస్‌వాటర్‌హౌస్ కుపర్స్ బిబిసి వరల్డ్ సర్వీస్‌ల్లో పలు హోదాల్లో పనిచేశారు.

**రాజకీయాల్లో...** 2008లో భాజపాలో చేరిన నిర్మల అనతి కాలంలోనే ఆ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి అయ్యారు. 2014లో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడంతో కేంద్ర సహాయమంత్రిగా నియమితులయ్యారు. 2014లో ఎపి, 2016లో కర్ణాటకల నుంచి రాజ్యసభకు ఎంపిగా ఎంపికయ్యారు. 2017లో భారత రక్షణమంత్రిగా పనిచేశారు. ఇందిరాగాంధీ తరవాత ఆ పదవిని చేపట్టిన రెండో మహిళ నిర్మల. 2019లో దేశ ఆర్థికమంత్రిగా నియమితులయ్యారు. పూర్తికాలం ఆ పదవిలో కొనసాగిన మొదటి మహిళ కూడా. మోడీ 3.0 ప్రభుత్వంలో మరోసారి ఆర్థికమంత్రిగా ఆ పదవిని అలంకరించారు. నిరంతరం లెక్కలూ పద్దులతో మునిగి తేలే నిర్మలమ్మకు ప్రయాణాలు, ట్రెక్కింగ్, సంగీతం, వంట చేయడం అంటే మహా ఇష్టమట.

**మరిన్ని ప్రత్యేకతలు :** మొన్నటి సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేయమంటే నా దగ్గర అంత డబ్బులేదని సున్నితంగా చెప్పారు నిర్మలమ్మ. తోటి ప్రయాణికులెవరినీ ఇబ్బంది పెట్టకుండా ఈ మధ్య మెట్రోలో నిలబడే ప్రయాణించిన సాధారణ పౌరురాలు. ఆ వీడియో వైరల్ అయ్యింది. కూతురు వాఙ్మయి వివాహాన్ని అతి కొద్దిమంది బంధుమిత్రుల సమక్షంలో జరిపించిన నిరాడంబరశీలి. రక్షణశాఖ మంత్రిగా బెంగళూరుకి వెళ్లి నప్పుడు ఎస్పీ ఆఫీసులో మీటింగ్ ముగిశాక ఎదురుగా ఉన్న హోటల్‌కి నడుచుకుంటూ వెళ్లి భోజనం చేసిన అసామాన్యురాలు. బ్రిటిష్ కాలం నుంచీ వాడుకలో ఉన్న కేంద్ర బడ్జెట్ ప్రతుల్ని తీసుకొచ్చే లెదర్ సూట్‌కేస్‌ను మార్చి 'బహీ ఖాతా'గా పిలిచే ఎరుపు రంగు క్లాత్ బ్యాగ్‌కి శ్రీకారం చుట్టిన సృజన పరురాలు. దీనిపై జాతీయ చిహ్నాన్ని ఏర్పాటుచేసి భారతీయ సంస్కృతికి తెరతీశారు. 2021లో కరోనాని దృష్టిలో పెట్టుకుని డిజిటల్ బడ్జెట్ విధానాన్నీ తీసుకొచ్చారు. ఇందులో భాగంగా ఓ యాప్‌నూ విడుదల చేసిన ఆధునిక మహిళ. సాధారణంగా బడ్జెట్‌ను ఏడాదికి ఒకేసారే ప్రవేశపెడతారు. కరోనా కారణంగా దెబ్బతిన్న ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టేందుకు 2021లో విడతలవారీగా అనుబంధ పద్దులను ప్రవేశపెట్టారు. బడ్జెట్‌ను ప్రవేశపెట్టే ప్రతిసారీ టస్సర్, కంచి, సంబల్‌పూర్ ఇలా చేనేత చీరల్నే కడుతూ ఆ రంగాన్ని ప్రోత్సహించిన సంప్రదాయవాది. ఫోర్బ్స్ మ్యాగజీన్ శక్తిమంతమైన మహిళల్లో వరుసగా ఐదుసార్లు నిలిచిన ఘనతా ఆమెదే. 2020-21 బడ్జెట్‌కోసం 162 నిమిషాలపాటు సుదీర్ఘంగా ప్రసంగించిన రికార్డూ నిర్మలమ్మదే.



# ఈ తరం మెచ్చే నగలు



**ఫ్యాషన్ దుస్తులతోపాటూ జ్యువెలరీలోనూ కొత్త ట్రెండ్స్ ఫాలో అవ్వాలనుకుంటున్నారా.. అయితే మార్కెట్లో మెరిసిపోతున్న ఈ సరికొత్త నగల్ని ప్రయత్నించి చూడండి. అద్భుతమైన నగిషీలతో దేవుడి ఉంగరాలూ, అదిరిపోయే డిజైన్లతో పూసల పెండెంట్లూ ఆకట్టుకునే మెడళ్లతో రుద్రాక్షల బ్రేస్‌లెట్లూ.. ఈ తరం మనసును దోచేస్తున్నాయి.**

## దేవుళ్ల ఉంగరాలు..

**అమ్మమ్మల** నుంచి అమ్మాయిల వరకూ అందర్నీ మెప్పించే నగలేవైనా ఉన్నాయా అంటే.. అవి కచ్చితంగా టెంపుల్ జ్యువెలరీనే. హారాల దగ్గర్నుంచి గాజుల వరకూ



ప్రతిదాంట్లోనూ కనిపించిన ఈ టెంపుల్ థీమ్. నగల ప్రియుల్ని బుట్టలో పడేస్తూ ఈ మధ్య చేతి ఉంగరాల్లోకీ చేరిపోయింది. అప్పట్లో చిన్న డిజైన్లలో కనిపించే దేవుళ్ల చిత్రాలు.. ఇప్పుడు చక్కటి నగిసీలూ, రత్నాల మెరుపులతో అచ్చంగా దేవుడి విగ్రహ రూపాల్లా వస్తున్నాయి. లక్ష్మీదేవి, వేంకటేశ్వరస్వామీ, శివపార్వతులూ.. ఇలా ఎందరో దేవుళ్ల రూపాలతో వజ్రాలూ, కెంపులూ, పచ్చలూ, నీలాల రాళ్ల చమక్కుల్ని జత చేసుకుని కనువిందు చేస్తున్నాయి. ఆడవాళ్లతోపాటు మగవాళ్లకూ వీటిల్లో రకరకాల డిజైన్లు దొరుకుతున్నాయి. అనుక్షణం తమ ఇష్టదైవాన్ని స్మరించుకునేవాళ్లు ఈ టెంపుల్ థీమ్ ఉంగరంతో ఆ దేవుడి రూపాన్ని కళ్లముందుకు తెచ్చుకోవచ్చు.

## రుద్రాక్షల బ్రేస్‌లెట్ !

**భగవంతుడికి** ప్రతిరూపమని చెబుతూ కొందరూ, వాటిని ధరించడం వల్ల ఆరోగ్యమంటూ మరికొందరూ.. ఇలా రకరకాల నమ్మకాలతో రుద్రాక్షల్ని ధరిస్తారు. అలాంటివారిని దృష్టిలో పెట్టుకుని ఎంతో పవిత్రంగా భావించే ఆ రుద్రాక్షల్ని- మామూలు దారానికి కట్టుకునే బదులు విలువైన బంగారు నగల్లో తీసుకొస్తే ఎలా ఉంటుంది. అనుకున్నారేమో తయారీదారులు చిన్న చిన్న బంగారు రుద్రాక్షల లాకెట్లతోపాటూ బ్రేస్‌లెట్లనీ తీసుకొచ్చేశారు. ఈ తరానికి నచ్చేలా ట్రెండీ డిజైన్లలో వీటిని తయారుచేస్తున్నారు. ఆధ్యాత్మికత ఉట్టిపడేలా స్వస్తిక్, ఓం, త్రిశూలం లాంటి గుర్తుల్నీ బ్రేస్‌లెట్లకి జత చేస్తున్నారు. మిగతా వాళ్ల సంగతేమోకానీ దైవభక్తి ఉన్నవాళ్లకు బహుమతిగా ఈ రుద్రాక్షల బ్రేస్‌లెట్‌ని అందించారంటే కచ్చితంగా అది వారికి అపురూపమైన కానుకే అవుతుంది.





## పూసల పెండెంట్లు!

**బంగారమేంటీ..** రత్నాలేంటీ. పూసలేంటీ.. అన్నీ నగల్లో భాగం కావాల్సిందే, అమ్మాయిల మెడని చుట్టి అందాల ఆభరణంగా మారాల్సిందేనంటూ డిజైనర్లు సరికొత్త జ్యువెలరీని తీసుకొస్తుంటారు. అందులో భాగంగా కొత్తగా డిజైన్ చేసినవే ఇక్కడున్న ఈ పూసల పెండెంట్లు. అందమైన బంగారు డిజైన్ల వెనక రంగు రంగుల పూసల వరసల్ని జోడిస్తూ.. లాకెట్లునే చక్కని కళా చిత్రంలా తీర్చిదిద్దుతున్నారు. రాధాకృష్ణులూ, నెమళ్లూ, పువ్వులూ, చెట్లూ.. ఇలా బోలెడన్ని డిజైన్లతో ఉండే ఈ లాకెట్లకు బ్యాక్‌గ్రౌండ్‌లో మెరిసే రాళ్ల పూసలు సరికొత్త అందాన్ని తీసుకొస్తున్నాయి. కొంచెం సంప్రదాయంగానూ, మరికొంచెం ట్రెండీగానూ కనిపించే ఈ పెండెంట్లని ఎక్కువగా బీడ్స్ హారాలకు వేసుకుంటున్నారు. అటు బంగారమూ ఇటు పూసలూ కలగలిసి పోతూ మెరిసే ఈ నగలు- తక్కువ బంగారంతోనే ఓ చక్కని ఆభరణం చేసుకోవాలనుకునేవారికి తప్పక నచ్చేస్తాయి.













# మహిళలే త్వరగా కోలుకుంటారు !

ఏదైనా చిన్న దెబ్బతగిలినా పట్టించుకోకుండా పనిచేసే అమ్మని మనం చాలా సార్లే చూసుంటాం. తనే కాదు, మహిళలు చాలామంది ఇలానే చేస్తుంటారు. ఈ విషయాన్ని సాదాసీదాగా చెప్పడం లేదు. మగవారితో పోలిస్తే, ఆడవాళ్లు వేగంగా గాయల నుంచి కోలు కోగలుగు తారని పలు అధ్యయనాలు వెల్లడి



స్తున్నాయి. అందుకు కారణం మనలోని హార్మోనులే. ఇవి శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచి, గాయాలు త్వరగా మానేలాచేస్తాయట.

# మంచి అలవాట్లతో మెదడుకు ఆరోగ్యం



**ఎన్.బి.సుధాకర్‌రెడ్డి**
**సైకాలజిస్టు**

ప్రశ్న: నా మయస్సు 55 ఏళ్ళు నా భర్తకు 58 సంవత్సరాలు. గత కొద్ది రోజులుగా నా మెదడు చురుకుదనం తగ్గిపోతోంది. ముఖ్యమైన విషయాలు కూడా కొన్ని మరచిపోతున్నాను. స్టౌ మీద పాలు పెట్టి మరచిపోవడం నిత్యకృత్యంగా మారిపోయింది. నేను ప్రభుత్వ శాఖలో ఉన్నత ఉద్యోగం చేస్తున్నాను. మావారు ప్రొఫసర్‌గా పనిచేస్తున్నారు. పిల్లలు ఇద్దరూ బెంగుళూరులో ఉద్యోగం చేస్తున్నారు. నేను, నా భర్త ఇద్దరం ఒకే ఊరిలో ఉద్యోగం చేస్తున్నందున ఒకే ఇంటిలో ఉన్నాము. ఇంటి పని చేయడానికి పని మనిషి ఉన్నప్పటికి వంట నేనే చేస్తుంటాను. ఒకోసారి కాఫీలో చెక్కర కలపడం, కూరల్లో ఉప్పు వేయడం మరచిపోతుంటాను. మావారు మంచివారు కాబట్టిఅన్ని సర్దుకుంటారు. అవసరం అయితే ఆయన కలుపుకుంటారు. అయితే ఈ వయస్సులోనే నేను ఎందుకు అంతలా మరచి పోతున్నానో అర్థం కావడం లేదు. మా అమ్మ 70 ఏళ్ళ వయసులో కూడా అన్ని గుర్తు పెట్టుకునేది. ఆమె చనిపోయినప్పటికి మా నాన్న అన్ని పనులు చేసుకుంటున్నారు. ఆయనకు ఇప్పుడు 81 సంవత్సరాలు. మా నాన్నమ్మ కూడ చాల చక్కగా ఉండే వారు. అయితే నాకు మాత్రమే ఈ సమస్య ఎందుకు వచ్చిందో అర్థం కావడం లేదు. ఇటీవల డాక్టరుకు చూపిస్తే ఒత్తిడి తగ్గించుకుంటేమంచిదని సలహా ఇచ్చారు. ప్రభుత్వ ఉద్యోగంపైగా అధికారిగా ఉన్నందున ఒత్తిడి తప్పదు. ఒక్కోసారి రాత్రుల్లో నిద్రకూడ పట్టడం లేదు. ఏడాది క్రితం కొంత రక్తపోటు ఎక్కువగా ఉన్నట్టు డాక్టరు గుర్తించి మందులు రాసిచ్చారు. మావారు ప్రతి విషయాన్ని సులభంగా స్వీకరిస్తారు. నేను అలా ఉండలేకపోతున్నాను. ఈ దశలో మెదడును చురుగ్గా యవ్వనంలో ఉన్నంత చైతన్యవంతంగా ఉంచుకోవడం సాధ్యమేనా? ఉంటే తగిన సూచనలు చేయండి.

**- ఒక సోదరి, అనంతపురం**



**జవాబు :** అమ్మా సహజంగా వయస్సు పెరిగే కొద్ది వృద్దాప్య సమస్యలు తలెత్తుతాయి. ఆలోచన శక్తి మందగిస్తుంది. తాత్కాలిక మతిమరుపు ఆవహిస్తుంది. మరీ వయస్సు పెరిగిన తరువాత జ్ఞాపక శక్తి క్షీణిస్తుంది. మతిమరుపు సమస్యగా మారుతుంది. అయితే మంచి అలవాట్లు, ఆలోచనలు, వ్యాపకాలతో మెదడు పనితీరు మెరుగు పరచుకోవచ్చు. కొన్ని జాగ్రత్తలు పాటిస్తే మెదడును యవ్వనంగా మార్చుకోవచ్చని పరిశోధనలు చెపుతున్నాయి. శక్తివంతమైన శరీరంలో దృఢమైన మెదడు ఉంటుంది అంటారు. అంటే శారీరకంగా బలంగా ఉంటే మెదడుకూడా చురుగ్గా ఉంటుందని అర్థం. కాబట్టి పోషక విలువలు గల సమతుల ఆహారం తీసుకుంటూ ఉండాలి. శరీర బరువు పెరగకుండా జాగ్రత్తపడాలి. దీనికోసం నిత్యం తేలికైన వ్యాయామాలు చేయాలి. వాకింగ్, యోగ చేయడం మంచిది. వీలైనంతవరకు నడవడం అలవాటు చేసుకోవాలి. రోజంతా ఎసి గదుల్లో గడపడం మానేసి ఉదయం, సాయంత్రం ఎండతగిలేలా చూడాలి. సత్సంబంధాలు, స్నేహితులను పెంచుకోవాలి. సానుకూల ఆలోచనలను అలవాటు చేసుకోవాలి. ఒత్తిళ్లను నియంత్రించడం లేదా నిర్వహించడం నేర్చుకోవాలి. రోజు సరిపడా నిద్రపోవాలి. మానసికంగా ఉత్తేజం కలిగే పనులు చేయాలి. నీళ్ళు ఎక్కువగా తాగడం చాల అవసరం. రక్తపోటు, మధుమేహం బారినపడకుండా జాగ్రత్త పడాలి. ఉంటే అదుపులో ఉంచుకోవాలి. దురలవాట్లకు దూరంగా ఉండాలి. ఫాస్ట్‌ఫుడ్స్ తినడం మానేయాలి. పండ్లు కూరగాయలు ఎక్కువగా తినాలి. ఇలాంటి వాటిని పాటిస్తే మెదడు ఆరోగ్యంగా ఉంటుంది. జ్ఞాపకశక్తి మెరుపుతుంది.

వృద్ధ

# నూడుల్స్ మసాలా పౌడర్



**ఇన్‌స్టంట్‌గా** అప్పటికప్పుడు చేసుకునే వాటిల్లో నూడుల్స్ ఒకటి. ఇది చాలా రుచిగా ఉంది, మనందరికీ నచ్చుతుందంటే.. అందులో వేసే పొడి వల్లే కదా! ఆ పౌడర్‌ను ఇంట్లోనే చేసుకోవచ్చు. ఎలాగంటారా? ముందుగా ధనియాల పొడి 4 చెంచాలు, పంచదార పొడి, సోంపు, ఆనియన్ పౌడర్, ఆమ్‌చూర్ పౌడర్, మొక్కజొన్న పిండి, జీలకర్ర పొడి, కారం, గరంమసాలా, డ్రైజింజర్ పౌడర్, గార్లిక్ పౌండర్, మిరియాల పొడి..ఇవన్నీ అర చెంచా చొప్పున, పసుపు పావు చెంచా,రుచికి సరిపోయేంత ఉప్పు సిద్ధంగా ఉంచుకోవాలి.



ఇక చేయడం ఎలాగంటే ఒక పొనరతలో ధనియాల పొడి, జీలకర్ర పొడి, కారం, గరంమసాలా, పసుపు వేసి కలపాలి. అందులో.. డ్రై.జింజర్ పౌడర్, గార్లిక్ పౌడర్, ఆనియన్ పౌడర్, ఆమ్‌చూర్ పౌడర్, మిరియాల పొడి, పంచదార పొడి, ఉప్పు, మొక్కజొన్న పిండి వేసి మళ్లీ కలపాలి. అన్నీ బాగా కలిశాయనుకున్నాక. తడి లేని, గాలి చొరబడని సీసాలో భద్రం చేయాలి. ఈ కొలతల ప్రకారం మరింత కూడా చేసుకోవచ్చు. కానీ మరీ ఎక్కువ పరిమాణంలో చేసి నిలవుంచితే రుచి తగ్గుతుంది. అందువల్ల మితంగా కలపడమే మంచిది.

# భోళా సాయి !

**గతంలో సాయిబాబా** పేరు వినని వారు, సాయిభక్తులుగా మారటం సాయి సాహిత్యంలో గమనించదగిన అంశం. శ్రీ జగదీశ్ మున్షీ బొంబాయిలో అడ్వకేటు, ఘనత మహించిన శ్రీ కె.యం, మున్షీ కుమారుడు. జగదీశ్ మున్షీ ఆయన కుటుంబంతో ఒకసారి ప్రయాణం చేస్తుంటే (1948)లో రజాకర్లు ఆయన ప్రయాణం చేస్తున్న రైలును సర్వనాశనం చేయటం, తాము ఉన్న పెట్టె మాత్రం సురక్షితంగా ఉండటం, కేవలం సాయినాథుని కృప అని గ్రహించాడు. అంతమాత్రాన ఆయన సాయి భక్తుడు కాలేదు. 1053లో కుటుంబంలోని కలతల వలన, ఆ కలతలను సాయి బాబా తొలగించగలడని, సాయి బాబా ఫోటోను తెచ్చి పూజించసాగాడు. ఆయన ఆర్తిని, నమ్మకమును సాయి గమనించాడు.



ఆధ్యాత్మికం

చిక్కులు తొలగినవి. సాయి బాబా భక్తుడైనాడు జగదీశ్ మున్షీ. కాకతాళీయంగా చిక్కులు తొలగినవేమో అని శంకించుట మానలేదు. ఆయన ఇంకో రెండోండ్లు గడిచాయి. ఆయనలో ఏ మార్పు రాలేదు. మే నెలలో ఒకనాడు ఆయన సూరత్ నుండి బొంబాయికి రైలులో బయలుదేరాడు మొదటి తరగతిలో, రైలు ప్రయాణిస్తోంది. జగదీశ్ ఉదరంలోని రాళ్ళు ఆయనను బాధపెట్టసాగాయి. నిలబడకలేక, పరుండలేకపోయాడు. ఏమి చేయాలో అర్థంకాని అయోమయంలో ఉన్నాడు. అర్ధరాత్రి సమయానికి నెప్పి ఎక్కువైంది.



మూత్రముతోపాటు రక్తం కూడా వస్తోంది. తట్టుకోలేక, ప్రక్కనే నిద్రిస్తున్న తోటి ప్రయాణికుడిని లేపి తన పరిస్థితి చెప్పి, గార్డును తీసుకురమ్మన్నాడు. గార్డు రైలులో ఎవరైనా డాక్టరు ఉన్నాడేమో అని ప్రయత్నించాడు. ఎవరూ లేరు. వచ్చే ప్లాట్‌ఫాట్ స్టేషన్‌లో దిగి, అక్కడ ఉండే డాక్టర్లచే చికిత్స పొందమన్నాడు. జగదీశ్ దిగాడు. స్టేషన్‌లో డాక్టరు లేడు. జగదీశ్ బాధతో మెలికలు తిరిగిపోసాగాడు. డాక్టరుకు కబురు పంపితే రానన్నాడు. కారులాంటి ప్రయాణ సాధనంలేదు. చివరకు ఒంటెద్దు బండిలో డాక్టరు వద్దకు బయలుదేరాడు. దరిలో ఇక ఎవ్వరూ ఏమీ చేయలేరని గ్రహించి బాబాను ప్రార్థించాడు జగదీశ్. అదృష్టం బాగుంది. డాక్టరు ఇంట్లో ఉన్నాడు. చికిత్స చేశాడు. జగదీశ్ కోలుకున్నాడు. తనను శరణంటే చాలు, సాయిబాబా తనను నమ్మిన వారిని, నమ్మని వారిని కూడా కాపాడతాడు భోళా శంకరుని వలె. సాయి భోళా సాయిబాబా.

**- యం.పి.సాయినాథ్**

# ఛాంపియన్ ట్రోఫీకి భారత్‌పైనే చూపు



## పాక్‌లో పర్యటన కోసం ఒప్పించేందుకు ఐసిసి రెడీ

## బిసిసిఐపై ఒత్తిడి తెచ్చేలా పాక్ బోర్డు యత్నం

## అదనపు నిధులు కేటాయించిన క్రికెట్ కౌన్సిల్

**ఢిల్లీ:** ఐసీసీ ఛాంపియన్ ట్రోఫీ టోర్నీలో భారత్ ఆడేలా పాకిస్తాన్ క్రికెట్ బోర్డు (పిసిబి) తీవ్ర యత్నాలు చేస్తోంది. వచ్చే ఏడాది పాకిస్తాన్ వేదికగా జరగనున్న ఛాంపియన్స్ ట్రోఫీలో టీమిండియా పాల్గొనడంపై ఇంకా సందిగ్ధత కొనసాగుతోంది. ఇదే సమయంలో ఛాంపియన్ ట్రోఫీకై పాకిస్తాన్ పర్యటనకు రావడం లేదనే సంకేతాలు వెలువడడంతో పాక్‌తో పాటు, అన్ని దేశాలు ఆతృతగా ఎదురు చూస్తున్నాయి. ఇప్పటికే ఈ మెగా టోర్నీ ప్రతిపాదిత షెడ్యూల్‌ను ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ)కు పిసిబి సమర్పించింది. భద్రతా, రవాణాపరమైన కారణాల దృష్ట్యా భారత్‌జట్టు లాహోర్‌లోని గడాఫీ స్టేడియంలో ఆడేలా షెడ్యూల్ ఏర్పాటు చేశారు. కానీ పాకిస్తాన్‌కు వెళ్లేందుకు భారత్ సుముఖంగా లేదు. ఈ నేపథ్యంలో తాజాగా ఛాంపియన్ ట్రోఫీ కోసం టీమిండియాను పాకిస్తాన్‌క పంపేలా భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ)ను ఒప్పించే బాధ్యతను ఐసీసీకి పాక్ బోర్డు అప్పగించినట్లు తెలుస్తోంది. తాజాగా కొలంబోలో జరిగిన ఐసీసీ వార్షిక సమావేశంలో ఛాంపియన్స్ ట్రోఫీకి సంబంధించిన బడ్జెట్, షెడ్యూల్‌ను ఐసీసీకి సమర్పించింది. పన్ను విధివిధానాలు, వేదికల ఎంపిక, భారత్ జట్టుకు ఆతిథ్యం ఇచ్చేందుకు పాకిస్తాన్ ప్రభుత్వం నుండి అనుమతికి సంబంధించిన వివరాలు సైతం ఇందులో ఉన్నాయి. అంతేకాకుండా ఏదో విధంగా టీమిండియాను పాక్ వచ్చేలా చేసే బాధ్యతను క్రికెట్ కౌన్సిల్‌కు అప్పగించినట్లు తెలియవచ్చింది. దీంతో ఇక ఛాంపియన్స్ ట్రోఫీ షెడ్యూల్‌ను ఖరారు చేయడం ఇప్పుడు ఐసీసీ పరిధిలో ఉంది. మరోపక్క భారత్ పాకిస్తాన్‌కు వెళ్లేలా ఒప్పించేందుకు భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డుతో సంప్రదింపులు జరిపేందుకు ఐసీసీ యత్నాలు ప్రారంభించినట్లు తెలుస్తోంది. ఇదే సమయంలో పాకిస్తాన్ పర్యటనకు వెళ్లక పోయినట్లయితే ప్రత్యామ్నాయ మార్గాలను సైతం ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ అన్వేషిస్తోంది. ఇందులో భాగంగా టోర్నీని హైబ్రిడ్ మోడల్‌లోనే మరో దేశంలో నిర్వహించాల్సిన అవకాశాలపై క్రికెట్ కౌన్సిల్ దృష్టిసారించింది. టీమిండియా ఆడే మ్యాచ్‌లు మరో దేశంలో నిర్వహించాల్సిన పరిస్థితి తప్పనిసరి అయినట్లయితే అందుకు అవసరమైన అదనపు నిధులను సైతం బడ్జెట్‌లో కేటాయించడం విశేషం.



# మేజర్ లీగ్‌లో సూపర్ కింగ్స్ మరో విజయం

## డూప్లెసిస్ మెరుపు ఇన్నింగ్స్.. 37 పరుగుల తేడాతో ఓర్కాస్ ఓటమి

**ఢిల్లీ:** మేజర్ లీగ్ క్రికెట్-2024 ఎడిషనల్‌లో టెక్సాస్ సూపర్ కింగ్స్ తన ఖాతాలో మరో విజయాన్ని నమోదు చేసుకుంది. సియాటిల్ ఓర్కాస్‌తో బుధవారం జరిగిన మ్యాచ్‌లో 37 పరుగుల తేడాతో సూపర్ కింగ్స్ ఘన విజయం సాధించింది. ప్లే ఆఫ్ బెర్తులు ఇప్పటికే ఖరారు కావడంతో ఈ మ్యాచ్ నామమాత్రంగానే సాగింది. సూపర్ కింగ్స్ తొలుత బ్యాటింగ్ చేస్తూ నిర్ణీత ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 177 పరుగులు చేసింది. అనంతరం ఓర్కాస్‌ను 140 పరుగులకే పరిమితం చేసింది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన సూపర్ కింగ్స్ జట్టులోని డుప్లెసిస్ 17 బంతుల్లో 39 పరుగులు, 6 ఫోర్లు, ఒకసిక్స్, సావేజ్ 27 బంతుల్లో 45 పరుగులు, 6 ఫోర్లు, 2 సిక్సర్లతో నాటౌట్‌గా మ ఎరుపు ఇన్నింగ్స్‌లతో సత్తా చాటడంతో ఓమోస్తరు స్కోరు చేసింది. విధ్వంసకర బ్యాటర్లు డెవాన్ కాన్వే ఒక్క పరుగు కూడా ఘోర వైఫల్యం చెందాడు. దీనికి తగినట్లుగా స్టోయినిస్ సైతం 11 పరుగులకే పరిమితమై నిరాశపరిచాడు. ఓర్కాస్ బౌలర్లలో అయాన్ దేశాయ్, డిమో పాల్ చెరో రెండు వికెట్లు పడగొట్టగా, గానస్, సంద్రే బర్గర్, బ్రేస్‌వెల్ తలో వికెట్ దక్కించుకున్నారు. కాగా 178 పరుగులు లక్ష్య ఛేదనలో ఓర్కాస్ దారుణంగా విఫలమైంది. ఆ జట్టు నిర్ణీత ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 140 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఒట్నీల్ బార్ట్‌మన్ (4-0-20-3) నూర్ అహ్మద్ (4-0-19-2) అద్భుతంగా బౌలింగ్ చేశారు. బ్యాటింగ్‌లో చెలరేగిన సావేజ్ బౌలింగ్‌లోనూ (3-0-23-2) సత్తా చాటాడు. మిచెల్ సాంట్నర్ ఓ వికెట్ దక్కింది. ఓర్కాస్ ఇన్నింగ్స్‌లో డికాక్ 26 పరుగులు చేసి టాప్ స్కోరర్‌గా నిలిచాడు. కాగా ఈ గెలుపుతో సంబంధం లేకుండానే సూపర్ కింగ్స్ ప్లే ఆఫ్స్‌కు క్వాలిఫై అయింది. ఈ మ్యాచ్‌తో లీగ్ పూర్తయ్యాయి. వాషింగ్టన్ ఫ్రీడం, శాన్‌ఫ్రాన్సిస్కో యూనికార్న్స్, టెక్సాస్ సూపర్ కింగ్స్, ముంబై ఇండియన్స్ న్యూయార్క్ ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించాయి. భారత కాలమానం ప్రకారం ఈ నెల 25న జరిగే ఎలిమినేటర్ మ్యాచ్‌లో సూపర్ కింగ్స్, ముంబై ఇండియన్స్ పోటీపడతాయి.

# విశ్వ క్రీడలకు 117 మంది భారత్ అథ్లెట్లు

## పూర్తి షెడ్యూల్ విడుదల

**ఢిల్లీ:** పారిస్ వేదికగా ఈ నెల 26వ తేదీ నుండి ఒలింపిక్స్ ప్రారంభమవుతున్నాయి. ఈ క్రీడల్లో భారత్ దేశం తరపున 117 మంది అథ్లెట్లు పాల్గొంటున్నారు. వీరి జాబితాను భారత్ ఒలింపిక్ సంఘం (ఐఓఏ)



బుధవారం విడుదల చేసింది. ఒలింపిక్స్‌లో భారత్ నుండి 20 క్రీడా విభాగాల్లో అథ్లెట్లు పాల్గొంటున్నారు. ఈక్వెస్ట్రియన్, జూడో, రోయింగ్, వెయిట్ లిఫ్టింగ్‌లో ఒక్కొక్కరు పోటీ పడుతుండగా, టేబ్బుల్ టెన్నిస్‌లో 8 మంది, బ్యాడ్మింటన్‌లో 7 గురు, రెజ్లింగ్‌లో 6 గురు, ఆర్చరీలో 6 గురు, బాక్సింగ్‌లో 6 గురురు, గోల్ఫ్‌లో 4 గురు, టెన్నిస్‌లో ముగ్గురు, స్విమ్మింగ్స్‌లో ఇద్దరు, సెయిలింగ్‌లో ఇద్దరు తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. ఈ నెల 25 నుండి అగస్టు 4వ తేదీ వరకూ ఆర్చరీలోను, అగస్టు 1 నుండి 10వ తేదీ వరకూ అథ్లెటిక్స్‌లో, ఈ నెల 27 నుండి అగస్టు 5వ తేదీ వరకూ బ్యాడ్మింటన్, ఈ నెల 27 నుండి అగస్టు 10వ తేదీ వరకూ బాక్సింగ్, ఈ నెల 30 నుండి అగస్టు 4వ తేదీ వరకూ గుర్రపు స్వారీ, అగస్టు 1 నుండి 10వ తేదీ వరకూ గోల్ఫ్, ఈ నెల 27 నుండి అగస్టు 8వ తేదీ వరకూ హాకీ, అగస్టు 2వ తేదీన జూడో, ఈ నెల 27 నుండి అగస్టు 3వ తేదీ వరకూ రోయింగ్, అగస్టు 1 నుండి 6వ తేదీ వరకూ సెయిలింగ్, ఈ నెల 27 నుండి అగస్టు 5వ తేదీ వరకూ షూటింగ్, ఈ నెల 28,29వ తేదీల్లో స్విమ్మింగ్, ఈ నెల 27 నుండి అగస్టు 10వ తేదీ వరకూ టేబుల్ టెన్నిస్, ఈ నెల 27 నుండి అగస్టు 4వ తేదీ వరకూ టెన్నిస్, అగస్టు 5 నుండి 11వ తేదీ వరకూ రెజ్లింగ్, అగస్టు 7వ తేదీన వెయిట్ లిఫ్టింగ్ విభాగంలో జరిగే పోటీల్లో భారత్ పాల్గొంటోంది. కాగా వీరితో పాటు ఒలింపిక్స్ క్రీడకు 140 మంది సహాయ సిబ్బంది కూడా వెళుతున్నట్లు వెల్లడించింది. అథ్లెట్లతో పాటు, పారిస్ వెళుతున్న సహాయక సిబ్బందిలో 72 మంది ఖర్చులు మాత్రమే కేంద్ర ప్రభుత్వం భరించనుంది. నిబంధనల ప్రకారం సహాయక సిబ్బంది సంఖ్య 67కు మించకూడదు. దీంతో ఐదుగురు వైద్య బృందం, సహాయక సిబ్బంది కలిపి మొత్తం 72 మందికి ప్రభుత్వం ఖర్చులు భరించనుంది.



# గౌతమ్ గంభీర్ శిక్షణ షురూ

**ఢిల్లీ:** భారత్ కొత్త కోచ్‌గా బాధ్యతలు స్వీకరించిన గౌతం గంభీర్ శిక్షణ మొదలుపెట్టాడు. శ్రీలంకతో ఈనెల 27వ తేదీ నుండి ప్రారంభమయ్యే మూడు మ్యాచ్‌ల టీ 20 సిరీస్‌కు టీమిండియా ప్లేయర్లకు శిక్షణ ఇచ్చే పనిలో నిమగ్నమయ్యాడు. టీ 20 సిరీస్ కోసం ఇప్పటికే శ్రీలంక చేరుకున్న టీమిండియా ప్రాక్టీస్ సెషన్‌లో పాల్గొంది. చీఫ్ కోచ్ గౌతమ్ ప్రాక్టీసులో సంజు శాంసన్‌కు బ్యాటింగ్‌లో చిట్కాలు చెప్పాడు. అలాగే ఆలౌ రౌండర్ శివమ్ దూబేతో మెళుకువల గూర్చి ముచ్చటించాడు.

గంభీర్ కోచింగ్ టీమ్‌లో ప్రస్తుతం అభిషేక్ నాయర్, ర్యాన్‌టెన్ డస్కటె, దిలీప్, సాయిరాజ్ బహుతులే ఉన్నా రు. ఈ నెల 27వ తేదీన శ్రీలంకతో టీమిం డియా తొలి టీ 20 పోరులో తలపడనుంది.

# టీమిండియా భవిష్యత్ కెప్టెన్‌గా గిల్!



**ఢిల్లీ:** భారత జట్టుకు గత కొన్నేళ్లుగా చాలా మంది కెప్టెన్లు మారారు. తాజాగా ప్రధాన కెప్టెన్ రోహిత్ శర్మ రెస్ట్ తీసుకోవడంతో కెప్టెన్ల విషయంలో గందరగోళం నెలకొంది. ముఖ్యంగా పరిమితి ఓవర్ల క్రికెట్‌లో దాదాపు అరడజను మంది భారత్ జట్టుకు నాయకత్వం వహించారు. హార్దిక్ పాండ్యా, కేఎల్ రాహుల్, సూర్యకుమార్ యాదవ్, జస్ప్రిత్ బుమ్రా, శుభమాన్ గిల్ ఈ జాబితాలో ఉన్నారు. ఇప్పటికే రోహిత్ శర్మ అంతర్జాతీయ టీ 20 క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు మరో రెండు, మూడేళ్లలో వన్డే, టెస్ట్ ఫార్మాట్‌కు గుడ్ బై చెప్పడం ఖాయం. ఈ నేపథ్యంలో భారత్ జట్టుకు భవిష్యత్ కెప్టెన్ ఎవరనే విషయంలో చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ హింట్ ఇచ్చాడు. అద్భుత ప్రతిభ కలిగిన యువ ఆటగాడు శుభమాన్ గిల్‌ను భవిష్యత్ కెప్టెన్‌గా కితాబునిచ్చాడు. గిల్ ఎంతో ప్రతిభ గల ఆటగాడని, అతను మూడు ఫార్మాట్లలో ఆడతాడని వ్యాఖ్యానించాడు. డ్రెస్సింగ్ రూం నుండి వచ్చిన ఫీడ్ బ్యాక్ ఆధారంగా గత సంవత్సరంలో మంచి ఆటను కనపరిచాడని చెప్పాడు. సూర్య, రోహిత్ వంటి సీనియర్ ఆటగాళ్ల నుండి మెళుకువలను నేర్చుకోవాలని కోరుకుంటున్నట్లు పేర్కొన్నాడు. గిల్‌లో మంచి నాయకత్వ లక్షణాలు ఉన్నాయని, అతను తన ఆటను కెప్టెన్సీను మెరుగు పరుచుకోవడానికి తాము అతనికి అనుభవాన్ని అందించాలని భావిస్తున్నట్లు అగార్కర్ అన్నాడు. కాగా రెండేళ్ల నుండి గిల్ తన బ్యాటింగ్‌తో జట్టులో స్థానాన్ని సుస్థిరం చేసుకున్నాడు. మూడు ఫార్మాట్‌లలో రెగ్యులర్ ప్లేయర్‌గా మారాడు. దీంతో అతన్ని ఇటీవలే ముగిసిన జింబాబ్వే టూర్‌కు యువ భారత్ జట్టుకు కెప్టెన్‌గా ప్రకటించారు ఈ సిరీస్‌లో భారత్ 4-1 తేడాతో సిరీస్ గెలిచింది. ఇక తాజాగా శ్రీలంకతో జరగబోయే సిరీస్‌కు గిల్‌ను టీ 20, వన్డే జట్టుకు వైస్ కెప్టెన్‌గా ఎంపిక చేశారు. వన్డేల్లో రోహిత్ శర్మ, టీ 20ల్లో సూర్యకుమార్ యాదవ్ భారత్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నారు.

# వాణిజ్యం

# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు



**ముంబై, జులై 24:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం నష్టాల్లో ముగిసాయి. బడ్జెట్‌లో ప్రతిపాదించిన స్వల్పకాలిక, దీర్ఘకాలిక పన్ను ప్రభావం బుధవారమూ కొనసాగింది. హెచ్‌డిఎఫ్‌సి, యాక్సిస్ బ్యాంకు వంటి ఫైనాన్షియల్ షేర్లలో అమ్మకాల ఒత్తిడి సూచీలపై ప్రభావం చూపింది. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతి కూల సంకేతాలు దీనికి తోడయ్యాయి. దీంతో ఓ దశలో 650 పాయింట్లకుపైగా సెన్సెక్స్ నష్టపోగా, చివరికి కాస్త కోలుకుంది. సెన్సెక్స్ ఉదయం 80,343.38 పాయింట్ల వద్ద నష్టాల్లో ప్రారంభమైంది. దాదాపు రోజంతా నష్టాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 79,750.51 పాయింట్ల వద్ద కనిష్టానికి చేరింది, చివరికి 280.16 పాయింట్ల నష్టంతో 80,148.88 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 65.55 పాయింట్ల నష్టంతో 24,413.50 పాయింట్ల నష్టంతో 24,413.50పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువరూ.83.64గా ఉంది. బజాజ్ ఫిన్‌సర్వ్, బజాజ్ ఫైనాన్స్, హిందుస్థాన్ యూనిలీవర్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, అదానీ పోర్ట్స్ వంటి షేర్లు ప్రధానంగా నష్టపోగా, టెక్ మహీంద్రా, ఎన్‌టిపిసి, టాటా మోటార్స్, సన్‌ఫార్మా, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 81.65 డాలర్ల వద్ద, బంగారం ఔన్సు 2,414 డాలర్ల వద్ద కొనసాగుతున్నాయి. అంతర్జాతీయంగా బంగారం గరిష్టాల వద్ద కొనసాగుతున్నా, కస్టమ్స్ డ్యూటీ తగ్గించడంతో దేశీయంగా బంగారం ధర తగ్గడం విశేషం.

# కటారియా ఇండస్ట్రీస్ లిస్టింగ్ భేష్

**ముంబై, జులై 24:** స్మాల్ క్యాప్ కంపెనీ కటారియా ఇండస్ట్రీస్ స్టాక్ మార్కెట్లో బుధవారం బలమైన లిస్టింగ్ నమోదు చేసింది. కంపెనీ షేర్లు తొలిరోజే ఇన్వెస్టర్ల సొమ్మును డబుల్ చేశాయి. బుధవారం కటారియా ఇండస్ట్రీస్ షేర్లు మార్కెట్లో 90శాతం ప్రీమియంతో రూ.182.40వద్ద ఒక్కోటి లిస్ట్ అయ్యాయి. అయితే వాస్తవానికి కంపెనీ ఇష్యూ సమయంలో షేరు గరిష్ట ధరను రూ.96గా నిర్ణయించింది. వాస్తవానికి కటారియా ఐపిఒ జులై 16 నుంచి 19వరకు రిటైల్ ఇన్వెస్టర్ల సబ్‌స్క్రిప్షన్ కోసం తెరవబడింది. తాజా ఐపిఒ ద్వారా కంపెనీ రూ.54.58 కోట్లను సమీకరించింది. విజయవంతంగా లిస్టింగ్ జరిగిన తర్వాత కటారియా ఇండస్ట్రీస్‌షేర్లు 5శాతం అప్పర్ సర్క్యూట్‌కు చేరాయి. దీంతో స్టాక్ ధర రూ.191.50 కి చేరాయి. ఇష్యూ ధర రూ.96తో పోలిస్తే కటారియా ఇండస్ట్రీస్ షేర్లు దాదాపు 100 శాతం పెరిగాయి. ఎన్ఎస్ఇ ఎస్ఎమ్ఇ కేటగిరీలో లిస్టింగ్ రోజునే కంపెనీ షేర్లు ఇన్వెస్టర్ల సొమ్మును రెట్టింపు చేశాయి. కంపెనీ ఐపిఒ ద్వారా వచ్చిన మొత్తాన్ని యంత్రాల కొనుగోలుకు, రుణాల చెల్లింపులకు, సాధారణ కార్పొరేట్ ప్రయోజనాలకు వినియోగించాలని నిర్ణయించింది. ప్రస్తుతం కంపెనీ ప్రమోటర్లుగా సునీలన కటారియా, అరుణ్ కటారియా,





అనుప్ కటారి యా ఉన్నారు. కటారియా ఇండస్ట్రీస్ ఐపిఒ మొత్తం 393.87 సార్లు సబ్‌స్క్రైబ్ చేయబడింది. ఈ క్రమంలో రిటైల్ ఇన్వెస్టర్ల కోటా 274.61 రెట్లు, నాన్-ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్స్ కేటగిరీలో ఐపిఒలో 970.17 రెట్లు, క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ కొనుగోలుదారుల కోటా 171.04 రెట్లు సబ్‌స్క్రైబ్ చేయబడింది. ఈ క్రమంలో ఐపిఒలో కంపెనీ లాట్ పరిమాణాన్ని 1200 షేర్లుగా ఉంచింది. దీంతో రిటైల్ ఇన్వెస్టర్లు పాల్గొనేందుకు కనీసం రూ.1,15,200 ఇన్వెస్ట్ చేయాల్సి వచ్చింది.

**ముంబై, జులై 24:** బడ్జెట్ రోజున దేశీయ స్టాక్ మార్కెట్లలో భారీ హెచ్చుతగ్గులు భారతీయ బిలియనీర్ల సంపద పై కూడా ప్రభావం చూపాయి. సెన్సెక్స్ లిస్టెడ్ కంపెనీల్లో లార్సెన్ అండ్ టూబ్రో, బజాజ్ ఫైనాన్స్, పవర్ గ్రిడ్‌కార్పొరేషన్, రిలయన్స్ ఇండస్ట్రీస్, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, బజాజ్ ఫిన్ సర్వ్ వంటి షేర్లు బడ్జెట్ రోజున నష్టపోయాయి. మార్కెట్లలో లాభపడిన షేర్ల యజమానులపై కాసుల పంట కురియగా,

## బడ్జెట్‌తో లాభపడ్డ, నష్టపోయిన కంపెనీలివే..

నష్టపోయిన స్టాక్స్ తమ యజమానుల విలువను తగ్గించాయి. బిలియనీర్స్ ఇండెక్స్ డేటా ప్రకారం టాప్-10 బిలియనీర్లలో కేవలం ముగ్గురు మాత్రమే తమ సంపదలో క్షీణతను చూశారని వెల్లడైంది. ఈ క్రమంలో ముందుగా రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేష్ అంబానీ సందప 1.10 బిలియన్ డాలర్లు తుడిచిపెట్టుకుపోయి అంబానీ విలువ 112 బిలియన్ డాలర్లకు తగ్గింది. ఇక నష్టాల్లో రెండవ స్థానంలో అజీమ్ ప్రేమ్‌జీ నిలిచారు. ఈయనకు చెందిన విప్రో షేర్లలో పతనం నికర విలువలో 123 మిలియన్ డాలర్ల పతనాన్ని కలిగించి 28.4 బిలియన్ డాలర్లకు చేరుకునేలా చేసింది. ఇక నష్టపోయిన వారిలో చివరి స్థానంలో కుమార మంగళం బిర్లా 200 మిలియన్ డాలర్ల సంపద కోల్పోయి 22.2 బిలియన్ డాలర్ల సందపతో మిగిలారు. ఇక నిర్మలమ్మ బడ్జెట్ ప్రధానంగా గౌతమ్ అదానీని సంతోషంలో ముంచేసిందని చెప్పుకోవచ్చు. అదానీ సందప 751 మిలియన్ డాలర్లు పెరిగి నికర విలువ 102 బిలియన్ డాలర్లకు చేరింది. అలాగే షాపూర్ మిస్త్రీ సంపద 219 మిలియన్‌డాలర్లు పెరిగి 40.50 బిలియన్ డాలర్లకు చేరుకుంది. హెచ్‌సిఎల్ టెక్నాలజీస్‌కుచెందిన శివ్ నాడార్ బడ్జెట్ రోజున 409 మిలియన్ డాలర్లు సంపాదించి నికర విలువను 37.2 బిలియన్ డాలర్లకు పెంచుకున్నారు. జెఎస్‌డబ్ల్యూ స్టీల్ యజమాని సావిత్రి జిందాల్ సంపద 10.5 మిలియన్ డాలర్లు పెరిగి 33.7 బిలియన్ డాలర్లుగా మారింది. దిలీప్ షాంఘ్వీ నికర విలువ 264 మిలియన్ డాలర్లు పెరిగి 26.1 బిలియన్ డాలర్లకు పెరిగింది. ఇక డీమార్ట్ రిటైల్ స్టోర్ల అధినేత రాధాకిషన్ దమానీ సంపద బడ్జెట్ ఒక్కరోజు 234 మిలియన్ డాలర్లు పెరిగి 24 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ఇక లిస్టులో చివరిగా ఉన్న సునీల్ మిట్టల్ సందప స్వలనపంగా 4 మిలియన్ డాలర్లు మాత్రమే పెరగడంతో మొత్తం సంపద 23.2 డాలర్లకు చేరుకుంది.




# వడ్డీరేట్లు సవరించిన హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు

**ముంబై, జులై 24:** దేశీయ ప్రైవేట్ రంగ దిగ్గజం హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు తన ఖాతా దారులకు శుభవార్త చెప్పింది. రూ.3 కోట్ల కంటే తక్కువ మొత్తం గత ఫిక్స్‌డ్ డిపాజిట్లపై 20 బేసిస్ పాయింట్ల మేర వడ్డీ రేటును పెంచింది. పెరిగిన ఈ కొత్త వడ్డీరేట్లు బుధవారం నుంచి అమల్లోకి వచ్చాయని బ్యాంకు ఒక ప్రకటనలో తెలిపింది. పెంపు తర్వాత, సాధారణ పౌరులకు గరిష్టంగా 7.40 శాతం, సీనియర్ సిటిజన్లకు 7.90 శాతం గరిష్ట వడ్డీరేటు లభిస్తుంది.


బ్యాంకు తన అధికారిక సైట్‌లో పేర్కొన్నదాని ప్రకారం, వడ్డీరేట్లు ఇలా ఉన్నాయి. 7 నుంచి 29 రోజుల మధ్య మెచ్యూర్ అయ్యే ఫిక్స్‌డ్ డిపాజిట్లపై 3శాతం వడ్డీరేటు లభిస్తుంది. 30-45 రోజుల ఫిక్స్‌డ్ డిపాజిట్లపై 3.50శాతం, 46 రోజుల నుంచి ఆరు నెలలలోపు ఎఫ్‌డిలపై 4.50శాతం, ఒక సంవత్సరం-15 నెలలలోపు 6.60శాతం, 15 నెలల నుంచి 18 నెలలలోపు 7.10శాతం వడ్డీరేటు లభిస్తుంది. 18




నెలలనుంచి 21 నెలలకు 7.25 శాతం, 21 నెలల నుంచి రెండు యేళ్ల పదకొండు నెలలలోపు 7శాతం వడ్డీరేటు లభిస్తుంది. అయితే సీనియర్ సిటిజన్లకు మరింత ఎక్కువ వడ్డీ ఉంది.

# డిజిటల్ చెల్లింపుల ప్రోత్సాహకాలు తగ్గింపు

**న్యూఢిల్లీ, జులై 24:** రూపే డెబిట్ కార్డులు, యుపిఐ ద్వారా చేసే డిజిటల్ చెల్లింపుల ప్రోత్సాహానికి బడ్జెట్‌లో కేటాయింపులు తగ్గించారు. ఫిబ్రవరిలో మధ్యంతర బడ్జెట్‌లో ప్రతిపాదించిన రూ.3,500 కోట్లతో పోలిస్తే ఇటీవల ప్రవేశపెట్టిన పూర్తికాల బడ్జెట్‌లో కేటాయింపులను రూ.1,441 కోట్లకు తగ్గిస్తున్నట్లు చెప్పారు. గత యేడాది బడ్జెట్‌లో రూపే డెబిట్ కార్డులు, తక్కువ మొత్తంలో జరిగే బిహెచ్‌ఐఎం-యుపిఐ లావాదేవీలను ప్రోత్సహించేందుకు యూనియన్ రూ.2,485 కోట్లకు కేటాయించారు. ఫిబ్రవరి, 2024లో విడుదల చేసిన మధ్యంతర బడ్జెట్‌లోనూ ఇందు కోసం రూ.3,500 కోట్లను ప్రతిపాదించారు. కానీ తాజా కేంద్ర పద్దుల లెక్కల్లో మాత్రం ఈ ప్రోత్సాహకాలను రూ.1,441 కోట్లకు తగ్గించారు. బడ్జెట్‌లో కేంద్రం విడుదల చేసే డిజిటల్ పేమెంట్ ప్రోత్సాహక నిధులు ఫిన్‌టెక్, బ్యాంకింగ్ పరిశ్రమపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికే కొన్ని థర్డ్‌పార్టీ పేమెంట్ యాప్‌లు ఈ విభాగంలో ఆధిపత్యం సాగిస్తున్నాయని ఆర్‌బిఐ హెచ్చరించింది. ఆ సంస్థలు అందించే సేవల్లో ఏదైనా అంతరాయం ఏర్పడినప్పుడు వినియోగదారులు ఇబ్బందులుపడాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. భారతీయ వ్యాపార లావాదేవీలు 69 శాతం డిజిటల్ చెల్లింపుల ద్వారానే జరుగుతున్నట్లు కొన్ని నివేదికలు చెబుతున్నాయి. పాన్ షాపులు, పండ్లు, పూల విక్రయదారులు, ఫుడ్ స్టాల్స్, కిరాణా దుకాణాలు వంటి వీధి వ్యాపారులు కూడా డిజిటల్ పేమెంట్స్ మీద ఆసక్తి చూపుతున్నారు. రాబోయే రోజుల్లో డిజిటల్ లావాదేవీలు మరింత పెరుగుతాయని గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి.




# చమురు దిగుమతికి అమెరికా ఓకే!

**న్యూఢిల్లీ, జులై 24:** వెనిజువెలా నుంచి ముడిచమురు దిగుమతికి దేశీయ అతిపెద్ద చమురుశుద్ధి సంస్థ 'రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్'కు మార్గం సుగమమైనట్లు తెలిసింది. అందుకు అమెరికా అనుమతించినట్లు ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న ఓ కీలక వ్యక్తి వెల్లడించారు. ఆ దేశం నుంచి చమురు దిగుమతిపై అగ్ర రాజ్యం ఆంక్షలు విధించిన విషయం విదితమే. అనుమతి లభించినట్లు ఇటు రిలయన్స్ గానీ, అటు అమెరికా గానీ ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. గత యేడాది వెనిజువెలా నుంచి భారత్ దిగుమతి చేసుకున్న చమురులో 90శాతం వాటా రిలయన్స్‌దే కావడం విశేషం. అమెరికా తాత్కాలికంగా ఆంక్షలు ఎత్తివేయడంతో భారత్ మళ్లీ అక్కడి నుంచి దిగుమతులు పునరుద్ధరించింది. అధ్యక్షుడు నికోలస్ మదురో, ప్రతిపక్షాల మధ్య నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణకు ఒప్పందం కుదరటంతో అమెరికా ఆంక్షలు ఎత్తివేసింది. కానీ, దీన్ని అమలు చేయడంలో విఫలమవడంతో ఏప్రిల్‌లో తిరిగి విధించింది. అప్పటి నుంచి రిలయన్స్ సహా కొన్ని చమురు సంస్థలు చమురు దిగుమతి కోసం అమెరికా ట్రేజరీ విభాగానికి దరఖాస్తు చేసుకున్నాయి. వీటిలో ప్రభుత్వ రంగ సంస్థ ఓఎన్‌జిసి అనుబంధ కంపెనీ ఓఎన్‌జిసి విదేశ్ కూడా ఉంది.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.